

ఆంధ్రపత్రిక

30 | 4 7-1

Regd. No. M 1118 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 50 : సంచిక 252

సోమవారం 16-12-1963 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు



అమెరికా విదేశీ సహాయంలో విపరీతమైనకోత

కేటాయింపుల సంఘం నిర్ణయం: భారత్ సహా ఐదు దేశాల అభివృద్ధికి దెబ్బ

తమ విదేశాంగ విధానం చాలా ఇరుకున పడుతుందని అధ్యక్షుడు జాన్సన్ ఆందోళన

వాషింగ్టన్, డిసెంబరు 15 :

అమెరికా విదేశీ సహాయ కార్యక్రమంలో 170 కోట్లు తగ్గిస్తూ, ప్రజాప్రతినిధుల సభ తాలూకు కేటాయింపుల సంఘం కొత్తగా విపరీతమైన కోత పెట్టింది. ఈ కోత ఇలాగే నిలిస్తే అమెరికా నాయకత్వానికి ప్రపంచంలో అమెరికా ప్రయోజనాలకు పెద్ద దెబ్బ తప్పదని వైట్‌హౌస్ ప్రకటించింది.

అమెరికా బలహీన తిరోగామి విధానాలను అనుసరించటం కాంగ్రెసు అభిమతమైనట్లు తాను విశ్వసించలేననీ, కాబట్టి అమెరికా జాతీయ శ్రేయస్సుదృష్ట్యా, పటిష్ఠము, అభ్యుదయకరము అయిన విదేశీ కార్యక్రమాల నిర్వహణకు కావలసిన ద్రవ్యాన్ని కేటాయించవలసినదిగా కాంగ్రెసును కోరుతున్నానని అధ్యక్షుడు జాన్సన్ తరఫున జారీచేయబడిన ఒక ప్రకటన పేర్కొన్నది.

అమెరికా విదేశీసహాయ కార్యక్రమాన్ని బాగా తగ్గించాలని కేటాయింపుల సంఘం సిఫార్సు చేసింది.

ఈ కార్యక్రమానికి 280 కోట్ల డాలర్లను పరిమిత నిర్ణయించటానికి సంఘం ఓటు చేసింది. పాలకులుకోరిన దానికంటె యిది 170 కోట్ల డాలర్లు కాంగ్రెస్ ఉభయ సభలు ఆమోదించిన విదేశీసహాయపు బిల్లు కంటె 80 కోట్ల డాలర్లు తక్కువ. 359 కోట్ల 90 లక్షల 50 వేల డాలర్ల కేటాయింపుల బిల్లు ఆమోదించింది. పరిపాలనాధికారులు 452 కోట్ల 53 లక్షల 25 వేల డాలర్లు కోరివున్నారు.

విదేశీ సహాయపు నిధులలో కేటాయింపుల సంఘం చేసినకోత యధాతథంగా అమలు జరిగేపక్షంలో అమెరికన్ నాయకత్వానికి ప్రపంచంలోని పెక్కుప్రాంతాలలో అమెరికా ప్రయోజనాలకు గట్టిదెబ్బ తగులుతుందని అధ్యక్షభవనం రాత్రి ఒకప్రకటన చేసింది.

ఈతగ్గింపుల మూలంగా అధ్యక్షుడు కెనెడీ మొదట్లో అభ్యర్థించిన 450 కోట్ల డలర్లలో కేటాయింపులసంఘం 170 కోట్లు తగ్గించింది. అమెరికా విదేశాంగవిధానం దెబ్బతింటుందని అధ్యక్షుడు ఆ ప్రకటనలో హెచ్చరించారు.

"అభివృద్ధి ఒడంబడికలకు తగ్గించటం అంటే, సోవియట్ యూనియన్, ఒక్క క్యూబాకు యిస్తున్నదానికంటె, లాటిన్ అమెరికాదేశాలన్నిటికీ కలిపి అమెరికా యిచ్చే సహాయం తక్కువగా వుంటుంది.

"లాటిన్ అమెరికాలో కమ్యూనిజాన్ని ప్రతిఘటించటానికి యిది సమ్మతికాదు.

అంతర్జాతీయ సంస్థలకు యిప్పుడు ప్రతిపాదించబడిన పరిమితులు, అమెరికా, యింతకు ముందిచ్చిన హామీలను, వాగ్దానాలను నిలబెట్టుకోవలేకుండా చేస్తాయి.

అభివృద్ధి ఋణాలకు ప్రతిపాదించబడిన మొత్తం, ఆసియా ఆఫ్రికాలలోని ఐదుదు దేశాలలో, భారతదేశము, పాకిస్తాన్, టర్కీ, నైజీరియా, ట్యునీసియా-యిప్పుడు అమలుజరుగుతున్న కార్యక్రమాలకు మనము వాగ్దానంచేసిన దానికి గూడా చాలదు.

ఇక మనము సహాయం చేయవలసిన యితర ఆసియా ఆఫ్రికా దేశాలు సంగతి చెప్పనక్కరలేదు.

అమెరికా రాజకీయ, భద్రతా ప్రయోజనాలకు ప్రమాదకరంగా పరిణమించిన వియత్నాం, లావోస్, కొరియా, జోర్డాన్, కాంగో లాంటి దేశాల్లో ఆర్థిక సహాయానికి తోడ్పాటుగా ఉద్దేశించిన మొత్తం ఆ దేశాల్లోని పథకాలను వాటికిచ్చిన హామీలను నిర్వహించటానికి చాలదు.

బడుగుదేశాల ప్రజలకు సహాయకరంగా అమెరికా నిర్వహించిన సాంకేతికసహాయ కార్యక్రమాలను ప్రతిపాదించబడిన మొత్తం తీవ్రంగా కుంచించబడ్డది."

కేటాయింపుల సంఘం సిఫార్సు చేసిన 280 కోట్ల డాలర్లు అధ్యక్షుడు కెనెడీ అభ్యర్థించిన సంఖ్యకంటె 170 కోట్ల డాలర్లు తక్కువగావున్నట్లు అధ్యక్షుడు గమనించారు.

కమ్యూనిస్టు పాలన చైనా ప్రజల జోస్యం

న్యూఢిల్లీ, డిసెంబరు 14 : దక్షిణ చైనాలోని గ్రామస్థులు 1962 ప్రారంభం నుండి 'ఫ్యూచి' అనే ఒక వస్తువు నుపయోగించి దేశంయొక్క భవిష్యత్తు ఎలా ఉంటుందో జోస్యం చూసుకుంటున్నారని, కమ్యూనిస్టు ప్రభుత్వం 7000 రోజులకన్నా-అంటే 1968 వరకు-ఎక్కువరోజులు నిలబడదని ఆ జోస్యంలో తరచుగా వెల్లడవుతున్నదని తెలుస్తున్నది.

చైనా నుండి వచ్చిన ఒక ప్రయాణికుడు ఈ విషయాన్ని వెల్లడిచేశాడు. ఈ జోస్యంలో తనకు నమ్మకం లేదని, అయితే చైనా ప్రజలకు తమ ప్రభుత్వంలో నమ్మకం పోయిందని, వారి భావాలనే ఇది వెల్లడి చేస్తున్నదని అతడు చెప్పాడు.

మలేషియా బెస్తలు ఇండొనీషియా అరెస్టు

జకర్తా, డిసెంబరు 14 : ఇండొనీషియా సరిహద్దు ప్రాంత జలాల్లోనికి అక్రమంగా ప్రవేశించారనే నేరారోపణతో ఇండొనీషియా నౌకాబలం మలేషియాకు చెందిన నాలుగు మోటారుబోట్లు, 47 బెస్తవారి పడవలను పట్టుకున్నది. ఈ పడవల సిబ్బందిని విచారణ చేయనున్నట్లు నౌకాదళం ప్రతినిధి ఒకరు నేడు వెల్లడించేశారు.

సింగపూర్ సమీపంలోని రియోద్వీపాలలో ఒక స్థానికకోర్టులో వారు విచారించబడతారని ఆయన చెప్పారు.

అమెరికా 'మందలింపు' పై కరాచీ పత్రికల విమర్శ

కరాచీ, డిశంబర్ 15 : చైనా ప్రధాని శ్రీ చౌఎన్‌లై ని, విదేశాంగమంత్రిని ఫిబ్రవరిలో పాకిస్తాన్ పర్యటనకు ఆహ్వానించినందుకుగాను అమెరికావిదేశాంగశాఖ పాకిస్తాన్‌ను 'మందలించటం'లోని ఔచిత్యాన్ని మూడు పాకిస్తాన్ ప్రముఖ దినపత్రికలు ప్రశ్నించాయి.

ఆఫ్రేషియా తీర్మానాన్ని రష్యా వీటో చేస్తుందా?

చైనాకు స్థాన మివ్వకుండా సమితి సంఘాల విస్తరణ అక్రమమని సోవియట్ పునరుద్ఘాటన

ఐక్యరాజ్యసమితి, డిసెంబర్ 15 :

ఐక్యరాజ్యసమితిలో పెకింగ్ ప్రభుత్వానికి ప్రవేశం ఇవ్వకపోతే, భద్రతామండలి విస్తరణకై ఆఫ్రేషియారాజ్యాలు చేసే ప్రయత్నాలను ప్రతిఘటించి తీరుతామని, సోవియట్ రష్యా స్పష్టంచేసింది. ఈ విషయంలో చైనాప్రభుత్వ వాదంతో తాము ఏకీభవించలేమని కూడా రష్యా ప్రకటించింది.

సమితిలోని సోవియట్ ముఖ్య ప్రతినిధి శ్రీ నికొలాయ్ ఫెడొరెంకో ప్రత్యేకరాజకీయ సంఘం చర్చలో పాల్గొంటూ పెకింగ్ ప్రభుత్వం భద్రతామండలి విస్తరణ సమస్యను; సమితిలో చైనా ప్రాతినిధ్య సమస్యను వేరుచేయటంలో అసలువిషయాన్ని విస్మరించిందని అన్నారు.

నిన్న పెకింగ్ ప్రభుత్వం ఒకప్రకటన చేస్తూ సోవియట్ ప్రతినిధి ఫెడొరెంకో తమ అభిప్రాయాలను వక్రంగా చిత్రిస్తున్నారని ఆరోపించింది.

సమితిలో చైనాకు ప్రవేశ మివ్వకుండ భద్రతామండలి సభ్యత్వం పెంపొందిస్తూ సమితి ప్రణాళికను సవరించడం అక్రమం అవుతుందని మళ్లీ సోవియట్ ప్రతినిధి స్పష్టంచేశారు.

సమితి సంఘాల స్థానాలను పునఃపంపిణీ చేయుటంపైనేదే ని, చైనాకు ప్రాతినిధ్యం ఇవ్వటం ప్రధానమన్న అని ఆయన అన్నారు, చైనాకు ప్రవేశం లేకుండా సమితి ప్రణాళికకు సవరణచేసినా, ప్రణాళికను ఉల్లంఘించినట్లే నని ఆయన హెచ్చరించారు.

సోవియట్ ప్రతినిధి ప్రకటన ధోరణి చూస్తే, ఆఫ్రేషియా తీర్మానాన్ని వీటో చేస్తున్న హెచ్చరికలా కన్పిస్తోందని పరిశీలకులు వ్యాఖ్యానించారు.

సోవియట్ చైనా సైద్ధాంతిక సంబంధమైన తగాదా సమితిలోని ప్రసంగాలలోకికూడా ప్రవేశించిందని, డా. ఫెడొరెంకో మాట్లాడటం ఇదే మొదటిసారి. ఆసియా ఆఫ్రికాదేశాలు సమితి సంఘాలలో న్యాయమైన వాటా రాకుండా రష్యా అడ్డుతగులుతోందని నిన్న చైనా ఆరోపించింది.

యూరోపియన్ పార్లమెంటరీ ప్రతినిధివర్గం డిసెంబర్ 12-వ తేదీన న్యూఢిల్లీలో ప్రధానమంత్రి శ్రీ నెహ్రూను కలుసుకున్నారు.

వచ్చేఏడు రష్యా సైనికవ్యయం తగ్గింపు: కృశ్చేవ్ ప్రకటన

సైన్యాలను కుదించే విషయంకూడా ఆలోచనలో ఉన్నట్లు వెల్లడి: ఏమాత్రం జరుగుతుందో చూడాలని పాశ్చాత్యుల వ్యాఖ్య

మాస్కో, డిసెంబర్ 15 :

వచ్చే ఏడు సోవియట్ సైనికబడ్జెట్‌లో కోతపెట్టడానికి శ్రీ కృశ్చేవ్ కొన్ని పథకాలు ప్రకటిస్తూ, సాయుధదళాల సంఖ్యాబలాన్ని తగ్గించే ప్రతిపాదనలనుకూడా తమప్రభుత్వం పరిశీలిస్తోందని వెల్లడించారు.

అయితే ఎట్టి దురాక్రమణదారుణ్ణి అయినానరే అణచివేయడానికి అవసరమైనదానికంటే ఎక్కువగా సాధనసంపత్తి సోవియట్ యూనియన్‌కు కలదని కూడా ఆయన నిన్న సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సంఘం ముగింపు సమావేశంలో ప్రసంగిస్తూ వివరించారు.

సోవియట్ ప్రధాని ప్రసంగములోని కొంత భాగాన్ని టాస్ వార్తాసంస్థ నేడు ప్రకటించింది. రేపటినుంచి మూడు రోజులపాటు పారిస్‌లో కొనసాగనున్న నాటో కూటమి మంత్రిమండలి సమావేశానికి ముందుగా ఈ ప్రసంగం విడుదలకావటం గమనార్హం. ఈ సమావేశంలో పాశ్చాత్యరాజ్యాలు నాటో-వార్సాకూటముల రాజ్యాలమధ్య నిరాక్రమణ సంధి కుదుర్చుకునే విషయం చర్చించగలవని తెలుస్తోంది.

"శాంతిని కాంక్షించి మనం తలపెట్టిన ఈ చర్యలకు అంతర్జాతీయ ఉద్రిక్తతను తగ్గించడానికి నూతన ప్రయత్నంగా భావించవచ్చు. అణ్వస్త్ర పాటవపరీక్షల పాక్షిక నిషేధపు ఒప్పందం ఇందుకు దోహదం కలిగించింది" అని శ్రీ కృశ్చేవ్ కేంద్ర సంఘానికి తెలియజేశారు.

విభిన్న సామాజిక వ్యవస్థలు దేశాలమధ్య శాంతియుత సహజీవనవిధానం ఒక్కటే ఈనాడు హేతుబద్ధమైన మార్గమని ఆయన అన్నారు. సోవియట్‌యూనియన్ యుద్ధసన్నాహాలతో కాక, శాంతియుత కార్యకలాపాలలో పోటీ పడగలదనే ఉద్ఘాటించారు.

1964 సైనికబడ్జెట్‌ను తగ్గించే ప్రతిపాదనలను సోమవారంనాడు ఇక్కడ ప్రారంభంకానున్న సుప్రీమ్ సోవియట్ సమావేశానికి నివేదిస్తామని శ్రీ కృశ్చేవ్ తెలియజేశారు.

వాషింగ్టన్ వైఖరి

వాషింగ్టన్, డిసెంబర్ 14 : తన సాయుధబలాలను తగ్గించుకునే అవకాశాన్ని రష్యా పరిశీలిస్తున్నదంటూ శ్రీ కృశ్చేవ్ చేసిన ప్రకటన పట్ల ఇక్కడ ప్రభుత్వాధిపతులు "వేచి చూడాలి"న్న వైఖరి అనుసరిస్తున్నారు.

"ఉపన్యాసం పూర్తిపాఠం చూచేవరకూ శ్రీ కృశ్చేవ్ ప్రసంగాలపై మేము ఎప్పుడూ వ్యాఖ్యానాలు చెయ్యం." అని వైట్‌హౌస్ సమాచారశాఖ కార్యదర్శి శ్రీ సాలింగర్ పత్రికా విలేఖరుల గోష్ఠిలో పేర్కొన్నారు.

అయితే శ్రీ కృశ్చేవ్ వ్యాఖ్యలు మాత్రం ఇక్కడ ఎవరికీ ఆశ్చర్యం కలిగించలేదు. సోవియట్ సైనికబలం ఆ దేశం ఆర్థికవ్యవస్థకు తీవ్రమైన భారంగా ఉన్నదన్న సంగతి తెలిసిందేనని అధికారులు పేర్కొన్నారు.

హఠాత్తుగ డాం బద్దలై వేలాది ప్రజకు ముప్పు

లాస్ ఏంజెల్స్‌లో దుర్ఘటన

లాస్‌ఏంజెల్స్ (అమెరికా) డిసెంబరు 15 :

ఇవాళ ఈ సమీపంలోని రిజర్వాయర్ డాం హఠాత్తుగా బద్దలైపోయింది. ఇప్పటి కందిన వార్తల ప్రకారం 50 ఇళ్లు కొట్టుకొనిపోయాయి. రిజర్వాయర్‌కు దిగువన సంపన్న కుటుంబాలు నివసించే మండలంగుండా నీరు వెల్లువలై పారుతోంది.

బాల్డ్విన్ పర్వతప్రాంతాలలో ఉన్న ఈ డాం నీటివారి సిరు బయటికి ఊరుతూ ఉండటం చూడగానే పోలీసులు దిగువన ఉన్న వందలాది ఇళ్లను ఖాళీచేయించడం మొదలు పెట్టారు. పంపులతో నీళ్ళు తోడేస్తూ రిజర్వాయర్‌ను ఇంజనీర్లు ఖాళీ చేయిస్తుండగా ఆకస్మికంగా డాం బద్దలైంది.

ఒక్కపెట్టున నీళ్ళు ముందుకు పడటంతో రిజర్వాయర్ అంతా ఖాళీ అయిపోయింది.

ఆ ప్రాంతంలో 6 వేల మంది నివసిస్తున్నారని పోలీసు చెప్పారు. డాం పగలకముందు ఒక సీనియర్ అధికారి మాట్లాడుతూ "డాం పగిలింది అంటే అనేకమంది మరణిస్తారని" అన్నారు. ఇంతవరకు ఎందరు చనిపోయారో, ఎందరు గాయపడ్డారో తెలియలేదు.

పంపులద్వారా నీళ్ళు తోడించడం ప్రారంభమైన 3 గంటల 45 నిముషాలకు డాం బద్దలైంది. డాం పగలకుండా ఉన్నట్లయితే 24 గంటలలోగా రిజర్వాయరు నీరు పూర్తిగా తోడివేసేవారు. డాం బద్దలయ్యాక ఎందరు, 40 మంది పోలీసులు ఆ ప్రాంతం ప్రజలను హెచ్చరిస్తునే ఉన్నారు.

ఇది 700 అడుగుల వెడల్పుగల డాం.

రక్షణశక్తి అభివృద్ధి కృషిపట్ల సంతృప్తి

జనవరి మూడవవారంలో రక్షణసమితి చర్చ: తేలిక ట్యాంకుల నిర్మాణయత్నం

న్యూఢిల్లీ, డిసెంబరు 15 :

జనవరి మూడవ వారంలో జరుగగల జాతీయ రక్షణ మండలి సమావేశంలో చైనా దురాక్రమణ పిమ్మట రక్షణ పటిమ వృద్ధికి జరుగుతున్న కృషిని తిరిగి పరిశీలించనున్నారని తెలుస్తున్నది. ఒకవైపున రక్షణ సన్నాహాలు జరుగుతుండగా ఇంకొకవైపున విమానాలలో తీసుకొనివెళ్ళడానికి వీలయిన తేలిక ట్యాంకుల నిర్మాణంగురించి ఫ్రెంచి ట్యాంకు ఉత్పత్తిదారులతోను, ఆయుధోత్పత్తి కర్మాగార నిర్మాణం విషయమై చెకొస్లొవాకియా ప్రభుత్వంతోను సంప్రదింపులు జరుగుతున్నవి.

తేలికట్యాంకులు మన పదాతిదళం పటిమను వృద్ధిచేస్తవి. ఆయుధోత్పత్తి కర్మాగార నిర్మాణానికి చెకొస్లొవాకియా తరఫునుండే ప్రతిపాదన చేసివున్నది.

జాతీయ రక్షణమండలికి చెందిన సైనిక వ్యవహారాలసంఘం సరిహద్దు పరిస్థితిని, రక్షణ చర్యలను పరిశీలిస్తుంది.

రక్షణసామగ్రి ఉత్పత్తి, సాయుధదళాలను అవసరమైన సామాగ్రి సప్లయి, రిక్రూట్‌మెంట్, శిక్షణలంటి సమస్యలను మండలి చూస్తుంది.

కొన్నిచోట్ల విలంబన వున్నప్పటికీ రక్షణ పటిమ వృద్ధి కృషి చాలా సంతృప్తికరంగా వున్నదని తెలుస్తున్నది.

ఆయుధోత్పత్తి కర్మాగారాలలో ఉత్పత్తి రెట్టింపులయింది. కలకత్తా సమీపంలోని ఒక ఫ్యాక్టరీలో సెమి ఆటొమాటిక్ రైఫిల్స్‌ను ఇతోధికంగా ఉత్పత్తి చెయ్యడానికి ఏర్పాట్లు జరుగుతున్నవి.

కాగా ఆవడిలో (మద్రాసు) బ్రిటిష్ సహాయంతో ట్యాంకుల నిర్మాణం జరుగనున్నది. భారత్‌లో కూర్పబడిన మొట్టమొదటి ట్యాంకు 1965లో వినియోగంలోకి రాగలదు. అమెరికనులసహకారంతో మందుగుండుఫ్యాక్టరీ నెలకొల్పడానికికూడా కృషి సాగుతున్నది.

విమాన ఉత్పత్తి కృషికూడా ముందుకు సాగింది.

'మిగ్' ఇంజన్లు తయారు చేయడానికి ఒక కర్మాగారం ఒక్కచోట, విమానం క్షేమం ఉత్పత్తికి ఒక కర్మాగారం మరొకచోట నిర్మించదలచారు. అయితే దీని ఆర్థికభారంపై కొందరు ప్రవీణులు విమర్శిస్తున్నారు. చోదకాస్త్రాలకు ఎలక్ట్రానిక్ గార్లు ఉత్పత్తి చెయ్యడంలోకూడా రష్యనులు సహకరించనున్నారు.

హిందూస్థాన్ ఫైటర్-24 కు చెందిన మార్క్-1 విమానాల ఉత్పత్తి జరుగుతున్నది. మార్క్-2 విమానాల ఉత్పత్తికి యత్నిస్తున్నారు.

శబ్దభేది విమానాల సప్లయి అయితే మైనంతటి ప్రమాదం చైనానుంచిలేదని, పైగా వ్యయభారంకూడా అధికమని పాశ్చాత్య రాజ్యాలుచెప్పి భారత్‌కు ఆ విమానాలు సప్లయి చెయ్యడంలేదు. బహుశా అందుచేతనే భారత్ మిగ్ బేరం క్రిందనే ఉత్తమ శ్రేణి ఫైటర్ విమానాలను రష్యానుంచి సమకూర్చుకోనేందుకు యత్నిస్తున్నది.

విమాన ఇంజన్ మరమ్మతులో ప్రతిభ

శ్రీ వెంకటరెడ్డికి రు 2000 బహుమతి

న్యూఢిల్లీ, డిశంబర్ 14 : ఏరో-ఇంజన్‌లో ఒకభాగాన్ని ఇదివరలో మాదిరిగా మరమ్మతుకు బ్రిటన్‌కు పంపనవసరంలేకుండా ఫ్యాక్టరీలోనే బాగుచేయగల ఒక పద్ధతిని కనిపెట్టిన శ్రీ డి. టి. వెంకటరెడ్డికి రు 2000 బహుమతి లభించింది. ఆయన బెంగుళూరులోని ప్రభుత్వ స్వంతమైన హిందూస్థాన్ విమానకంపెనీలో సూపర్వైజర్‌గా పని చేస్తున్నారు.

శ్రీ రెడ్డి కనిపెట్టిన కొత్త సాధనాన్ని కోల్స్‌రాయిస్ కంపెనీవారు మెచ్చుకున్నారు. శ్రీ రెడ్డి దీనిని కనిపెట్టడానికి 15 నెలలు కృషిచేశారు. దీనివల్ల ఏటా రు 60,000 ద్రవ్యం పొదుపుకాగలదని భావిస్తున్నారు.

భారత్‌లో హైకమీషనర్ స్థాయిలో దౌత్య సంబంధాలు

-కెన్యా ప్రభుత్వ నిర్ణయం

నైరోబీ, డిసెంబరు 15 :

హైకమీషనర్ స్థాయిలో భారతదేశంతో దౌత్య సంబంధాలు నెలకొల్పుకోడానికి కెన్యా నిశ్చయించుకున్నట్లు ఇవాళ అధికారరీత్యా వెల్లడి అయింది.

రాయబారి స్థాయిలో రష్యా, చైనాలతో దౌత్య సంబంధాలు నెలకొల్పుకుంటున్నట్లు కూడా ఈ అధికార ప్రకటనలో తెలుపబడింది.

భారతదేశంలో హైకమీషనర్ స్థాయిలో దౌత్య సంబంధాలకు కెన్యా ముఖ్యముగాలేదని నైరోబిలో భారతప్రభుత్వం ప్రస్తుత కమీషనర్‌కు హైకమీషనర్‌గా హోదా పెంచినప్పటికీ, కెన్యాప్రభుత్వం భారతదేశంలో కాన్సులేట్‌ను మాత్రమే నియమించదలచిందని ఇంతక్రితం వార్తలు వెలువడ్డాయి. లండన్ మాస్కో, పెకింగ్, పారిస్ మొదలైనచోట్ల రాయబారుల నియామకం విషయం ప్రకటించి ఢిల్లీసంగతి ఏమీ చెప్పకపోవడాన్నిబట్టి ఇటువంటి వార్తలకు ఆధారం దొరికింది.

కెన్యాలో భారతీయులకు ఇందిరాగాంధీ సలహా

కెన్యా పౌరసత్వం స్వీకరించి, కెన్యా అభివృద్ధి కృషికి తోడ్పడటం మంచిదని ఇక్కడి భారతీయులకు శ్రీమతి ఇందిరా సంబోధించారు.

నైరోబీలోని భారతీయ సంఘం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ఆఫ్రికన్లు బ్రహ్మాండమైన శక్తి సామర్థ్యాలు గలవారని, భారతీయులు వారితో కలిసిమెలిసి పనిచేస్తు భవిష్యత్తును సుఖమయం చేసుకోవాలని అన్నారు.

కెన్యా ఆర్థికమంత్రి శ్రీ జేమ్స్‌గిచూరు వర్ణజాతి వివక్షత గణించకుండా కెన్యాలో అనేక జాతులవారు అన్యోన్యంగా కలసి వుంటున్నదని అన్నారు. ఈదేశంలో సుస్థిరత్వం వుంటుందని కూడా ఆయన అన్నారు.

కెన్యాలోని భారతీయులు ఎన్నో పరిస్థితులను అర్థం చేసుకుంటున్నందుకు సంతోషం. పరిస్థితులకు తగినట్లు నడుచుతూ అవసరమైతే త్యాగాలు కూడా చేయాలని శ్రీమతి ఇందిరాగాంధీ అన్నారు.

కెన్యా స్వతంత్ర జాతిగా కెన్యా ఆవిర్భావానికి చారిత్రకులు జరిపిన పోరాటం, వారిదెనా శాంతి అంకితమైన వారని ఆమె ఉద్బోధించారు.

నేడు శ్రీమతి ఇందిరాగాంధీ టాంగానైకా ఉపాకాలకు వెడుతున్నారు. డిసెంబర్ 20 న నైరోబికి తిరిగి వస్తారు. 25 న ఇథియోపియా ఏడెన్‌లకు వెడతారు.

పొగాకు రైతులకు హెచ్చరిక

1. పేనుబంక తెగులును అరికట్టుటకు పొడుము రూపములోనున్న క్రిమిసంహారకమందులను వాడవద్దు. ద్రవరూపములో నున్న మందులనే వాడవలయును.
2. పొడుమురూపములోనున్న మందులనువాడిన ఆకురంగును చెరుపును. అట్టిపొగాకుతో తయారుచేయబడిన సిగరెట్టు ఆరోగ్యమునకు హానికరము. సిగరెట్టు ఉత్పత్తిదారులు అట్టి సరుకును కొనరు. రైతులు నష్టపడుదురు.
3. విరుపునకు 15 రోజులకు ముందుగనే ద్రవ రూపములోనున్న క్రిమిసంహారక మందులను మితముగా వాడవలయును. ఎక్కువగా వాడిన ఆకు మాడిపోవును. మందులను పొట్లములపైనున్న మందుల కంపెనీవారి సలహాలను తప్పక పాటించవలయును.

ఇట్లు,
రైతు శ్రేయోభిలాషి
ది ఇండియన్ టొబాకో అసోసియేషన్
గుంటూరు



ఈ పంపును బిగించి-నిశ్చింతగా వదిలేయండి

జ్యోతి హారిజెంటల్ స్ప్లిట్ కేసింగ్ పంపు యొక్క విశేషగుణం అదే, అనేక విశిష్ట గుణములతో కొత్త నేర్పుతో నిర్మించబడి నది గనుక ఈ పంపు ఇతర పంపులను మించిన శక్తి సామర్థ్యాలు గంది.

సైజు: 3"x2½" నుంచి 30 x 24" వరకు
కార్యాచరణశక్తి: గంటకు 12,00,000 గ్యాలన్ల వరకు 160 అడుగుల ఎత్తు వరకూ తోడగలదు.



Quality is our Creed

జ్యోతి లిమిటెడ్
బరోడా-3

JY-864-TL EVEREST

బ్రాంచి: 69-వ, రాష్ట్రపతి రోడ్, కంగ్రెస్, సికిందరాబాద్. (దక్కన్) ఫోన్: 74605

* వర్గ ప్రకటనలు *

టెండరు నోటీసు

అట్లపాడు పంచాయితీ

పశ్చిమగోదావరిజిల్లా, కొవ్వూరు తాలూకా, అట్లపాడు పంచాయితీ ఏరియాలో రు. 7230 విలువగల మెటలురోడ్డు పనులు చేయుటకు రిజిస్టర్డు కంట్రాక్టర్లు వద్దనుండి తేది 23-12-63 సా॥ 4 గంటలవరకు సీల్డు టెండర్లు పంచాయితీ అధ్యక్షులచే తీసుకోబడును. అదేతేది సా॥ 4-30 కు టెండర్లు తెరువబడును. డిపాజిట్టు లేని టెండర్లు అంగీకరింపబడవు. మిగతా వివరములు ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

అట్లపాడు, 12-12-63 | తిరుమళ్ళ మునీశ్వరుడు, ప్రెసిడెంటు, పంచాయితీ.

టి.టి.డి. ట్రాన్స్‌పోర్టు, తిరుపతి
బహిరంగ వేలము
వాయిదా నోటీసు

టి.టి.డి. పత్రికాప్రకటనందు 19-12-63 తేదీ ఉ॥10-30 గంటలకు జరుపనిర్ణయించిన బహిరంగవేలము నిరవధికముగా వాయిదా వేయబడినది. వాయిదావేయుటమైనదని ఈ ప్రకటనద్వారా తెలియపర్చడమైనది. తేదీ నిర్ణయించబడినచో తరువాత తెలుపబడును.

తిరుపతి 13-12-63 } సి. అన్నారావు, ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

ఆంధ్రా యూనివర్శిటీ, వాల్తేరు.
No. AA1/4962/63/11-12 63

శ్రీ వెంకటేశ్వర పూజా మందిరములో నీటివసతులు, ఆరోగ్య మరియు నీటిపారుదల వసతులు యేర్పాటుచేయుటకున్ను, (2) వెంకటేశ్వర పూజామందిర ప్రాంగము చదును చెయ్యుటకున్ను రివిటుమెంట్లు, మెట్లు యేర్పాటు చేయుటకున్నూ పీ బుపేసిన టెండర్లను రిజిస్ట్రారు, ఆంధ్రా యూనివర్శిటీ, వాల్తేరు వారిచే తేదీ 3-1-64 సా॥ 4 గంటలవరకు అందుకొనబడును.

షెడ్యూల్సు మరియు స్పెసిఫికేషనులు కావలసినవారు వాటి ఖరీదుక్రింద షెడ్యూలుకు ఒక్కొక్కదానికి రు. 4/- వంతున చెల్లించి, రిజిస్ట్రారుకు దరఖాస్తుచేసి పొందవచ్చును.

(ఎ. ఎస్. సీతారామయ్య)
అసిస్టెంటు రిజిస్ట్రారు (అకౌంట్సు)
యూనివర్శిటీ ఆఫీసు, వాల్తేరు.

ప్రకటన

నా క్లయింట్లు బాపట్ల గ్రామ కాపురస్థులయిన శ్రీ బ్రహ్మాండం వెంకటలక్ష్మీనారాయణరావు పంతులుగారు మరికొందరున్నూ కలసి 1945 సంవత్సరములో యీ క్రింది షెడ్యూలు దాఖలా భూమును బళ్లారిలో ఖరీదుచేసి అప్పటినుంచి ఈ రోజువరకు వారలే సదరు భూములు స్వాధీనానుభవములో కలిగి యున్నారు. బళ్లారి గ్రామ కాపురస్థుడు శ్రీ ఎ. పి. మోహనవేలు మొదలియారు అనే ఆయన నా క్లయింట్ల తాలూకు కొంత భూమికి కవులుదారుగాను, ఇతర భూమును కవులుకు చేయుచున్నవారి వద్ద మక్తాలు వసూలుచేయుటలో నా క్లయింట్లకు సహాయము చేయుట మూలముగానూ నాక్లయింటు అయిన శ్రీ బ్రహ్మాండం వేంకటలక్ష్మీనారాయణరావుగారితో పరిచయముగల అవకాశముతో నా క్లయింట్లు బళ్లారిగ్రామ కాపురస్థులు కానందున నా క్లయింట్లు సదరు షెడ్యూలు దాఖలా భూములను విక్రయించుటకు తనకు అధికారము యిచ్చినట్లునూ ప్రజలను నమ్మించి విక్రయం ఖరారుచేసి అడ్వాన్సులు తీసుకొనుటకు ప్రయత్నము చేస్తూ ఉన్నట్లు నా క్లయింట్లుకు తెలియవచ్చినది. అట్లా చేయుటకు సదరు ఎ. పి. మోహనవేలుమొదలియారుకు చట్టప్రకారము యేలాటిహక్కున్నూ లేదు. అట్టి అధికారమువారికి నా క్లయింట్లు యేన్నడూ యిచ్చియుండలేదు. అట్లు వారి ద్వారా జరిగిన వ్యవహారము లేవియున్నూ నా క్లయింట్లను బద్ధులుగా చేయజాలవు. ఈ క్రింద షెడ్యూలు దాఖలా భూముల విషయంలో సంప్రదింపదలచినవారు యీ క్రింది చిరునామాకు వ్రాసి తెలుసుకొనవచ్చును.

చిరునామా:—
బ్రహ్మాండం వేంకటలక్ష్మీనారాయణరావు పంతులుగారు, శ్రోత్రియందారు, బాపట్ల, గుంటూరుజిల్లా, (ఆంధ్రప్రదేశ్).

షెడ్యూలు:—బళ్లారి డిస్ట్రిక్టు, బళ్లారి సబ్‌డిస్ట్రిక్టులో చేరిన బళ్లారి గ్రామములోని ఓ. నెం. 601 పార్టు డి. నెం. 597 B పార్టు కలసి సుమారు 262 యకరాల మెట్టభూమి.

గిడుగు వేంకటశ్రీనివాసరావు,
అడ్వకేటు, బాపట్ల, గుంటూరుజిల్లా (ఏ.పి.)

మద్రాసు వార్తలు

ఈస్ట్రెలా బాటరీల కర్మాగారం
వాటాదార్ల సందర్శనం

మద్రాస్, డిసెంబరు 15: ఈస్ట్రెలా బాటరీస్ లిమిటెడ్ జనరల్ మేనేజరు శ్రీ హెచ్. యన్. దోషీ వాటాదార్ల సమావేశములో కంపెనీ విస్తరణ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను డ్రైసెల్ బాటరీల రకాల విస్తరణమును వివరించారు. ఇటీవల వాటాదార్లు ధరనా: బొంబాయిలోని ఈస్ట్రెలా కర్మాగారమును సందర్శించారు.

వస్తు అభివృద్ధిని వివరించి ఫ్రెంచి కంపెనీ 'లాప్లె లేవెర్లాంచే'తో సహకారము కంపెనీ అభివృద్ధికి తోడ్పడగలదని అన్నట్లు శ్రీ దోషీ చెప్పారు. వాటాదార్లకు జట్లు జట్లుగా కర్మాగారమును, పరిశోధనా కేంద్రమును చూపించారు. అక్కడ జరుగుతున్న పనిపట్ల వాటాదార్లు అత్యంత ఆసక్తిని చూపించారు. అవిధులకు లాంఛనముగా బహుమతులు ఇవ్వబడినవి.

రోడ్డు ప్రమాద నివారణ ఉద్యమం
బర్మా షెల్ చే ప్రారంభం

మద్రాస్, డిసెంబరు 14: బర్మా షెల్ కంపెనీవారు నేటినుండి బొంబాయి కలకత్తా ఢిల్లీ, మద్రాస్ నగరాలలో ఏక కాలమందు రోడ్డు ప్రమాద నివారణ వుద్యమమును ప్రారంభించారు.

నిన్నటి యం బొంబాయిలో జరిగిన పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ఈ వుద్యమమును ప్రారంభించేముందు బర్మా షెల్ కేంద్ర ప్రభుత్వము, రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించినట్లు వారి ప్రోత్సాహము లభించిన తరువాతనే ఇందుకు పూనుకున్నట్లు జనరల్ మేనేజరు శ్రీ పి. జె. డికిన్సన్ చెప్పారు.

ఈ వుద్యమం సందర్భమున పత్రికల ద్వారా విశేష ప్రచారము ఫిలిములు పోస్టర్లను సేయదలచినట్లు శ్రీ డికిన్సన్ అన్నారు. దేశములోని ప్రధాన భాషలలో రోడ్డు ప్రమాద నివారణ సూచనలతో పాఠశాలలకు డయిరీలకు ఉపయోగించే కరపత్రాలను వేశారు.

ప్రభుత్వము సమకూర్చే స్థలాలలో ట్రాఫిక్ ఎడ్యుకేషనల్ పార్కుల ఏర్పాటు ఈవుద్యమంలో ఒక ప్రత్యేక అంశముగానుంది. ఈపార్కులలో బర్మా షెల్ ఆటోమాటిక్ ట్రాఫిక్ సిగ్నల్సును, రోడ్లను ఏర్పాటు చేస్తున్నారు. ట్రాఫిక్ పోలీసులు విద్యార్థులకు శిక్షణ ఇస్తారు.

వేలం అమ్మకము నోటీసు

కొత్తగూడెమందలి స్టేటు బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్‌నందు తాకట్టుగా వుంచబడిన కలప స్టాకులు (సుమారు 1600 ఘన అడుగుల టేకు కలప మొద్దులు) 22 డిసెంబరు 1963 తేదీ ఆదివారము ఉదయము 10 గంటలకు తాకట్టుదారు సొమ్ము చెల్లించి విడిపించుకొననిచో, వెంటనే ప్రారంభింపబడు బహిరంగవేలములో "వున్నవి వున్నట్లే, వున్నచోటనే" అనే షరతుపైన హెచ్చుపాటదారునకు విక్రయింపబడును. పాటలో పాల్గొనగోరువారు, యీ కలపను తనిఖీచేసి కొనదలచిన యెడల, పాటదినమునకు ఒక రోజుముందుగా కొత్తగూడెం బ్రాంచి మేనేజరువారి ఉత్తర్వులపై, ఆఫీసు పనివేళలలో తనిఖీ చేసికొనవచ్చును. ఈ వేలము, నెం: 2/6-12-63 గల వేలము అమ్మకము నోటీసునందు వివరింపబడిన షరతులకులోబడి, జరుపబడును. సదరు షరతులుగల పై నోటీసు కాపీలను బ్యాంకు మేనేజరు నడిగి తీసికొనవచ్చును.

మేనేజరు,
స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాద్,
కొత్తగూడెం,ఎ.పి.భద్రాచలంరోడ్. (సి.ఆర్.)

పణ్యం సిమెంట్స్ & మినరల్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
సిమెంట్ నగర్ పి. ఓ. (వయా) బుగ్గనపల్లి (ఆర్. ఎస్.) కర్నూలు జిల్లా
నోటీసు

కంపెనీ సభ్యుల కందరకు వారి రిజిస్టర్డు అడ్రసులకు ఇదివరకే పంపబడియున్న నోటీసు అందు వివరింపబడియున్నట్లు, కంపెనీయొక్క సర్వసభ్య ఎనిమిదవ సాధారణ వార్షిక సమావేశము 1964 జనవరి 20-వ తేదీ సోమవారము సాయంత్రము 4-00 (ఎస్. టి.) కున్నూ, అటుపిమ్మట వెంటనే, అసాధారణ సర్వసభ్య సమావేశమున్నూ సిమెంట్‌నగర్, బుగ్గనపల్లి (ఆర్. ఎస్.), కర్నూలుజిల్లా యందు జరుపబడునని ఈ ప్రకటనద్వారా నోటీసు యివ్వడమైనది.

(బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల ఉత్తర్వులతో)
ఎం. సోమప్ప,
మేనేజింగ్ డైరెక్టర్.

రిజిస్టర్డు ఆఫీసు, సిమెంట్ నగర్ పి.ఒ. 22 నవంబర్ 63. | పణ్యంఇండస్ట్రియల్ ఏజన్సీస్ (ప్రైవేట్) లి॥ మేనేజింగ్ ఏజెంట్లు.

షరా: (ఎ) సభకు హాజరై ఓటుచేయు అధికారముగల ప్రతిసభ్యుడు తనకు బదులుగా హాజరై ఓటుచేయుటకు ఒక ప్రాక్సీని పంపవచ్చును. ఈ ప్రాక్సీ కంపెనీసభ్యుడుగా నుండ నక్కరలేదు.

(బి) కంపెనీ వాటాల మార్పుదల పుస్తకాలు 1964 జనవరి 16 నుండి 1964 జనవరి 31-వ తేదీవరకు రెండు దినములు కలిసి మూసియుంచబడును. మంజూరైనపుడు డివిడెండ్లు 1964 జనవరి 16 వ తేదీనాటికి కంపెనీ రిజిష్టర్లలో పేరుగల సభ్యులందరికి చెల్లించబడును. డివిడెండు వారంట్లు 1964 ఫిబ్రవరి 1-వ తేదీకిపైన సభ్యుల అడ్రసులకు పోస్టుద్వారా పంపబడును.

గృహనిర్మాణానికి అడ్వాన్సులు
పాతపథకం పునరుద్ధరణ

మద్రాస్, డిసెంబరు 14: గృహనిర్మాణము నిమిత్తము నగరములోని ప్రభుత్వ ఉద్యోగులకు 45 వేలరూపాయిల అడ్వాన్సు ఇచ్చే పథకమును తక్షణము పునరుద్ధరించాలని మద్రాస్ ప్రభుత్వమువారు ఆదేశించారు. 40 ఏళ్లలోపు వయస్సు, రు 500ల లోపు జీతము వున్న ఉద్యోగులకు ఈ అడ్వాన్సులు ఇస్తారు.

ప్రజా సోషలిస్టుపార్టీ కార్యవర్గము

మద్రాస్, డిసెంబర్ 14: శ్రీ అశోక్ మెహతా ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షపదవిని స్వీకరించుటగూర్చి చర్చించుటకు జాతీయ కార్యవర్గము డిసెంబర్ 28 న బొంబాయిలో సమావేశమవుతున్నదని, ఆ సమావేశానికి శ్రీ మెహతాను ఆహ్వానించినట్లు ప్రజాసోషలిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ ప్రేంభాసిన్ చెప్పారు. తమపార్టీ ప్రణాళిక జాతీయ ప్రణాళికగా గుర్తించడములేదని అది కాంగ్రెసు ప్రణాళిక యని ఆయన అన్నారు.

డి. యం. కె. సభ్యులకు శిక్షలు

మద్రాస్, డిసెంబర్ 14: హిందీ వ్యతిరేకవుద్యమం సందర్భమున కేంద్రప్రభుత్వ కార్యాలయాలను పికెటింగ్ చేసినందుకుగాను నగరములోని వివిధ మాజిస్ట్రేటులు నిన్నటివరకు 25 మంది ద్రవిడమున్నేట్రకజగము సభ్యులకు 6 నెలలు చొప్పున కఠినశిక్ష విధించారు. డిసెంబరు 2 నుండి 13 వరకు పికెటింగ్ జరిగింది.

కొత్త ప్రీమియం బహుమతి బాండ్లు
జనవరి 1 వ తేదీనుండి అమ్మకం

బొంబాయి, డిసెంబరు 14: ప్రస్తుతం ఉన్న 1963 ప్రీమియం బహుమతిబాండ్లకు బదులుగా 1964 సంవత్సరానికి జనవరి 1వ తేదీనుండి కొత్త ప్రీమియం బహుమతి బాండ్లను జారీచేస్తున్నట్లు భారతప్రభుత్వం నేడు తెలియజేసినట్లు రిజర్వుబ్యాంకు నేడిక్కడ ప్రకటించింది.

కొత్తబాండ్ల డబ్బు, ప్రీమియంమొత్తం 'డ్రా'ల సంఖ్య, బహుమతి సొమ్ము విషయంలో 1963 బహుమతి బాండ్ల మాదిరిగానే ఉంటాయి.

కొత్తబాండ్లను రు 100 రు 5ల విలువలో బేరర్‌బాండ్ల రూపంలో యిస్తారు. 1965 లో జరిపే రెండు 'డ్రా'లలో ఒక్కొక్క దానికి అమ్ముడైన ప్రతికోటి రూపాయల ఖరీదైన రు 100 బాండ్లకు 243 బహుమతులు, ప్రతికోటి రూపాయల ఖరీదైన రు 5 బాండ్లకు 568 బహుమతులు యివ్వబడతాయి. పూర్వాంక మొత్తం చేయబడిన ప్రతికోటి రూపాయలకు మించి జరిగే అమ్మకాల విషయంలో బహుమతి సొమ్మును ఆ నిష్పత్తిలో పెంచుతారు.

కొత్తబాండ్ల విషయంలో ఒక ముఖ్యమైన మార్పు ఉన్నది. అమ్ముడుకాని బాండుకు బహుమతి వచ్చే పక్షంలో ఇప్పటి మాదిరిగా దానిక్రింది సంఖ్య బాండుకు బహుమతినివ్వరు. అమ్ముడైన బాండుకు బహుమతి వచ్చేంతవరకు 'డ్రా'ను కొనసాగిస్తారు.

బాండ్లు దొరికేచోట్లు: భారత రిజర్వు బ్యాంకు కార్యాలయాలు, భారత స్టేటుబ్యాంకు శాఖలు, ట్రెజరీలు సబ్ ట్రెజరీలు, హెడ్ పోస్టాఫీసులు, డిపార్టుమెంటల్ సబ్ పోస్టాఫీసులు.

మదనపల్లి స్పెషల్ ఆఫీసరు పదవీకాలం పొడిగింపు

హైదరాబాద్, డిసెంబర్ 15:—మదనపల్లి మునిసిపల్ స్పెషల్ ఆఫీసరు పదవీకాలమును 1964 మార్చి 31 వరకు, లేదా నూతన కౌన్సిల్ ఏర్పడేవరకు పొడిగించారు.

మద్దికెర పంచాయితీ, టెండరు నోటీసు

ఈ క్రింద కనుపరచిన పనులు చేయుటకుగాను 18-12-1963 వ తేదీ సా॥ 3 గంటలకు పంచాయితీ కార్యనిర్వాహక అధికారిచేగాని, వారిచే అధికారము పొందినవారిచేగాని సీలు వేసిన టెండర్లు తీసుకోబడును. అదేరోజు 4 గంటలకు టెండరుదార్ల సమక్షమున టెండర్లు తెరువబడును. ఇతర విషయములు పంచాయితీ ఆఫీసు పనిచేయుకాలములో తెలుసుకొనవచ్చును.

క్ర. సం. (1)	పనిపేరు, వివరములు (2)	ఎస్టిమేటు విలువ (3)	చెల్లించవలసిన ధరావతు (4)
1.	మెయిన్ బజారులో సిమెంటురోడ్డు వేయుట	రు. 4,750/-	రు. 240/-
2.	పంచాయితీ ఆఫీసునుండి పోలీసుస్టేషన్‌వరకు గల రోడ్డు రిపేరుచేయుట	రు. 3,450/-	రు. 175/-
3.	ఎస్సుస్టాండునుండి డిస్ట్రిక్టు బోర్డు రోడ్డు వరకుగల రోడ్డు రిపేరుచేయుట	రు. 1,600/-	రు. 80/-
4.	4-వ వార్డులో మద్దమ్మవాండ్ల గేరిలో బండ పరుపు వేయుట ...	రు. 800/-	రు. 40/-
5.	2-వ వార్డులో ఉప్పరవాండ్ల వీధిలో బండ పరుపు వేయుట ...	రు. 660/-	రు. 35/-
6.	కురువగేరిలో బండపరుపు వేయుట	రు. 670/-	రు. 35/-
7.	జిల్లాపరిషత్ గ్రాంటు సహాయముతో ఎలిమెంటరీ స్కూలు బిల్డింగు కట్టుట ...	రు. 9,900/-	రు. 495/-

మద్దికెర పంచాయితీ, మద్దికెర, కర్నూలుజిల్లా } (సం) డి. గోవిందప్ప, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.



(ప్రత్తిపాడు "బ్లాక్" ప్రారంభోత్సవసందర్భంలో తీసిన ఛాయాచిత్రం. ఇందులో ఎడమనుంచి వరుస: వై. వ్యాసకుమార్ (బి. డి. ఓ.), వి. శ్రీనివాసాచారి (జిల్లా కలెక్టర్); కె. వెంగళరెడ్డి (జిల్లాపరిషత్ అధ్యక్షుడు), చిననాగయ్య (బ్లాక్ అభివృద్ధిసంఘం అధ్యక్షుడు.)

క్రీడారంగం

రాష్ట్ర పోలీస్ క్రీడోత్సవం: బలరాజ్ కు ఛాంపియన్‌షిప్

హైదరాబాద్, డిసెంబర్ 15: వారంరోజులపాటు యిక్కడ జరిగిన ఆంధ్రప్రదేశ్ పోలీస్ క్రీడోత్సవంలో సిటీరేంజికిచెందిన బలరాజ్ ఉత్తమ ఎథ్లెట్‌గా నిర్ణయమైనారు.

శ్రీ బలరాజ్‌కు 23 పాయింట్లు లభించినవి.

నిన్న సాయంకాలం క్రీడోత్సవం సమాప్తమైనది.

గోషామహల్ పోలీస్ స్టేడియమ్‌లో ఈ వారం రోజులూ ఈ పోటీలకు అశేషజనం తిలకించారు.

చివరిరోజు కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు.

జిల్లా పోటీలకు సన్నాహాలు

విక్టరీ ప్లే గ్రౌండ్సులో జనవరి రెండవ వారంలో హైదరాబాద్ జిల్లా ఒలింపిక్ సంఘంవారు రెండవ సాంవత్సరిక ఒలింపిక్ ఆటల పోటీలు నిర్వహిస్తారు.

ఫుట్‌బాల్, వాలీబాల్, కబడీ మున్నగు వాటిలో పోటీలు వుండగలవు.

జనవరి రెండవ తేదీలోగా ఎంట్రీలు శ్రీ ఎల్. వెంకట్రావ్‌రెడ్డి, కోశాధికారి పార్క్సు అండ్ ప్లే గ్రౌండ్సు సెక్షన్, మునిసిపల్ కార్పొరేషన్, హైదరాబాద్ అన్న చిరునామాకు చేరాలి.

252 పరుగులకు ఆంధ్ర "ఆల్ ఔట్"

తెల్లిచ్చెరి, డిసెంబర్ 14: ఆంధ్ర-కేరళ రంజీట్రాఫీ దక్షిణమండలం క్రికెట్ పోటీలో మొదటిరోజు ఆట అవుచేసేసరికి స్కోరు యిలావుంది:

ఆంధ్ర: మొదటి ఇన్నింగ్సు—252.
[రామ్‌ప్రసాద్-78, ఎమ్. ర్యామ్ 59, బి. ఆర్. పటేల్-27, కె. ప్రభాకర్ 41, రవీంద్రనాథ్ ఔట్‌కాలేదు-12; ఏ. బాబు 41 పరుగులకు నాలుగు వికెట్లు.]

కేరళ: మొదటి ఇన్నింగ్సు—రెండు వికెట్లకు 14.

మద్రాసు-మైసూర్ పోటీ

బెంగుళూరు, డిసెంబర్ 14: మద్రాసు-మైసూర్ క్రికెట్ పోటీలో మొదటి రోజుకు ఆట అవుచేసేసరికి స్కోరు యిలా వుంది:

మైసూర్: మొదటి ఇన్నింగ్సు—228.
మద్రాసు: మొదటి ఇన్నింగ్సు—ఒక వికెట్‌కు 25.

భీమవరంలో యోగ వ్యాయామ ప్రదర్శనలు

భీమవరం, డిసెంబరు 12: గత శనివారం భీమవరం ప్రకృతి ఆశ్రమములో ఆశ్రమ సంస్థాపకులకు కృష్ణరాజు జన్మదిన సందర్భములో గుంటూరు వాస్తవ్యులు ఆచార్య గర్రె వీరరాఘవ గుప్త బృందమునకు చెందిన శ్రీ కె. రామమోహనరావు ఆసనములు, సూర్యనమస్కారములు, యోగ క్రియలు, స్త్రీల వ్యాయామము, స్టెంతు ఫీల్సు మజిల్ కంట్రోల్ ప్రదర్శించి సభికుల మన్ననలకు పాత్రులయ్యారు. ఆచార్యగుప్త వ్యాయామ ప్రచారమును స్వామి చైతన్యానంద సరస్వతి 'ప్రకృతి శర్మ' ప్రశంసిస్తూ మాట్లాడారు. ఈ సభకు సి.హెచ్.డి. మూర్తిరాజు అధ్యక్షత వహించినారు. ఆశ్రమవాసులు, ఇతరులు సభకు అరుదెంచినారు.

గత ఆదివారం సాయంకాలం వర్తక సంఘ భవనమునందు శ్రీ తట్టవర్తి కృష్ణమూర్తి అధ్యక్షతన వ్యాయామ కళ పత్రికా సంపాదకులు ఆచార్య గర్రె వీరరాఘవగుప్త బృందములోని కె. రామమోహనరావు, చిన్నయ్య యోగ ఆసన, సూర్య నమస్కార, మజిల్ కంట్రోలింగ్, పిరమిడ్సు, మొదలగు ప్రదర్శనములు గావించారు. ప్రదర్శనము 2-30 గంటల కాలము జరిగినది. విద్యార్థు లిరువురకు రజిత పతకాలు బహూకరించారు.

పలమనేరు క్రికెట్ జట్టు గెలుపు

పలమనేరు, డిసెంబరు 12: పుంగనూరు వై. ఎమ్. సి. ఏ. జట్టుకున్నూ పలమనేరు క్రికెట్ క్లబ్బు "బి" జట్టుకున్నూ 8న ఇక్కడ జరిగిన క్రికెట్ పోటీలో పలమనేరు జట్టు పుంగనూరు జట్టును ఇన్నింగు తేడాతో ఓడించినది. బి. రామనాథ్ ప్రతిభావంతముగా బౌలుచేసి 15 పరుగులకే 9 వికెట్లు పడగొట్టి తన జట్టు విజయానికి తోడ్పడినారు.

స్కోరు వివరములు: పలమనేరు క్రికెట్ క్లబ్ "బి" జట్టు: 9 వికెట్లకు 84 పరుగులు 84 పరుగులు(డిక్లేరు) రాధయ్య 31 పరుగులు అవుటు కాలేదు.)

కేశవన్ 32 పరుగులకు 3 వి, ఓబులు రెడ్డి 22కు 3 వికెట్లు.

వై. ఎమ్. సి. ఏ. పుంగనూరు జట్టు: 21 పరుగులు (మొదటి ఇన్నింగు) (డి. ఆర్. బాబు 1 పరుగుకు 4 వికెట్లు. బి. రామనాథ్ 5 పరుగులకు 4 వికెట్లు నష్టపరిచారు.)

రెండవ ఇన్నింగు: 23 పరుగులు (బి. రామనాథ్ 10కు 5 వికెట్లు అలెగ్జాండరు 7 పరుగులకు 3 వికెట్లు నష్టపరిచారు.

గుంటూరులో పెద్ద ఉద్యోగుల ఆటల పోటీలు

గుంటూరు, డిసెంబర్ 12: గుంటూరుజిల్లా స్పోర్ట్సు సంఘం తరఫున ఇక్కడ పోలీసు పెరేడ్ గ్రౌండ్సులో ప్రారంభించబడిన క్రీడోత్సవం జయప్రదంగా ముగిసింది. చివరి రోజు పోటీలలో ఆకర్షణీయమైన అంశాలు రెండుగా ఆఫీసర్ల శాక్ రేసు' గోతాలు దూర్చుకొని కుమ్ములాడుకోటం. ఇందులో జిల్లా కలెక్టరు, జిల్లా పోలీసు సూపరెండెంటు, జిల్లా జడ్జి జిల్లా పరిషత్ అధ్యక్షులు కూడ పాల్గొన్నారు. సుమారు పదినిమిషాలు ఈ కుమ్ములాట సాగింది. ఒక్కొక్కరు క్రింద పడగా చివరకు జిల్లా పోలీసు సూపరెండెంటు శ్రీ రాధాకృష్ణనాయర్ అజేతగా నిలిచారు.

రెండవది ఆఫీసర్లు ఇతర పెద్ద ఉద్యోగులు ఒక స్త్రీని తమ సహచారిణిగా నిర్ణయించుకొని ఆ స్త్రీని రిక్షాలో ఎక్కించుకొని సైకిల్‌రిక్షా తొక్కటం, అమాంతం ఒక్క నిమిషంలో ఆఫీసర్లంతా రిక్షా తొక్కే వారుగా తయారైయారు. ఈ అంశం అప్పటి ప్రేక్షకులనే కాక రోడ్డు మీద పోతున్న రిక్షాల వారందరిని ఆకర్షించాయి. రిక్షా వారికి భలేగిరాకీ. మంచి బాడుగ కూడ దొరికింది.

పోటీల అనంతరం బహుమతి ప్రదాన సభ జరిగింది. జిల్లా కలెక్టరు శ్రీ వి. శ్రీనివాసాచారి అధ్యక్షత వహించారు. జిల్లా కలెక్టరు సతీమణి శ్రీమతి లీలా శ్రీనివాసాచారి బహుమతి ప్రదానం చేశారు. పురపాలక సంఘ కమిషనర్ శ్రీ బషీర్ అహమ్మదు స్వాగత వచనములు పలికారు. కార్యదర్శి నివేదిక సమర్పించారు. గుంటూరు వైద్య కళాశాల ఫిజికల్ డైరెక్టరు శ్రీ బాబిరావు వందన సమర్పణ చేశారు.

భద్రాద్రిరామాలయం ఉద్ధరణ
ధర్మాదాయాలశాఖ మంత్రికి తెన్నేటి లేఖ

హైదరాబాద్, డిసెంబరు 14: భద్రాద్రి రామాలయం ఉద్ధరణ ఏ ఆగమ శాస్త్ర ప్రకారము, ఏ ఏ పండితులను సంప్రదించి చేస్తున్నారో తమకు వివరాలు తెలుపవలసిందిగా శ్రీ తెన్నేటి విశ్వనాథము నిన్న దేవాదాయ శాఖమంత్రి శ్రీమతి సదాలక్ష్మికి ఒకలేఖ వ్రాశారు.

ఆగమశాస్త్ర పండితులను సంప్రదించి శాస్త్రోక్తముగానే ఉద్ధరణ జరుగుతోందని శ్రీమతి సదాలక్ష్మి మొన్న శాసనసభలో శ్రీ విశ్వనాథం ప్రశ్నకు సమాధానము చెప్పియున్నారు.

రామదాసు కట్టించిన ఈ పవిత్ర దేవాలయాన్ని తగినంత కారణములేనిదే ఎందుకు నష్టపరుస్తున్నారని కారణాలు పడగొట్టరాదని శ్రీ విశ్వనాథం చెప్పారు. ఈ ఉద్ధరణకు ఏ నిధి వసూలు ఎవరికి లెఖలు తనిఖీచేసేది ఎప్పుడు చేయబడింది గూడా తెలుపవలసిందిగా శ్రీ విశ్వనాథము వ్రాశారు.

రాజమండ్రిలో 15 చౌకబియ్యం డిపోలు
మధ్యప్రదేశబియ్యం అమ్మకం

రాజమండ్రి, డిశంబరు 13: బియ్యం ధరలు విపరీతంగా పెరుగుతూ వుండడంవల్ల సామాన్యప్రజలకు కలుగుతూవున్న కష్టాన్ని నివారించుటకోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశంపై జిల్లా కలెక్టరు తీసుకున్న చర్య ఫలితంగా ఈ రోజున రాజమండ్రి సబ్‌కలెక్టరు శ్రీ వై. నారాయణమూర్తి, సహకార విక్రయ సంస్థల ప్రతినిధులతో చర్చించి, రాజమండ్రికి పరసధరలో బియ్యం టోకు వ్యాపారం మార్కెటింగు సొసైటీకిచ్చి—పట్టణంలో 15 డిపోలు ఏర్పాటుచేసి చిల్లరగా అమ్మే బాధ్యత ఆర్యాపురం కోఆపరేటివ్ స్టోర్సుకు అప్పగించారు. ఆ స్టోర్సు అధ్యక్షులు శ్రీ వాడ్రేవు బాపిరాజు డైరెక్టర్లు మంచిరాజు చంద్రశేఖరం, శ్రీ సత్తి గంగిరెడ్డి, శ్రీ ఇంగువ రామకృష్ణయ్య ఈ సంప్రదింపులలో పాల్గొన్నారు.

ఈ డిపోలద్వారా అమ్మేందుకుగాను, గుంతకల్లులోవున్న కేంద్రప్రభుత్వ గిడ్డంగిలోని మధ్యప్రదేశబియ్యం విడుదల చేస్తారని తెలిసింది. 1964 జనవరి 1 నుంచి ఈ డిపోలు నిర్వహించబడతవని తెలిసింది. (స్వ. వి.)

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9.]

మంగళవారం, డిసెంబరు 17

హైదరాబాద్-ఎ
(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-45 భక్తిరంజని: (విజయవాడనుండి రిలే) 6-55 సూక్తిముక్తావళి, 7-15 ఈ మాసపుపాట 7-20 సంగీత శిక్షణ (హిందీ) 7-30 సుగమ సంగీత్: 7-45 రాగమంజరి 8-15 విజయవాడవరిలే 9-00 వాతావరణ సూచన.

మ॥ 11-40 ఉన్నత పాఠశాలలకు 12-10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ) 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 వనితావాణి (విజయవాడనుండి రిలే) 1-30 వాద్యగోష్ఠి 1-40 హిం. వా. 2-00 బి. వరె 2-10 ఉ. వా. 2-20 బి వరె.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ప్రస్తుతాంశం 6-20 సుగమ సంగీత్ 6-30 నగరవాణి 7-15 కన్నడశ్రోతలకు 7-30 బి వరె 7-45 రేడియో వార్తావాహిని 8-00 మీరు కోరినపాటలు 8-30 పేరి సుబ్బారావు, వయొలిన్ 8-55 ఆం. ప్రసంగం 9-15 ఉర్దూ వా. 9-30 ఢిల్లీనుంచి రిలే 10-00 ఎ. ఆర్. గజేంద్ర గడ్కర్: వేణువు 10-35 వాతావరణ సూచన ప్రసారసమాప్తి, జనగణమన.

హైదరాబాద్ (బి)

కడప
252.1 మీ (1190 కిలోసై)
విశాఖపట్నం
322.6 మీటర్లు (930 కిలోసై)
సా. 6-00 నుండి రాత్రి 9-30 వరకు (హైదరాబాద్ మాత్రమే)

(89.42 మీటర్లు)
ఉ॥ 6-30 ఎ వరె. 7-45 ప్రసార సమాప్తి.

(60.12 మీటర్లు)
8-00 హైదరాబాద్ ఎ వరె.

(42.02 మీ)
మ॥ 11-40 ఎ వరె 12-10 గ్ర[illegible] 12-30 ఎ వరె 2-00 వాతావరణ సూచన

(60.12 మీటర్లు)
సా॥ 6-00 ఎ వరె 6-20 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 సాహిత్యనందిని 7-45 ఎవరె 9-15 ఆం. కార్యక్రమం 9-25 విరామసంగీతం 9-30 ఎ వరె 10-00 ఎస్. ఎల్. వసంతకుమారి 10-30 ఎ వరె 10-35 వాతావరణ సూచన ప్రసారసమాప్తి. జనగణమన.

విజయవాడ
(357.1 మీటర్లు)
ఉ॥ 6-30 శుభోదయం 6-35 ప్రసార విశేషాలు 6-45 భక్తిరంజని 6-55 సూక్తి ముక్తావళి 7-15 చతురంగం 7-30 బడేగులాం అలీఖాన్ 8-15 దేశభక్తి గేయాలు 8-30 ఎమ్. డి. ఖాసిం సాహెబ్: క్లారినెట్.

మ॥ 11-30 రష్యాగానం 11-40 ఉన్నత పాఠశాలలకు 12-10 భారతదేశం: చైనాభూతం 12-20 గానసుధ 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 వనితావాణి 1-30 లలిత సంగీతం 1-40 హిం. వా. 2-00 వాతావరణ సూచన.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 నేటి విశేషం 6-20 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 సాహిత్య నందిని 7-45 రేడియో వార్తావాహిని (హైదరాబాద్‌నుండి రిలే) 8-00 పాంచజన్యం రూపకం 8-30 ఉభయ కుశలోపరి 8-45 ఫిల్మి సంగీతం 8-55 ఆంధ్ర ప్రసంగం 9-15 ఆం. కార్యక్రమం 9-25 లలిత సంగీతం 9-30 ఢిల్లీనుంచి రిలే 10-00 ఎమ్. డి. ఖాసిం సాహెబ్: 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాస్ (ఎ)
(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం 6-50 తుదిప్పాడల్‌గల్ 7-0 అరుల్‌వాక్కు 7-05 వాద్యగోష్ఠి 7-10 నేటి కార్యక్రమ వివరణ 7-15 త. వా. 7-30 ఇశైవణ్ణం 7-45 రేడియో శెయిది మలర్ 7-55 విరామ సంగీతం 8-00 మధురగీతం.

మ॥ 1-00 మాదర్‌నిగష్ఠి స్త్రీలకు 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 వాతావరణ సూచన 2-00 త. వా.

సా॥ 5-30 ఆర్. సావిత్రి 6-05 ప్రాంతీయ శెయిదిగల్ 6-20 గ్రామస్థులకు (తమిళం) 7-15 త. వా. 7-30 చిత్రగానం 7-45 బివరె 8-55 విరామసంగీతం 9-00 సంగీతమాల 9-15 దేశభక్తిపాటలు (హిందీ) 9-30 టాగూర్ నాటికకు, తమిళం 9-45 ప్రసంగం (తమిళం) 10-00 రూపకం(తమిళం)10-30 ప్రసారసమాప్తి.

మద్రాస్ (బి)
(211.3, 60.98 మీ.)
ఉ॥ 6-45 ఎ వరె 7-15 సంగీతమంజరి 7-30 ఎ వరె.

(211.3, 41.90 మీ.)
మ॥ 12-00 కార్మికుల కార్యక్రమము 12-30 ప్రసారసమాప్తి, 1-00 కదంబం 1-40 గీతమంజరి.

(211.3. 60.98 మీ.)
సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎ వరె 6-20 వాతావరణసూచన 6-30 కార్యక్రమ వివరణ (తమిళం) 6-35 ఆర్. సావిత్రి 7-15 వయొలిన్ త్రయము: 7-30 ప్రసంగం (తమిళం) 7-45 తిరుచ్చివరె 8-55 ఆం. ప్రసంగం 9-15 ఆంగ్ల కార్యక్రమం 9-30 ఢిల్లీనుంచి రిలే 10-00 సంగీతామృతం 10-35 ప్రసార సమాప్తి.

ఎగుమతులకు ఋణాలు, హామీలు ఇచ్చే కార్పొరేషన్

జనవరి 15వ తేదీనాటికి ఏర్పాటు; శ్రీ షా వెల్లడి

బొంబాయి, డిశంబరు 14: వచ్చే జనవరి 15వ తేదీ నాటికి భారత ఎగుమతిఋణం, హామీల కార్పొరేషన్‌ను నెలకొల్పనున్నట్లు కేంద్ర విదేశీవ్యాపారమంత్రి శ్రీ మనూభాయ్ షా నేడిక్కడ వెల్లడిచేశారు. ప్రస్తుతం ఎగుమతి అపాయాల బీమాసంస్థ (ఎక్స్) చేస్తున్నపనిని ఈ కార్పొరేషన్ చేపట్టుకుంటుంది.

ఎక్స్ ఎగుమతి అపాయాల బీమా, ఎగుమతి పెట్టుబడికి సంబంధించిన హామీలనిచ్చే ఏర్పాటుచేసింది. దానికి శ్రీ మనూభాయ్ షా ప్రారంభోత్సవం చేశారు.

కొత్త కార్పొరేషన్ ఎగుమతి బీమాలు, హామీలు యిచ్చేటానికి ఉద్దేశించబడలేదు. పెట్టుబడికి ఋణం యిచ్చే సదుపాయం కలుగుతుంది. ఎగుమతి ప్రమాదాల్లో ఎగుమతిదారులు [illegible] భారత్‌లో బ్యాంకుల నుండి ఋణం పుచ్చుకోవచ్చును, అదేగాక కొత్త కార్పొరేషన్ ఎగుమతి వస్తువుల ఉత్పత్తిదార్లకు అవసరమైనదానిలో 80 శాతానికి హామీ యిస్తుంది. [illegible] ఈ సొమ్మును ఋణంగా యిస్తారు. కార్పొరేషన్ విదేశీ బ్యాంకుల సహకారంతో [illegible] ధరలు, ప్రపంచధరల మధ్య విపరీతమైన వ్యత్యాసాలులేకుండా ఎగుమతిదారులకు రక్షణ యిచ్చే పథకాన్ని రూపొందించటానికి ప్రయత్నిస్తున్నది.

దేశంలోని పెట్టుబడికన్నా తక్కువ వడ్డీ రేట్లతో విదేశాలనుండి ఎగుమతి పెట్టుబడి లభించే అవకాశాన్ని పరిశీలించటానికి కార్పొరేషన్ చిన్న సంఘాన్ని నియమిస్తున్నదని శ్రీ షా చెప్పారు.

ఎగుమతుల ద్వారా సంపాదించే విదేశీ ద్రవ్యాన్ని ఉత్పత్తిని మరికొంత పెంచటానికి ఉపయోగించే పథకాన్ని ప్రభుత్వం రూపొందించిందని ఆయన చెప్పారు.

ప్రపంచ వ్యాపారంలో ప్రజలకు శిక్షణ యిచ్చే నిమిత్తం విదేశీ వ్యాపార అకాడమీని నెలకొల్పటానికి, ఇటీవల వ్యాపారమండలి [illegible] యిందుకున్నదని ఆయన తెల్పారు. విదేశీ వ్యాపారవిభాగాలను నెలకొల్ప వలసిందిగా ఆయన వాణిజ్య కళాశాలలను కోరారు.

ఎక్స్ అధ్యక్షుడు శ్రీ రామనాథ్ పోదార్ అధ్యక్షత వహించారు. మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ ఎస్. పి. చబ్లానీ ప్రముఖ బ్యాంకు ఉద్యోగులు, పారిశ్రామిక వేత్తలు, ఆర్థిక వేత్తలు ఎగుమతి పెట్టుబడి బీమాకు సంబంధించిన వివిధాంశాలను గూర్చి చర్చించారు.

ట్రస్టు పాలకవర్గంలో కార్మిక ప్రతినిధులు

టి. టి. కె. హామీ: బిల్లుకు రాజ్యసభ ఆమోదం

[illegible], డిసెంబరు 12: [illegible] ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి [illegible] ఒక ముఖ్యభాగంగా [illegible] మన్నారు.

"1964 నుంచి ప్రభుత్వం [illegible]"

"ఈ ట్రస్టు [illegible] నా విశ్వాసం. యూనిట్లు చాలా లాభాలున్నాయని చెప్పారు. పెట్టుబడులకు ఇతోధికంగా నిధులు లభించగలవు. రు. 100 వంటి చిన్న మొత్తాలు పెట్టుబడిపెట్టడానికి కూడ అవకాశాలున్నాయి. కార్మిక సంఘాలుకూడా నెలకట్టు బాగా శ్రద్ధ వహించాలి. నికర ఆదాయాలు గల వారి ప్రతినిధులను, కార్మికసంఘాల ప్రతినిధులను, మున్ముందు పాలకవర్గ సభ్యులుగా చేర్చుకోవడం జరుగుతుంది. బహుశః ఒక ప్రభుత్వోద్యోగి కేడ డైరక్టరుగాకూడా చేర్చుకోవచ్చు. ఎందుకంటే ఈ వర్గాలకు చెందినవారే ఎక్కువగా ఇందులో పెట్టుబడులు పెట్టుతారు. ఈ పెట్టుబడికి ఒక పరిమితి అంటూ పెట్టదలచలేదు. ఎందుకంటే ఇది స్పెక్యులేటర్లకు, ధనికులకు లాభకరమయినట్టిదికాదు. వారికి డబ్బు ఎప్పుడూ చేతులు మారుతూ ఉండాలని ఉంటుంది. ఒకవేళ భారీమొత్తాలు పెట్టుబడులు పెట్టినా మంచిదే. ఆవిధంగా ద్రవ్యోల్బణాన్ని అరికట్టవచ్చు."

"ప్రయివేటురంగం కొన్ని విషయాలలో సరిగా పనిచేయడంలేదు. ఉత్పత్తి పెరగడంలేదు. ఇది అందరికీ ఆందోళన కలిగిస్తున్నది. ప్రజల ఆధిపత్యం అంటూ ఒకటి ఉన్నదన్న భావాన్ని కలిగించడం దీని అసలు ఉద్దేశం. వీలయినంతవరకు దీనిని బాగా విస్తరింపజేయడమే సోషలిజం అనే పదానికి అర్థమని నా అభిప్రాయం. పారిశ్రామికవేత్తల సామ్రాజ్యాన్ని సృష్టించాలని కాదు నా ఉద్దేశ్యం; నిర్వాహకవర్గం అనే దానిని బాగా పెంచాలనే. కనుక అవసరాన్ని బట్టి ప్రయివేటురంగానికి అప్పు లివ్వడంలో అభ్యంతరం దేనికి?"

"నిర్ణీత రేట్లకు వాటాలను స్టేట్‌బ్యాంకు లేక కొన్ని ఇతర సంస్థలు అమ్ముతాయి. ఈ ట్రస్టు వాటాలు కాలం గడిచినకొద్దీ విలువను పెంచుకుంటాయి. డివిడెండ్లు పెరుగుతాయి" అని వివరించారు.

ఈబిల్లును లోకసభ ఇదివరకే ఆమోదించింది.

మంత్రుల పర్యటన కార్యక్రమాలు

హైదరాబాద్, డిసెంబర్ 13: సమాచార న్యాయశాఖల మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు డిసెంబరు 15 వ తేదీన హైదరాబాదునుండి వరంగల్‌కు బయలుదేరుతారు. మర్నాడు మహదేవపురం, కాళేశ్వరంలకు వెళ్తారు. 17వ తేదీన ముత్తారంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవానికి అధ్యక్షత వహిస్తారు. 18 వ తేదీన తాడిచెర్ల, పెద్దతూండ్ల, మల్లారం, మహదేవపురం లను సందర్శిస్తారు. మహదేవపురంలో డిసెంబరు 19 నుండి 21 వరకు స్థానికంగా జరిగే కార్యక్రమాలకు హాజరవుతారు. తరువాత హుజూరాబాదు వెళ్లి అక్కడనుండి డిసెంబరు 22 వ తేదీన జిల్లాపైలు భవనాన్ని తనిఖీచేసేందుకు ఆసిఫాబాదు వెళ్తారు, మర్నాడు బెల్లంపల్లి, మంచిర్యాల, ఆదిలాబాదులకు వెళ్తారు. 24 వ తేదీన కుంతల జలపాతాన్ని సందర్శించి ఆదేరోజు రాత్రి రాజధానికి చేరుకుంటారు.

పరిశ్రమల శాఖామంత్రి డాక్టర్ యం. యన్. లక్ష్మీనరసయ్య డిసెంబరు 15 వ తేదీన హైదరాబాదునుండి న్యూఢిల్లీకి బయలుదేరుతారు. అక్కడ డిసెంబరు 16 నుండి 18 వరకు సహకార సూత్రములపై జరిగే గోష్ఠిలో పాల్గొని 19 వ హైదరాబాదుకు తిరిగివస్తారు.

భవనాలు, కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్ డిసెంబరు 18 వ హైదరాబాదునుండి నిజాంసాగర్‌కు బయలుదేరుతారు. అక్కడ పల్లె జుక్కల్ రోడ్డును తనిఖీచేసే నిమిత్తం ఆదేరోజు అక్కడ పల్లికి వెళ్తారు. ఆ రోజు సాయంత్రం కౌలాస్‌లో పాఠశాలభవనాన్ని ప్రారంభిస్తారు. మర్నాడు పిట్లం-రాంపూర్ రోడ్డును, రాంపూర్-వాజిద్‌నగర్‌రోడ్డును తనిఖీ చేస్తారు. డిసెంబరు 20 వ తేదీన దుర్కి-బీర్కూర్‌రోడ్డును తనిఖీచేసేందుకై బీర్కూర్ వెళ్తారు. 21 వ తేదీన బీర్కూర్-పొత్తంగల్‌రోడ్డు పనులను తనిఖీచేస్తారు. 22 వ తేదీన రాజధానికి తిరిగివస్తారు.

హైదరాబాద్, డిసెంబర్ 13: నంద్యాల డివిజను మోటారు, లారీ సర్వీసుల సంఘాన్ని భారతకార్మిక సంఘాల [illegible] చేర్చారు. దీని అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా శ్రీయుతులు జి. రామిరెడ్డి, శ్రీ బి. పి. సుబ్బారాయుడుగారలు వ్యవహరిస్తున్నారు.

కైరోలో చౌ ఎన్ లైకు ఎదురు దెబ్బ తథ్యం

ఆఫ్రికన్ ప్రాంతాలలో కూడా చౌకు ప్రతికూలస్థితి: గార్డియన్ పత్రిక వ్యాఖ్య

లండన్, డిసెంబర్ 14:

చైనా ప్రధాని శ్రీ చౌ ఎన్ లై ఈజిప్టులో ఆశించిన లక్ష్యాలు అంతగా నెరవేరకపోవచ్చునని "మాంచెస్టర్ గార్డియన్" కైరో విలేఖరి తెల్పుతున్నారు.

సామ్రాజ్యవాద వ్యతిరేక పేరుతో యుద్ధ ప్రయోగము చేసిన సాహసమేమీ చౌకు లేదంటూ, ఆయన అమిన సందర్భంలో ముందుగా వ్యాఖ్య చేసిన ఒక పెద్ద పత్రిక భారత్ పై చైనా దురాక్రమణను ఖండించి చైనా పర్యటన ప్రవంచానికి దిగ్భ్రాంతి కలిగించిందన్నదని విలేఖరి వార్త పంపారు.

ఆఫ్రికాలో చైనా ప్రాబల్యాన్ని పెంచుకొని చేసే ఉద్దేశంతో చౌ యిక్కడకు రావడం పట్ల రాజకీయవర్గాలు ఆసక్తి చూపుతున్న ఆ అభిప్రాయాలు తెల్పడం, కైరో అభిప్రాయాలు తెలుసుకోవడం తప్పితే చౌ సాధించేదేదీ వుండబోదని కైరోలోనే అనుకొంటున్నారు.

శ్రీ చౌ అస్వాన్ ఆనకట్ట నిర్మాణాన్ని తిలకిస్తారు. అక్కడ 1800 మంది రష్యనులు పని చేస్తున్నారు.

అణ్వాస్త్ర పాటవపరీక్ష నిషేధ పరిమిత ఒప్పందం, భారత్-చైనా సరిహద్దు వివాదం కూడా చౌ-నాసర్ చర్చలలో ప్రస్తావనకు రావచ్చు. వీటిపై ఉభయులూ విరుద్ధ వైఖరి కలిగివున్నారు.

కైరోలో తన ఆశయాలు అంతగా ఫలించబోవని చౌకు ముందే తెలుసునని, అందుకు ఆయన సిద్ధపడి వున్నారని తెలుస్తున్నది. అయితే ఇతర ప్రాంతాలలో పర్యటనవల్ల ఏమైనా లాభముంటుందేమోనని చౌ కలలు కంటున్నాడు. కనీసం మాట సహాయమైనా, లేదా అనుకూల ప్రసంగమైనా లభిస్తుందేమోనని ఆయన ఆశిస్తున్నారట. సోమాలియా సేనలు చైనా సహాయం కొంత పొందివున్నవి. మాస్కో ఒప్పందంపై అవి యింతవరకు సంతకాలు చెయ్యలేదు కూడా.

అల్జీరియాలో కూడా చౌ ఆశయాలు నెరవేరకుండా నాసర్ గట్టి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తున్నది. ఇదివరకు అక్కడ కొంత ప్రాబల్యం లభించే సూచనలు కానవచ్చినవి. నిన్న శ్రీ నాసర్ ఆకస్మికంగా అల్జీర్సు వెళ్ళారు. అక్కడ బెన్‌బెల్లాను కలుసుకొని చైనా విధానాలవల్ల ప్రమాదం ఆయనకు వచ్చుచెప్పబోతున్నారని కూడా అనుకొంటున్నారు. శ్రీ నాసర్ నేడే కైరోకు తిరిగి వెడతారు. చౌ చేరేసమయంలో నాసర్ కైరోలో వుండవచ్చు.

అనేదే సందేహమని అంటున్నారు.

రెండు రాజ్యాలమధ్య మధ్యవర్తిత్వం వహించేదానికి తాము అంగీకరించడం, రెండవ బాండుంగ్ మహాసభ నిర్వహణకు ఉత్సాహపడటంకాదని ఇండోనేసియా ఇంతకుముందే నిరూపించడం గమనార్హమంటున్నారు.

కరాచీలో కట్టుదిట్టాలు

కరాచీ, డిసెంబర్ 14: చైనా ప్రధాని శ్రీ చౌ ఎన్ లై కైరో వెడుతూ నేటి ఉదయం యిక్కడ గంటన్నరసేపు ఆగినప్పుడు భద్రత బందోబస్తు చాలా చాలా హెచ్చుగా జరిగింది.

చౌ విమానాశ్రయంలో వున్నంతసేపూ ఆ భవనం ఖాళీచేసి ఉంచారని విలేఖరులను హెచ్చరించినట్లు తెలుస్తున్నది.

పాక్ విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ అజాద్ అహమ్మద్, కరాచీలోని చైనా రాయబారి విమానాశ్రయంలో చౌకు స్వాగతమిచ్చారు. తర్వాత చౌ మూడు గంటలకు చౌ విమానము యిక్కడకు చేరింది. అనంతరం చౌ రాయబారితోనూ, ఇతర అధికారులతోను ముచ్చటించారు.

బడాదార్లింకలో చోరీ

నిద్రిస్తున్న శ్రీ మెడలో బంగారు గొలుసులు లాక్కొనిపోయిన వైనం

(స్వకీయ విలేఖరి)

అంబాజీపేట: డిసెంబర్ 14: అమలాపురం తాలూకా బడాదార్లంక గ్రామంలో ఈ నెల 10 వ తేదీన ఒక ఇంట్లో దొంగలుపడి నిద్రిస్తున్న స్త్రీ మెడలో బంగారు గొలుసులు తెంపుకుపోయారు. ఇందులో ఒక గొలుసు 20 కాసులదని, మరొకటి 6 కాసులదని, వీటితోపాటు కొన్ని బట్టలుకూడా దొంగిలించుకు పోయారని తెలిసింది.

దొంగలు తలుపుకు రంధ్రాలు తొలచి గడియతీసి లోపల ప్రవేశించారు. గొలుసులు కాజేస్తున్న సమయంలో ఆమె అరవకుండా గొంతు నొక్కారని, పెనుగులాటలో ఆమె రవిక చినిగిందనికూడా తెలియవచ్చింది.

ఈ చోరీకేసు గురించి డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు శ్రీ రమణరావు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్, సబ్‌ఇన్‌స్పెక్టర్ దర్యాప్తు చేస్తున్నారు.

బాండుంగ్ మహాసభ

నాసర్‌ను ఒప్పించేందుకు చౌ కృషి: కైరోకు రాక

కైరో, డిసెంబర్ 14: చైనా ప్రధాని శ్రీ చౌ-ఎన్-లై నేడిక్కడికి రాగానే విమానాశ్రయంలో ఒక ప్రకటన చేస్తూ ఆఫ్రికా ఖండంలో తన ప్రథమపర్యటన సందర్భంలో స్వతంత్ర ఆఫ్రికా రాజ్యాలకు, వాటి ప్రజలకు ఆఫ్రికాలో ఉద్యమాలు సాగిస్తున్న ప్రజలందరికీ జోహార్లు అర్పించగలనన్నారు.

ఆసియా, ఆఫ్రికా ప్రజలు ఎల్లప్పుడూ ఒకరి నొకరు బలపరచుకొంటూ వున్నారని, వీరు ఇకముందుకూడా ఐక్యంగా పురోగమించి జాతీయ స్వాతంత్ర్య రక్షణలో, ప్రపంచశాంతి రక్షణలో క్రొత్త విజయాలు సాధించగలరని తాము దృఢంగా విశ్వసిస్తున్నామన్నారు.

ఆఫ్రికారాజ్యాలలో రెండువారాలపాటు పర్యటించేందుకై శ్రీ చౌ ఎన్ లై ఆయన పరివారం విమానాశ్రయంలోనికి రాగా 21 సార్లు ఫిరంగులు పేల్చారు. ఇది గొప్ప గౌరవంగా యెంచుతారు. 1957లో శ్రీ వొరొషిలోవ్ వచ్చినప్పుడు కూడా ఇట్టి గౌరవమివ్వబడింది. ఈ గౌరవం పొందిన ప్రధానులు యిద్దరే.

చైనా విదేశాంగమంత్రి శ్రీ చెన్ యీ ఇంతకుముందే కైరోలో చేరుకొన్నారు. సంయుక్త అరబ్‌రిపబ్లిక్‌లో చౌ వారం రోజులు వుంటారు.

ఆదివారం సాయంత్రంనుంచి చౌ-నాసర్ సంభాషణలు ప్రారంభమౌతాయి.

విమానాశ్రయంలో చౌకు సంయుక్త అరబ్‌రిపబ్లిక్ ప్రధాని శ్రీ అలీసబ్రీ, అధ్యక్ష సమితి సభ్యులు, మంత్రులు, భారత రాయబారి శ్రీ అజీమ్ హుస్సేన్‌తో సహా దౌత్య ప్రతినిధులు స్వాగతం చెప్పారు.

చౌ ఆరోగ్యం అంత బాగుండలేదు. ఎండలు ... దగ్గు, ఇబ్బందులు వచ్చారు.

చైనా-భారత సరిహద్దు వివాదం ... రెండో బాండుంగ్ మహాసభ ... ఇంకొకటి జరపాలనే ... సంయుక్త అరబ్‌రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్ మెట్టుదిగి ... అయితే చౌ ఈజిప్టుకు చాలా సున్నితమైన వున్న పరిస్థితిగురించి ఆలోచించాల్సివుందని దౌత్యవర్గాలలో అనుకొంటున్నారు.

కైరోను, ఆఫ్రికారాజ్యాలు సహా ... కొలంబో, న్యూఢిల్లీ ... సభ ... సంఘటనలు ... ఇండోనేషియా యిక్కడ ... బాండుంగ్‌వంటి మహాసభ, అటువంటిదే రెండవ మహాసభ - రెండూ జరిపించేందుకు నాసర్ అంగీకరించేటట్లు చౌ చెయ్యకలుగుతారా

ఇటీవల ఎగ్మూర్‌లోని మ్యూజియం సెంటినరీహాల్లో జపాన్‌పద్ధతి పుష్పాలంకరణ (ఇకెనోబా) ప్రదర్శనము జరిగింది. ఇకెనోబా పాఠశాల పుష్పాలంకరణ ప్రొఫెసర్ కుమారి సిమీఒకుయామా పుష్పాలంకరణ పద్ధతులను విశదముచేస్తున్నారు.

బొంబాయిలో పదహారు బట్టల మిల్లుల మూసివేత

పోలీసు కాల్పులను నిరసిస్తూ కార్మికుల సమ్మె

బొంబాయి, డిశంబరు 14: కార్మికులు సమ్మె కొనసాగించిన ఫలితంగా బొంబాయిలో నేడు కూడా 16 బట్టలమిల్లులు మూసివేయబడి ఉన్నాయి. 1962 సంవత్సరపు బోనస్‌ను అందరికీ సమానంగా పంచాలని కోరుతూ నిన్నరాత్రి ఒక బట్టలమిల్లు ఆవరణలో కార్మికులు బైఠాయింపు సమ్మె జరిపారు. వారిపై పోలీసులు కాల్పులు జరిపారు. ఈ ఉదంతాన్ని నిరసిస్తూ నేడు కార్మికులు సమ్మెచేశారు.

నిన్నరాత్రి పోలీసుకాల్పుల్లో ఒక మిల్లు కార్మికుడు కడుపులో తీవ్రంగా గాయపడ్డాడు. స్పృహలేని స్థితిలో అతనినిఆస్పత్రికిచేర్చారు. ప్రమాదందాటిందని ఇంకా చెప్పలేకపోయినా, అతని పరిస్థితి మెరుగవుతున్నట్టు తెలుస్తున్నది.

ఈ సంఘటనపట్ల మహారాష్ట్ర అంతరంగిక వ్యవహారాలమంత్రి శ్రీ డి. ఎస్. దేశాయ్ విచారాన్ని ప్రకటించారు.

సమ్మెకట్టిన కార్మికప్రతినిధివర్గం, మిల్లు యజమానులసంఘం తాలూకు ప్రతినిధివర్గం కార్మికమంత్రి శ్రీ నరేంద్ర టిడ్కేని కలుసుకున్నారు. సోమవారంనాడు కనీసం 14మిల్లులు యథాప్రకారం పనిచేయగలవని కార్మికమంత్రి ఆశిస్తున్నారు. లాకౌటును ప్రకటించిన మిగతా రెండుమిల్లులను తెరిపించటానికి కూడా ప్రయత్నిస్తామని మిల్లుయజమానుల సంఘం వారు హామీ యిచ్చారు, అని మంత్రి పత్రికా ప్రతినిధులకు చెప్పారు.

కార్మికుల కోర్కెవిషయమై జోసఫ్‌సంఘం సిఫార్సులు వచ్చేంతవరకు ఆగవలసిందిగా సంఘం యిచ్చామని ఆయన తెల్పారు.

ప్రారంభంలో వేలాదిమంది కార్మికులు బొంబాయివీధుల్లో ఊరేగింపు జరిపారు: మిల్లుయజమానుల ఆఫీసులు, ఇళ్లవద్ద ప్రదర్శనలు చేశారు.

'విద్య'కు సమష్టి జాబితాలు

ఇంగ్లీషు ప్రమాణం వృద్ధి ఆవశ్యకతపై వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 13: జాతీయ సమైక్యత, విద్యావ్యాప్తి ఆవశ్యకత, దృష్ట్యా 'విద్య'ను సమష్టి జాబితాలో చేర్చేందుకు ఆమోదించవలసిందిగా రాష్ట్రాలను గట్టిగా కోరుతామని కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎన్. సి. చాగ్లా నేడు లోక్ సభలో వెల్లడించారు. దేశంలో ఆంగ్ల విద్యకుపట్టిన 'దుర్గతి'కి విచారిస్తూ ఇంగ్లీషుబోధనా ప్రమాణాన్ని మెరుగుపరచాల్సి వుందన్నారు. నాలుగేండ్లపాటు ప్రాథమికవిద్య ముగించిన పిల్లలకు మూడుభాషలు అనగా ఇంగ్లీషు, హిందీ, ప్రాంతీయభాష, బోధించవచ్చునని నిపుణులే అంగీకరించారని కనక త్వరలో అవద్ధతిని ప్రారంభించదగునని తమ అభిప్రాయంగా చెప్పారు.

దేశంలో అన్ని పాఠశాలల్లో ఇంగ్లీషుబోధన ఒకేవిధంగా వుండాలన్న సూచనపై శ్రీ జస్వంతసింగ్ చర్చ ప్రారంభించారు. దానికి సమాధానమిస్తూ శ్రీ చాగ్లా విద్యావిధానంలో ఏ ఒక్క పొరపాటు జరిగినా, చాలా విపరీత పరిణామాలు సంభవించి ఒకతరం వారంతా బాధపడవలసి వస్తుందని, ప్రస్తుతం కొన్నిరాష్ట్రాల్లో అదే జరుగుతోందని సూచించారు. పాఠశాలల్లో ఇంగ్లీషుస్థాయి పడిపోయి విశ్వవిద్యాలయాలలో చేరే విద్యార్థులు ఇంగ్లీషులో లెక్చర్లను అర్థంచేసుకోలేక పోతున్నారని చెప్పారు, బొగావ యుస్సు వచ్చాక ఎ. బి. సి. డి.' లు నేర్పడం పిల్లలపై చాలాపెద్ద జరువు మోపడమేనని హెచ్చరించారు. ఢిల్లీలో అఖిల భారత స్థాయిలో జరిగే విద్యావిషయక సమావేశాలకు హాజరయ్యే ముఖ్యమంత్రులు, విద్యామంత్రులు ఒకేపద్ధతి ఇంగ్లీషువిద్య అమలులో వుండాలని అంగీకరించడం, ఆ సభ పూర్తయ్యాక తీర్మానం మరచిపోవడం జరుగుతోందన్నారు.

"భారత రక్షణ నిబంధనలు వర్తింపజేయండి", అని శ్రీ ఎస్. ఎం. బెనర్జీ సంబోధించారు. శ్రీ చాగ్లా "రష్ట్రా విద్యామంత్రులపైనా? సరే; అ సలహా దేశీయాంగమంత్రికి చెప్తాను" అన్నారు.

పోలీసు సప్తాహం సమాప్తి

హైదరాబాద్, డిసెంబర్ 15: ఆంధ్రప్రదేశ్ ఆరవ పోలీసు సప్తాహం ముఖ్యమంత్రి అధ్యక్షత క్రింద నిన్న ముగిసింది. ఇటీవల ఢిల్లీలో ప్రతిభను ప్రదర్శించినందుకు ముఖ్యమంత్రి పోలీసులను అభినందించారు.

ప్రారంభములో పోలీసు ఇన్‌స్పెక్టరు జనరలు శ్రీ ఎ. కె. కె. నంబియార్ అతిథులకు స్వాగతము చెప్పారు.

కేంద్రమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం, మంత్రులు పి. వి. జి. రాజు, ఎ. బలరామిరెడ్డి, లక్ష్మీనరసయ్య, యం. ఆర్. అప్పారావు గోషామహల్ పోలీసు స్టేడియంలో జరిగిన ఉత్సవానికి హాజరయ్యారు.

ఆయూబ్ ఖాన్ సింహళయాత్ర విఫలం

బాండుంగ్‌మహాసభకు సిరిమావోను ఒప్పించలేకపోయినట్లు వెల్లడి

కొలంబో, డిసెంబరు 14:

త్వరలో బాండుంగ్ సమావేశంలాంటిది ఏర్పాటుచెయ్యటం అవసరమని పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ ఆయూబ్ ఖాన్, సింహళప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకేను ఒప్పించలేకపోయారనీ, వారు ఉభయులు జారీచేయనున్న సమష్టిప్రకటన ఈ విషయాన్ని సూచించగలదనీ తెలుస్తోంది.

నాయకు లిరువురు రెండురోజులపాటు సమాలోచనలు జరిపిన అనంతరం నేటి మధ్యాహ్నము సమష్టి ప్రకటనమీద సంతకాలు చేశారు. శ్రీ ఆయూబ్ రేపు మధ్యాహ్నం పాకిస్తానీ నౌకలో కరాచీకి బయలుదేరి వెళ్లిన తరువాత ఈ ప్రకటనను విడుదలచేయటం జరుగుతుంది.

ఈ ప్రాంతంలో ఉద్రిక్తతను తగ్గించాలనీ, అన్ని వివాదాలను శాంతియుత పద్ధతుల ద్వారా పరిష్కరించుకోవాలనీ పాకిస్తానీ అధ్యక్షుడు, సింహళ ప్రధాని అంగీకరించినట్లు తెలుస్తోంది.

బాండుంగ్ సమావేశంలాంటిది ఏర్పాటు చేసే విషయమై శ్రీ ఆయూబ్, శ్రీమతి బండారనాయకే మద్దతుకోరారు. సింహళ ప్రధాని ఈ ప్రతిపాదనను వ్యతిరేకించక పోయినా, సమయాన్ని, చర్చించవలసిన సమస్యలను దృష్టిలో ఉంచుకుని అట్టి సమావేశం ఏర్పాటుచేసే విషయం పరిశీలించవలసి ఉంటుందన్నారని తెలిసింది.

తమ ఉభయదేశాలమధ్య వర్తక, వాణిజ్యాలను అభివృద్ధిపరచుకునే విషయాన్నికూడా వారు చర్చించారు.

సింహళ, పాకిస్తాన్‌దేశాలు పరస్పరం సాంస్కృతిక, సుహృద్భావ పర్యటన బృందాలను పంపుకోవాలని ఉభయులు అంగీకరించినట్లు తెలిసింది.

బౌద్ధ చరిత్ర, సంస్కృతులలో పరిశోధన జరిపే నిమిత్తం తక్షశిలలోనూ, స్వత్‌లోనూ ఇద్దరు ప్రముఖ విద్వాంసులకు ఉపకార వేతనాలు ఇవ్వగలమని అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్ సూచించారని అభిజ్ఞవర్గాలవారు పేర్కొన్నారు.

సింహళంలో ఏడురోజులపాటు అధికార హోదాలో పర్యటించిన అనంతరం శ్రీ ఆయూబ్ రేపు కరాచీకి బయలుదేరి వెళ్లేముందు పత్రికావిలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తారు.

పాక్ విదేశాంగమంత్రి శ్రీ జడ్. ఎ. భుట్టో కొలంబోలో మరొకరోజు ఉంటారు.

పాకిస్తాన్ — సింహళదేశాల మంతనాలలో సింహళ ప్రతినిధివర్గం సభ్యుడుగా హాల్గొన్న సింహళ రక్షణ, విదేశీవ్యవహారాలశాఖల పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ ఫిలిక్స్ ఆర్. డియస్ బండారనాయకే జనవరి మొదట్లో పాకిస్తాన్ సందర్శిస్తారు.

చర్చలు నిర్ణీతకాలానికి ముందుగానే సమాప్తంకావడాన్నిబట్టి, సమిష్టిప్రణాళికను రూపొందించటం మినహా ఉభయదేశాల ప్రతినిధివర్గాలకు సమాలోచనలు జరపడానికి అట్టే వ్యవధి లేకపోయిందని ఇక్కడ వ్యాఖ్యానిస్తున్నారు.

సింహళంలో ఆయూబ్ ప్రసంగాలు

కమ్యూనిస్టుపార్టీ పత్రిక విమర్శ

కొలంబో, డిశం 14: పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ ఆయూబ్‌ఖాన్ సింహళంలో చేసిన ప్రసంగాలను-ముఖ్యంగా సింహళ పార్లమెంటులో ప్రసంగాన్ని విమర్శిస్తూ సింహళ కమ్యూనిస్టుపార్టీ పత్రిక "ఫార్వర్డ్" ఒక వ్యాసాన్ని ప్రకటించింది. శ్రీ ఆయూబ్ ప్రసంగాలపై విమర్శకు ఇదే మొదలు.

భారతదేశం సైనిక పాటవాన్ని గురించి శ్రీ ఆయూబ్ చేసిన విమర్శకు ప్రత్యుత్తరంగా ఈ పత్రిక ఇట్లా వ్రాసింది. "భారతదేశం సైనికశక్తి అధికం అవుతూ వుండటంపట్ల అందుకు పాశ్చాత్యరాజ్యాలు తోడ్పాటుపట్ల శ్రీ ఆయూబ్‌ఖాన్ చాలా ఆందోళనపడుతున్నట్లు కన్పిస్తున్నారు. ఈ బలం పెరగడం సింహళానికి ప్రమాదం అనిగూడా అంటున్నారు. అట్టిబాధనే సింహళ ప్రజలుగూడ పడుతున్నారు. అయితే పాకిస్తాన్ సైనిక పాటవం అభివృద్ధివల్లగూడా సింహళానికి అటువంటి భయమే వుంది. పైగా పాకిస్తాన్ యొక్క ఈ బలం భారతదేశం బలంకన్నా ఎంతో ఎక్కువ. ఈ బలాన్నిగూడా పాశ్చాత్య రాజ్యాలే సమకూర్చిపెడుతున్నాయి. వీటి అన్నింటికితోడు పాకిస్తాన్ సామ్రాజ్యవాది సైనికముఠాలలో చేరింది. అందువల్ల పాకిస్తాన్‌చేసే ఈ హెచ్చరికలను సింహళీయులు నమ్మడం కష్టం."

సింహళంలోని పాకిస్తానీలు

కొలంబో, డిసెంబర్ 13: సింహళంలో వున్న పాకిస్తానీలను పాకిస్తాన్‌కు రప్పించుకునేపద్ధతిలో వారికి సంబంధించిన సమస్యలను పరిష్కారం చేసుకోవాలన్న ఆలోచనకు పాక్ అధ్యక్షుడు శ్రీ ఆయూబ్‌ఖాన్ వచ్చినట్లు తెలుస్తున్నది. సింహళ పాకిస్తానీల సమస్యను ఇట్లా పరిష్కరించుకోవచ్చునని ఆయన సింహళ ప్రభుత్వానికి తెలియజేస్తారని ఇక్కడి పత్రికలు వ్రాస్తున్నాయి.

సింహళంతో పాకిస్తాన్‌కు వున్న సమస్యలన్నింటిని పరిష్కరించుకోవాలన్న ఆత్రుతను పాక్ అధికారులు ప్రకటిస్తున్నట్లు గూడా ఈ పత్రికలు తెలియజేస్తున్నాయి

సింహళంలో పాకిస్తానీ లైనవారు 35 వేలమంది వున్నారని కొందరు, 4 వేలు మాత్రమే వున్నారని కొందరు అంటున్నారు.

బ్రిగేడియరు స్థాయిలో చర్చలకు అస్సాంసూచన

తూర్పుపాకిస్తాన్ తిరస్కృతి: సరిహద్దుల్లో 6 రోజులుగా కాల్పులు

షిల్లాంగ్, డిశంబరు 14: సంయుక్త ఖాసి జైంతియా కొండలజిల్లా, తూర్పుపాకిస్తాన్ సరిహద్దునగల లోబచెర్రా సమీపంలో పాకిస్తానీ కాల్పులు నేడు ఆరవరోజునగూడా జరిగాయి. కరీంగంజ్ సరిహద్దున లాతీ తిల్లా దుమాబారీ ప్రాంతంలో గత అయిదురోజులుగా యీ కాల్పులు జరుగుతునే వున్నాయి. గొప్ప నిగ్రహాన్ని ప్రదర్శిస్తున్న భారత గస్తీదళం వారు యిక విధిలేక ఆత్మరక్షణకోసం ఎదురు కాల్పులు జరుపవలసివస్తున్నదని రాష్ట్రప్రభుత్వానికి అందిన అధికారవార్తలనుబట్టి తెలుస్తున్నది.

కాల్పులవిరమణపై చర్చలకుగాను, రేపు సుతార్‌కండీవద్ద ప్రాంతీయ సేనానిస్థాయిలో మంతనాలు జరుపటానికి పాకిస్తానీలు అంగీకరించినట్లు తెలుస్తున్నది.

ఈకాల్పులు ప్రారంభమైన తరువాత, ప్రభుత్వాలు, ఉభయపక్షాలకు చెందిన ప్రాంతీయ సేనానులు అనేకసార్లు అధిక్షేపణ తెలుపుకోవటం జరిగింది.

సరిహద్దు పరిస్థితిని చర్చించేందుకు బ్రిగేడియర్ స్థాయిలో సమావేశం జరగాలని అస్సాంప్రభుత్వం, తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వాన్ని గట్టిగా కోరుతున్నట్లు తెలుస్తున్నది. అయితే తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వం యీ ప్రతిపాదనకు అంగీకరించినట్లు లేదు.

ఈ కాల్పులమూలంగా భారతీయులలో కొత్తగా సంభవించిన నష్టమేమీ లేదు.

ప్రాంతీయసేనానుల స్థాయిలో రేపు జరుగనున్న యీ సమావేశం, డిశంబర్ 19 న ఢాకాలో ఏర్పాటైన సర్వేయర్ జనరల్ స్థాయి సమావేశానికి దోహదం కలిగించగలదని ఆశిస్తున్నారు. సర్వేయర్ జనరల్ స్థాయి సమావేశం, వివాదగ్రస్తమైన లాతీతిల్లా, దుమాబారీ ప్రాంతంలో సరిహద్దు నిర్ణయాన్నిగురించి చర్చిస్తుంది.

నుదురుపాడు జంటఖూనీ కేసులో ముద్దాయిల విడుదల

—అడిషనల్ సెషన్సుజడ్జి తీర్పు

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, డిసెంబరు 13: నుదురుపాడు జంట ఖూనీకేసులో సత్తెనపల్లి తాలూకా నుదురుపాడు కరణం తిరుపతిరావును, మరో నలుగురు ముద్దాయిలను నిర్దోషులుగా పేర్కొంటూ గుంటూరు అడిషనల్ సెషన్సుజడ్జి బదురుద్దీన్ సిద్దికీ ఈనెల 10 వ తేదీన తీర్పు ఇచ్చారు.

ఈ కేసును క్రైంబ్రాంచి సి. ఐ. డి (హైదరాబాదు) వారు దాఖలుచేశారు స్థానిక పోలీసుల దర్యాప్తు అనంతరం సి. ఐ. డి వారిదర్యాప్తు జరిగింది. కుక్కలను తెప్పించికూడా ఆధారాలు తీయించారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం మొదటిముద్దాయి నుదురుపాడుకరణం, ... అంజమ్మ అనే 18 ఏళ్ల బాలికను, కె. అమరలింగాచారి అనే డాక్టరును 17-7-63 తేదీరాత్రి నుదురుపాడుపొలంలో హత్యచేయించాడని. ... చెందిన ఆ బాలిక, ఇంకొకకులానికి చెందిన డాక్టర్‌తో అక్రమసంబంధం పెట్టుకున్నందున, కులగౌరవానికి కళంకం ... వారిద్దరినీ ... హత్యచేయించాడని ఆరోపణ. శవాలు 18-7-63 ఉదయం నుదురుపాడు ... రైలుమార్గం మీద పడిఉండగా కన్పించాయి.

ముద్దాయిల తరఫున ప్రముఖ న్యాయవాదులు ... చారి, ... ప్రభృతులు వాదించారు. ప్రాసిక్యూషన్‌కేసు గుంటూరు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొడాలి ... నడిపారు.

విమానాశ్రయం రోడ్డు అభివృద్ధి

హైదరాబాద్, డిసెంబర్ 15: బేగంపేట విమానాశ్రయానికి వెళ్లేరోడ్డు అభివృద్ధికి గాను ప్రభుత్వము కొత్త అంచనాలు రు 1,68,720 లు మంజూరు చేశారు.

హైదరాబాద్ డిసెంబర్ 14: ...

కేంద్ర ఉక్కు, భారీ ఇంజనీరింగ్‌శాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం రాజభవన్‌లో ... పగి మరల సాయంత్రము వెళ్ళిపోయారు.

హత్యా, డబ్బు దోపిడి

రావివారిపాలెంలో సంఘటన

(స్వకీయ విలేఖరి)

ఒంగోలు, డిసెంబరు 13: ఈ తాలూకాకు చెందిన రావివారి పాలెంలో చిడిపోతు కోటయ్య అనే వ్యక్తిని ఎవరో హత్యచేసి, ఆయనవద్దఉన్న రు, 1577/-లు దోచుకొనిపోయినట్లు తెలిసింది. డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు శ్రీ జి. జానకిరామయ్య. ఇన్‌చార్జి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సి. చెంచయ్యగుప్త సహాయంతో ఈ నేరం దర్యాప్తు చేస్తున్నారు.

వికలాంగులకు సహాయం

2 కోట్ల రూపాయల పథకం

న్యూఢిల్లీ, డిసెంబర్ 13: పనులు చెయ్యలేని వృద్ధులకు, వికలాంగులకు, స్వయంగా జీవనోపాధిలేని స్త్రీలకు, పిల్లలకు సహాయం చెయ్యడానికై రెండుకోట్ల రూపాయలతో ఒకనిధిని ఏర్పాటు చేస్తున్నారు. సాంఘికభద్రతకు ఇది మొదటి మెట్టుగా పరిగణించవచ్చు.

కేంద్ర కార్మికశాఖ తయారుచేసిన ఈ పథకాన్ని రాష్ట్రాలకు పంపారు. దీనిప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు పౌర సంస్థలద్వారా ఆ సహాయాన్ని అర్హులకు అందజేస్తుంది. కేంద్రంనుంచి రాష్ట్రాలకు ధనం సమకూరుతుంది.

ఒక్కొక్క రాష్ట్రంలో ఒక పట్టణ ప్రాంతంలోను, ఒక గ్రామీణ ప్రాంతంలోను ఈ పథకాన్ని అమలుపరచి ఫలితాలు పరిశీలించాలని ప్రభుత్వం భావించినట్లు తెలుస్తున్నది.

ఐ. ఏ. ఎఫ్. ఆఫీసర్‌కు 14 ఏళ్ల కఠినశిక్ష

విదేశీ ప్రతినిధికి రహస్యాలు వెల్లడించిన నేరానికి ఫలితం

న్యూఢిల్లీ, డిసెంబర్ 14:

విదేశీ ప్రతినిధికి అధికార రహస్యాలను వెల్లడి చేశాడనే ఆరోపణతో సెప్టెంబరు 3 వ తేదీన అరెస్టు చేయబడిన ఐ. ఏ. ఎఫ్. అధికారి శ్రీ ప్రకాశ్‌నారాయణ్‌శర్మకు 14 ఏళ్ళ కఠినశిక్ష విధించబడింది.

రక్షణ మంత్రిత్వశాఖ ఈ విషయాన్ని ప్రకటించింది.

శ్రీ శర్మ పౌరజైలులో తన శిక్షను అనుభవించాలని వైమానిక సిబ్బంది అధిపతి ఆదేశించారు. ప్రస్తుత శాసనంక్రింద ఈ నేరానికి యిచ్చే ఎక్కువ శిక్ష యిదే.

గూఢచారి చర్యలు జరిపిన ఆరోపణలో అరెస్టు చేయబడిన గ్రూపు కెప్టెన్ ప్రకాశ్‌చందర్ అరెస్టుకు ఆస్ట్రియా దౌత్యకార్యాలయానికి సంబంధించిన దౌత్య ప్రతినిధికి సంబంధం ఉన్నట్టు వార్తాపత్రికలలో పడిన వార్త నిజంకాదని విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు నేడు వెల్లడిచేశారు.

ప్రెసిడెంట్

వెజిటబుల్ హేరాయిల్ టాల్కమ్ అండ్ స్నో

అందచందముల అభిమాన ప్రాత్రమైన అలంకరణ సాధనములు.

ఆకర్షణీయమైన నమూనాల్లోని 1964 క్యాలెండర్లతో యిప్పుడు లభిస్తున్నాయి.

—: తయారుచేయువారు :—

శ్రీ రథోడ్ ట్రేడింగ్ కం॥ మద్రాసు - 1.

రిజిష్టర్డు చిత్రకూట కౌండమూలిక

30-12-63 పూర్ణిమనాడు పాల పాయసం (క్షీరంతో) తీసికుంటే ఉబ్బసం, రొమ్ముపడిశం, దగ్గు, వూపిరాడకపోవటం మొదలైనవి నివారణ మగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.

Manager, Shri Mahatma Nagababa, Ayurvedashram, P.O. Chitrakot U.P.

మొదటిపూటలోనే అరికాళ్ల మంటలుతగ్గుతాయి

బ్రైట్‌క్రీమ్

బ్రైట్ క్రీమును పైపూతగా ఉపయోగించిన అరికాళ్ల మంటలు, పగుళ్ళు, ఒరపులు, కాల్పులు, చిడుము, గజ్జి, పుండ్లు, చర్మము పగిలి బీటలు వారుట, స్పర్శజ్ఞానం లేకపోవుట, కాళ్ళచేతుల నరములు లాగుట, శోభి మొ॥ సమస్త చర్మవ్యాధులకు పనిచేయును. తయారు చేయువారు: బ్రైట్ ప్రొడక్ట్స్ (రిజి), హైద్రాబాద్ 23

మల్లికాంప్లెక్సు ఇంజక్షను

నరముల బలహీనతకు, అనేక రకముల్ల విటమినుల లోపము వలన కలుగు బాధలకు రామ బాణము. 10 మి. లి. వయలు రు. 3-50. పోస్టేజి రు. 1-25.

ఇండియన్ మెడిసన్ హౌస్, విజయవాడ-2.

నేషనల్ డిఫెన్సు అకాడమీ

33 వ కోర్సు - 1965 జనవరిలో

ప్రవేశమునకై సైనిక, నౌకా, వైమానిక దళ సంయుక్త శిక్షణ.

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషను 1964 మే 19, 20 తేదీలలో అహ్మదాబాద్, అలహాబాద్, బెంగుళూరు, భోపాల్, బొంబాయ్, కలకత్తా, కటక్, ఢిల్లీ, హైదరాబాద్, జయపూర్, మద్రాస్, నాగపూర్, పాటియాల, పాట్నా, షిల్లాంగ్, శ్రీనగర్, తిరువనంతపురం మరియు లండన్‌నగరాలలో ప్రవేశ పరీక్షను నిర్వహిస్తుంది.

అర్హత: అవివాహితులైన పురుష అభ్యర్థులు మాత్రమే ఈ పరీక్షలో ప్రవేశానికి దరఖాస్తు చేయవచ్చును.

వయః పరిమితులు: అభ్యర్థులు 1947 జూలై 2 వ తేదీకి ముందుగాని, 1950 జనవరి 1 వ తేదీకి తరువాత గాని జన్మించి యుండరాదు. ఈ వయః పరిమితులు ఏ పరిస్థితులలోను సడలింపబడవు.

కనీస విద్యార్హత: మెట్రిక్యులేషన్ లేక దానితో సమానమైనది. అటువంటి పరీక్షకు హాజరైన లేక హాజరు కాదలచిన అభ్యర్థుల దరఖాస్తులను తాత్కాలికముగా అంగీకరింపబడతాయి; అయితే వారు ఆ పరీక్షలో ఉత్తీర్ణులైనట్లు దాఖలా 1964 డిసెంబరు 1 వ తేదీనాటికి చూపించవలసివుంటుంది.

అభ్యర్థుల ఎన్నిక: వ్రాత పరీక్షలో అర్హత పొందిన అభ్యర్థులు సర్వీసెస్ సెలక్షన్ బోర్డుముందు ఇంటర్వ్యూకు హాజరు కావాలి.

శిక్షణ: నేషనల్ డిఫెన్సు అకాడమీలో శిక్షణ ఉచితముగా ఇవ్వబడుతుంది. కేడెట్ తండ్రి/సంరక్షకుని నెలసరి ఆదాయం మొత్తం 300 రూపాయలకు మించకుండావుంటే ప్రభుత్వము ఆ కేడెట్‌కు ఆర్థికసహాయాన్నికూడా మంజూరుచేస్తుంది.

దరఖాస్తు ఫారములు: దరఖాస్తు ఫారములు, పూర్తి వివరాలు, సమీపంలో వుండే రిక్రూటింగ్ ఆఫీసు, మిలిటరీ సబ్-ఏరియా హెడ్ క్వార్టర్సు లేక నేషనల్ కేడెట్ కోర్ యూనిట్‌నుండి ఉచితముగా లభిస్తాయి.

దరఖాస్తు ఫారాలు, వివరములు సెక్రటరీ, యూనియన్ పబ్లిక్‌సర్వీస్ కమిషన్, ధోల్‌పూర్ హౌస్, డి హెచ్ క్యు పోస్టాఫీసు, న్యూఢిల్లీ-11 అనే చిరునామాకు మనియార్డరుద్వారా 1 రూపాయి (ఇది తరువాత ఫీజు క్రింద సరిపెట్టబడుతుంది) పంపి, పొందవచ్చును. పోస్టల్ ఆర్డర్లు లేక చెక్కులు లేక కరెన్సీనోట్లు అంగీకరింపబడవు. మనియార్డరు కూపనుపైన "నేషనల్ డిఫెన్సు అకాడమీ పరీక్ష, మే 1964" అని వ్రాసి, అభ్యర్థి తన పేరును, పూర్తి పోస్టల్ చిరునామాను విడి విడి అక్షరాలతో వ్రాయాలి.

దరఖాస్తులుచేరవలసిన ఆఖరుతేదీ: భారతదేశంలో నివసించేవారికి 1963 డిసెంబరు 30 దేశాలలోనుఅండమాన్‌నికోబార్‌దీవులలోను నివసించేవారికి 1964 జనవరి 13

DA 63/350

"కర్పగమ్" చిత్రంలో తారాపథాన్ని అందుకొన్న కొత్తతార కే. ఆర్. విజయ చిత్రంగల 400 గ్రాముల బహుమతి పెట్టెలు త్వరలో పెద్ద షాపు లన్నింటిలో అమ్మకమునకు రాగలవు.

న్యూట్రిన్ కన్‌ఫెక్షనరీ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, చిత్తూరు-ఎ.పి.

గుజరాత్, మహారాష్ట్ర స్టేట్లకు, ఉత్తర మైసూరు తెలంగాణాలతో సహా సోల్ డిస్ట్రిబ్యూటర్లు:— పైరోజన్ ట్రేడింగు కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, మర్కంటైల్ ఛేంబర్స్ గ్రాహమ్‌రోడ్, బల్లార్డ్ ఎస్టేటు, బొంబాయి-1.

సబ్ డిస్ట్రిబ్యూటర్లు: * మెసర్స్ బొల్లం భీమయ్య & కంపెనీ, మంచిరియాల్ * మెసర్స్ మదన్‌లాల్ సోహన్‌లాల్, కామారెడ్డి *మెసర్స్ మూసా అబ్దుల్లాసుమార్, నైజామాబాద్ *మెసర్స్ నరేంద్రుల శంకరయ్య&సన్స్, కొత్తగూడెం*మెసర్స్ శ్రీవిష్ణుకలర్ కం. వరంగల్

ఏజెంట్లు: మెసర్స్ ఇ. ఎ. గఫార్ & సన్సు, సిద్దియంబజార్, హైదరాబాద్ (ఎ. పి.)

హెచ్. ఎస్. సి. పరీక్షా ఫలితాలు

హైదరాబాదు, డిసెంబరు 14: సెకండరీ విద్యావిషయాల బోర్డు అక్టోబరులో నిర్వహించిన హెచ్. ఎస్. సి. పరీక్షా ఫలితాలు దిగువ ప్రచురిస్తున్నాము.

ప్రథమ శ్రేణి

4975 4993.

6071 7027 8731 10091 10331.

ద్వితీయ శ్రేణి

19 43 45 51 64 69 116 121 26 34 38 200 228 29 36 83 93 95 97 333 46 74 80 81 83 85 444 582 603 41 58 76 82 715 61 63 79 80 835 842 922.

1012 78 1147 1243 79 1360 90 1419 1512 24 1651 1917.

2021 61 72 76 2120 2286 98 2477 83 2503 05 17 2606 40 53 2705 08 80 89 99 2813 2936.

3089 3198 3225 35 40 41 54 86 3328 54 55 58 59 60 62 69 3421 24 3571 72 73 3614 21 64 65 87 97 3701 34 35 41 67 3816 58 59 60 62 3915 55 72 92 95.

4026 44 45 70 71 4109 12 13 14 19 37 57 80 81 82 83 4201 40 41 45 47 58 91 4501 18 23 28 56 4613 19 30 31 60 61 65 4769 70 76 77 78 80 96 97 4800 02 03 06 07 28 40 4923 26 62 65 74 76.

5009 13 22 23 26 31 32 39 49 66 5172 73 79 5236 63 65 66 68 88 89 95 5331 49 65 5453 87 5516 24 5664 73 5803 82 5984.

6031 32 34 45 52 53 54 60 61 68 73 76 79 88 97 6213 23 54 92 6366 6407 13 87 88 91 92 6591 92 95 6647 50 52 53 6733 36 46 51 91 6853 59 71 75 6904 99.

7023 26 28 35 7121 69 [illegible] 26 67 75 76 81 94 97 7302 08 12 46 48 88 7400 59 71 74 82 83 84 85 7517 24 60 68 7665 7704 36 97 7837 48 49 50 55 63 66 84 85 86 87 90 91 93 96 97 98 7906 10 12 32 39 41 42 43 46 58 60 94.

8065 8189 94 95 8202 46 8334 70 72 83 84 92 93 8423 25 26 27 8551 54 56 85 86 87 90 91 8611 44 76 81 82 86 8728 43 53 54 65 8808 23 28 29 33 72 76 8901 02 46 53 68 72.

9004 05 30 61 95 96 9151 73 76 9233 73 89 9366 9431 9510 45 53 62 9635 9830 39 61 72 78 9943 51.

10014 48 49 66 95 97 98 101 02 04 20 23 41 88 217 19 501 33 608 40 724 834 886 890 932 33 34 35 41 46 94 96

11096 193 318 334 353 375 412.

తృతీయ శ్రేణి

2 3 6 7 8 18 30 36 38 43 49 52 65 66 67 68 80 81 97 103 05 06 29 30 32 35 37 39 60 62 74 77 224 226 27 32 34 35 37 39 43 44 45 67 69 82 85 92 300 01 34 38 41 42 84 88 420 37 40 48 66 67 68 90 91 93 500 12 13 14 15 16 17 32 42 51 75 90 606 07 19 21 22 29 31 35 39 48 61 62 75 77 83 91 97 703 14 17 19 21 30 33 36 38 45 55 59 60 62 77 89 813 17 18 20 21 22 38 39 41 98 923 54 56 57 74 1000.

1007 15 21 22 23 24 27 89 91 94 1107 60 68 69 70 73 95 1202 08 20 47 74 77 78 80 82 1355 57 58 59 61 62 67 68 89 1418 21 86 91 93 1507 08 09 10 11 19 21 23 50 1601 19 20 38 42 45 80 82 86 87 88 89 90 91 1726 36 45 50 72 75 76 1817 28 66 69 70 71 77 78 79 81 82 90 92 1908 21 30 37.

2035 39 46 64 65 66 67 68 69 70 73 74 75 78 86 87 2115 18 33 2234 82 84 87 90 93 94 2304 05 06 13 21 44 52 2415 17 31 78 80 81 82 88 90 92 2510 12 18 20 24 35 45 2603 07 09 31 38 43 51 54 55 56 57 60 61 62 66 67 73 93 95 96 99 2706 62 76 90 91 2814 29 84 85 88 91 2901 32 33 34 35 46 49 65 81 84 87 88 89 93.

3012 15 25 27 28 30 31 36 37 44 84 86 87 88 90 93 96 98 3100 07 08 11 13 22 32 37 65 70 82 83 3220 34 36 44 45 51 55 58 59 60 81 82 83 85 87 90 94 95 96 97 98 3303 16 17 19 20 23 27 34 42 48 49 57 63 67 70 71 72 73 74 76 3422 23 25 27 39 40 57 61 62 63 65 69 72 76 78 3525 27 33 34 39 46 51 54 57 68 69 70 74 76 78 81 97 3620 36 37 40 43 66 67 69 77 85 86 90 98 99 3700 02 03 04 05 09 11 32 37 40 44 77 78 83 84 85 86 88 89 91 92 94 3813 14 19 20 23 24 27 28 30 52 53 54 3904 05 12 13 14 18 27 53 58 63 64 73 75 78.

4011 27 29 54 55 58 60 62 64 65 68 81 97 98 4101 15 17 18 28 29 36 39 42 48 49 50 79 92 93 96 4204 05 11 22 29 30 50 77 84 85 86 4304 58 63 65 97 4445 74 76 82 89 97 4507 35 37 40 49 53 46 6 17 29 36 37 38 43 47 62 63 66 92 4705 07 17 16 56 58 59 60 61 82 83 87 94 98 4804 09 11 16 30 31 32 33 34 37 38 44 45 54 62 67 69 75 4910 18 20 24 25 27 35 41 42 52 53 58 64 77 82 85 87 88 89 92 95 99 5000.

5001 08 10 14 15 16 17 21 27 28 32 33 40 41 45 48 53 54 55 59 67 5144 45 74 75 76 77 78 84 91 5222 23 29 33 34 35 37 38 40 41 64 35 91 93 92 5300 20 27 30 46 47 73 64 66 71 5445 56 61 83 97 5501 14 15 21 22 27 29 30 34 35 36 38 44 51 52 55 5622 23 24 27 45 65 89 91 92 93 94 5700 21 24 77 79 5810 20 23 24 29 31 33 35 81 83 88 89 5961 63 83.

6 18 19 20 21 22 23 24 25 26 27 30 41 50 62 63 64 74 80 82 84 85 86 90 98 6113 21 33 34 88 90 92 94 62 [illegible] 16 21 56 57 59 60 61 64 65 71 72 73 90 93 6[illegible] 23 27 29 30 33 35 37 [illegible] 63 64 6406 10 11 17 85 89 6559 90 6615 48 51 64 6719 2[illegible] 21 31 35 37 39 40 41 42 48 49 52 57 59 80 95 96 97 6827 28 29 33 38 54 69 77 6903 09 28 32 64 65 75 83 98.

7014 16 21 25 29 30 32 33 67 68 69 70 75 76 77 78 79 7117 18 23 30 36 46 74 86 92 98 7210 20 27 37 42 69 71 72 73 77 78 80 83 86 88 89 91 92 95 96 7301 07 15 16 17 18 19 22 25 27 29 35 37 39 40 42 44 51 56 57 58 59 60 73 74 75 76 77 85 86 87 7426 27 28 29 30 39 40 42 43 44 55 56 62 68 69 70 72 73 86 91 95 7509 12 13 16 20 21 22 49 58 59 64 66 67 69 76 77 80 81 82 83 84 85 86 87 88 7615 16 17 45 66 81 84 99 7701 02 03 05 23 34 48 49 54 88 92 96 98 7804 05 06 32 47 51 56 57 59 60 64 65 67 68 73 78 80 82 83 88 89 92 94 95 99 7900 01 02 05 07 09 13 14 20 30 31 33 34 35 36 37 40 44 47 57 59 61 62 65 85 89 96 97.

8123 87 8126 40 41 43 52 86 87 90 97 99 8201 03 05 52 53 55 58 59 67 8332 33 45 46 48 50 51 53 71 73 75 82 95 99 8401 04 07 08 11 12 13 15 20 24 68 69 73 8424 44 47 50 52 53 93 8610 12 36 37 46 51 52 55 67 77 78 85 88 89 90 91 92 96 8701 07 10 41 45 46 59 61 63 64 68 98 8800 07 09 20 23 27 35 38 41 45 46 47 69 71 74 82 83 99 8919 20 47 50 69 76 77.

9003 08 31 32 41 51 89 90 93 99 9100 01 47 62 65 78 84 86 89 99 9204 07 08 12 14 18 32 34 36 37 45 74 75 87 90 93 9339 74 88 9419 21 49 62 69 9501 03 05 09 12 14 18 16 27 37 39 43 49 51 58 60 61 63 71 74 75 79 89 93 9623 39 42 71 74 78 80 9724 43 45 59 61 63 64 66 67 71 72 79 84 88 91 92 94 97 9824 58 64 65 80 9905 15 17 20 22 24 25 26 27 28 45 48 50 55 58 59 60 65 66 83 84 88.

10017 18 19 21 22 46 45 51 54 55 65 67 68 69 72 93 100 05 06 10 19 22 25 26 30 31 38 53 54 57 59 63 69 89 91 93 96 97 102 13 18 22 51 52 55 75 79 80 83 300 16 17 20 22 32 40 71 72 401 06 07 56 58 65 72 74 83 511 12 13 43 44 88 611 13 14 15 19 706 23 50 80 82 83 84 822 35 53 54 56 69 939 43 47 49 50 52 90 92 93 95 97 98 99.

11007 22 33 35 47 54 73 75 76 84 97 98 100 01 03 04 09 10 23 27 41 43 47 91 92 96 97 200 09 60 65 66 76 81 87 321 35 45 47 63 64 70 74 91 99 401 06 11 13 15 29 67.

తృతీయ శ్రేణి (కంపార్టుమెంటల్)

10 11 12 13 14 15 16 21 22 24 35 53 59 70 75 76 77 78 90 94 95 109 111 25 53 54 70 72 73 86 87 212 16 18 19 46 49 50 51 55 59 61 62 65 66 75 87 91 94 309 23 24 25 55 97 429 50 52 58 76 77 78 80 82 86 96 502 04 06 18 19 20 25 26 27 28 29 30 31 37 39 64 66 67 73 74 80 89 97 601 23 25 40 44 59 71 80 81 88 705 10 23 25 28 34 42 51 52 64 69 70 71 84 87 99 823 28 30 32 68 69 75 76 78 96 902 12 16 29 48 82 85 86 87 90 93 95 96 97 99.

1034 57 65 66 70 71 72 75 1116 20 26 28 36 38 41 90 91 92 1216 23 28 34 36 39 40 41 55 60 61 71 85 88 98 99 1304 05 07 11 30 31 35 36 46 54 74 75 78 79 80 85 86 98 1406 15 16 36 37 48 58 59 61 63 66 67 68 69 79 80 1560 74 76 82 86 87 90 91 95 1603 06 13 14 63 70 72 73 74 76 93 96 97 1706 08 11 16 17 39 40 41 53 54 55 57 65 1811 22 24 27 31 1955 82 90 97 2004 28 32 54 94 2102 05 07 08 09 43 46 49 54 55 56 2383 91 94 97 2400 01 03 09 11 12 13 46 55 56 2561 63 67 75 77 79 81 83 85 87 89 90 2623 24 25 26 27 75 76 77 81 83 84 86 87 88 91 92 2717 20 2832 44 46 49 53 56 59 66 68 69 74 75 2917 19 21 22 24 57 58 61 63 70 71 74 77 79 98 3001 03 05 06 08 20 21 22 34 58 60 68 70 71 75 76 77 79 3153 59 61 62 88 3222 28 46 69 72 74 75 76 3390 99 3401 05 06 07 08 10 12 13 16 17 34 38 54 58 81 3502 06 10 14 16 17 21 23 24 63 91 92 99 3600 02 03 24 25 26 28 32 34 35 38 54 55 57 58 78 79 94 95 96 3715 16 22 24 25 27 29 30 43 46 53 61 68 70 71 75 80 3805 06 07 08 09 35 44 49 67 68 69 72 74 77 78 83 91 93 3903 40 41 42 44 45 46 48 49 51 70 71 88 98 99 4000 14 23 24 38 40 41 48 87 90 91 92 94 95 4106 07 08 25 26 31 55 75 76 77 78 88 90 91 98 4214. 20 21 24 26 35 61 65 66 68 69 71 72 73 74 94 97 4310 12 13 16 20 33 42 45 47 50 51 54 55 56 78 85 90 91 94 4402 05 07 10 23 39 52 53 54 55 56 4584 90 99 4602 07 08 09 10 24 25 26 35 80 85 87 4743 50 52 74 79 91 4821 27 4914 15 17 32 40 56 61 5082 84 86 90 96 5108 09 10 11 14 15 18 19 20 22 23 25 26 27 28 30 33 34 36 37 39 41 42 43 52 53 54 67 5212 14 16 17 18 45 50 56 61 62 71 80 5304 05 06 16 19 21 22 24 35 36 37 38 39 40 41 43 44 54 55 57 79 80 82 83 84 92 95 5415 16 17 18 19 21 22 25 26 27 30 31 33 37 38 41 66 73 74 77 79 80 82 92 93 94 5509 10 11 70 73 80 84 90 91 94 98 99 5603 04 08 09 10 11 12 13 15 16 17 18 20 21 38 40 49 59 60 61 66 70 71 72 77 80 81 87 5707 13 14 15 16 17 42 47 61 63 65 70 72 73 74 90 91 96 5814 15 18 19 41 45 52 56 57 59 60 61 64 65 66 67 68 70 71 72 74 77 78 80 98 5905 07 11 13 14 15 18 25 26 27 28 29 30 31 32 39 44 51 52 57 58 59 65 69 70 73 75 77 78 79 80 93 94 6000.

6001 11 6151 55 59 61 63 64 66 72 73 75 80 83 6210 12 30 31 33 34 35 41 43 51 52 53 66 67 85 85 88 96 6312 14 42 49 51 52 53 89 91 92 99 6401 21 32 33 34 6528 29 31 32 33 38 41 42 43 52 55 56 57 70 72 73 74 75 84 88 6606 14 15 17 18 19 20 21 28 29 30 36 41 43 76 80 84 86 88 90 92 93 94 95 96 97 99 6701 02 03 06 07 08 10 12 13 14 15 17 25 75 77 78 81 83 85 6814 19 20 72 83 85 86 91 93 98 6911 19 52 54 56 57 61 79 94 7001 03 04 06 07 41 46 47 49 54 55 60 63 64 65 66 68 92 97 98 7100 01 05 06 10 11 14 15 16 19 20 22 32 39 40 47 50 55 56 57 64 78 82 7250 51 52 53 55 56 58 59 60 61 63 64 7332 33 34 45 67 68 69 70 71 72 80 81 82 7405 06 09 10 11 13 37 47 64 7503 04 05 06 35 37 38 39 40 41 97 98 7601 04 05 06 07 08 36 39 42 51 55 58 59 60 63 64 74 75 76 94 97 7714 16 20 32 33 65 69 71 72 73 74 75 77 78 79 80 83 84 85 86 87 7813 17 19 26 34 35 36 43 44 54 7916 17 18 19 20 21 22 26 27 28 51 52 54 55 56 66 69 74 75 77 78 79 80 81.

8001 03 04 05 07 28 32 38 41 42 47 51 57 59 69 72 73 82 84 85 93 95 97 99 8100 01 02 05 06 21 22 24 36 37 58 61 72 74 75 78 80 83 8212 15 16 18 19 20 21 22 23 24 26 27 28 29 34 38 90 95 98 8301 05 19 20 21 22 23 25 29 39 42 43 44 60 64 68 69 85 91 8450 54 62 65 66 79 90 91 95 96 99 8500 01 03 04 05 06 10 13 17 20 30 37 42 43 63 66 67 69 77 78 80 81 94 97 8606 07 08 24 25 26 28 29 30 47 49 50 57 74 8715 17 19 22 24 25 71 78 80 81 85 89 91 92 8851 52 57 60 63 64 65 66 67 88 89 93 94 96 97 8913 14 17 18 29 31 35 43 58 63 66 78 81 9018 21 23 53 79 80 9127 30 33 37 38 39 40 56 9259 62 65 77 9312 29 46 9404 11 13 14 81 83 84 9519 20 9615 17 19 96 97 9700 08 10 12 15 50 9806 07 08 09 14 15 17 20 47 84 9936 37 38 41 42 76 99 10001 09 10 11 35 38 40 57 61 64 77 84 85 87 88 90 10116 17 46 47 52 76 87 10244 66 67 69 72 74 80 92 93 94 95 10312 14 29 30 42 54 62 64 65 84 96 10436 43 49 53 92 96 98 10506 19 46 47 75 81 82 96 99 10603 04 30 31 34 35 60 61 67 68 69 88 89 90 92 93 94 95 96 98 99 10702 03 14 16 17 18 19 34 40 41 42 46 58 59 61 62 68 70 73 74 96 10800 04 06 07 11 12 13 14 15 26 27 29 31 32 41 44 45 47 48 50 52 59 60 63 77 99 10903 06 65 67 79 83 84 11008 10 11 13 15 16 17 19 38 39 41 42 43 44 45 58 65 67 68 69 70 11163 64 65 67 68 71 72 74 77 79 81 82 83 84 85 11214 41 45 46 85 11317 32 33 50 51 52 53 56 57 71 76 77 87 11437 39 43 45 48 50 51 57 59 61 65 71

అక్రమాలు జరిగాయన్న అనుమానంతో దిగువ నెంబర్లుగల విద్యార్థుల ఫలితాలు నిల్పివేయడమైనది:

39 506 1902 66 4839 5966 6038 6059 6083 6136 39 6936 6945 7181 83 7852 85 6 9136 59 9319 9719 20 10568 10704 11087.

దరఖాస్తు పత్రాలలో అవసరమైన వివరాలు ఇవ్వనందువల్ల దిగువ నెంబర్లుగల విద్యార్థుల ఫలితాలు నిల్పివేయడమైనది:

740 3080 3220 3550 3812 3954 58 3994 4790 4929 5444 46 47 48 49 5471 72 6092 8280 9154 9443 77 9645.

దరఖాస్తులలో అటెండెన్సు వివరాలు ఇవ్వనందువల్ల 8990 9269 నెంబర్లుగల విద్యార్థుల ఫలితాలు నిల్పివేయడమైనది.

1964 మార్చి — ఏప్రిల్ మాసంలో హెచ్.ఎస్.సి. పరీక్ష దిగువ కేంద్రాలలో జరుగుతుంది. హైదరాబాదు, సికింద్రాబాదు, బొలారం, టాండూర్, వనపర్తి, వికారాబాద్, షాద్‌నగర్, నారాయన్ పేట్, కల్వకుర్తి, గద్వాల్, పాలెం, మహబూబ్‌నగర్, సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్, హుజూర్‌నగర్, నల్లగొండ, సూర్యాపేట, భోనగిర్, దేవరకొండ, బోధన్, ఆర్మూర్, కామారెడ్డి, నిజామాబాద్, నిర్మల్, ఆదిలాబాద్, బెల్లంపల్లి, కరీంనగర్, కోరుట్ల, హుజూరాబాద్, పెద్దపల్లి, జగ్త్యాల్, మంథని సిర్సిల్లా, జనగామ్, మట్వాడా, కాజీపేట్, హనుమకొండ, కల్లూర్, మధిర, పాలకొండపల్లి, కొత్తగూడెం, ఎల్లందు, ఖమ్మం.

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం
బి. ఎ. ఎస్‌సి. డిగ్రీ ఫలితాలు

తిరుపతి, డిసెంబరు 13 : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంవారు ఈ నెలలో నిర్వహించిన బి. ఎ. ఎస్‌సి. (స్పెషల్) డిగ్రీ పరీక్షలో ఉత్తీర్ణులయిన అభ్యర్థుల క్రమ సంఖ్య వివరాలు దిగువ ప్రచురిస్తున్నాం.

పూర్తి పరీక్ష

ద్వితీయశ్రేణి : 1 2.

పర్టరీ : పాండ్‌వెస్, అబ్ స్టెట్రిక్స్, పెటర్నరీ జ్యూరిస్‌ప్రుడెన్స్ : 3 20.

ప్రివెంటివ్ మెడిసిన్ : 3 నుంచి 5 10 11 21 నుంచి 25.

మీట్ ఇన్‌స్పెక్షన్ : 3 4 6 నుంచి 9 12 26 27.

అనిమల్ జెనెటిక్స్ అండ్ బ్రీడింగ్ : 5 నుంచి 9 13 28 నుంచి 30.

ఆంధ్ర విశ్వవిద్యాలయం
బి. ఎస్‌సి. (వ్యవసాయం) డిగ్రీ పరీక్షాఫలితాలు

వాల్తేరు, డిసెంబరు 13 : ఆంధ్ర విశ్వవిద్యాలయం అక్టోబరులో నిర్వహించిన బి. ఎస్‌సి. (వ్యవసాయం) డిగ్రీ పరీక్షలో దిగువ పేరొన్న అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు.

మొదటి ఏడాది
ఇంటిగ్రేటెడ్

పూర్తి పరీక్ష : లేరు.

ఇంగ్లీషు : 1 2 4 8 9 23 25 27 31 33 34 36 37.

ఫిజిక్సు : 1 7 8 10 12 14 15 17 18 21 22 23 24 25 26 28 29 35 39.

బాటనీ : 1 16 30.

కెమిస్ట్రీ : 3 7 18 19 26.

జువాలజీ : 6 12 25.

మొదటి ఏడాది

పూర్తి పరీక్ష : 40.

అగ్రానమీ : 41 42 48 49 52 54 58 59.

ఎగ్రికల్చరల్ బాటనీ : 54.

ఎగ్రికల్చరల్, కెమిస్ట్రీ : 41 51 53 56 58.

ఎగ్రికల్చరల్, జువాలజీ అండ్ ఎంటమాలజీ : 45 47 49 52 54 57 58 59.

ఎగ్రికల్చరల్ ఇంజనీరింగ్ (సివిల్) : 41 44 49 50 59 60.

అనిమల్ హస్బెండ్రి అండ్ డైరీయింగ్ : 41 42 43 46 48 49 54 58 59.

రెండవ ఏడాది

పూర్తి పరీక్ష : లేరు.

అగ్రానమీ : 61 63 64 69 71 72 74 76 78 79 82 86 89 92 93.

ఎగ్రికల్చరల్ బాటనీ : 61 65 66 67 69 70 71 72 75 76 77 78 81 82 84 85 86 88.

ఎగ్రికల్చరల్ కెమిస్ట్రీ : 62 68 73 74 75 76 78 80 88 91.

ఎగ్రికల్చరల్ ఎంటమాలజీ : 61 69 72 78 82 83 90 92.

ఎగ్రికల్చరల్ ఇంజనీరింగు (మెకా): 61 69 74 75 76 88 92.

హార్టికల్చర్ : 69 74 75 82 88 92.

ఫైనల్ పరీక్ష

ప్రథమశ్రేణి : లేరు.

ద్వితీయశ్రేణి : 95.

తృతీయశ్రేణి : 94.

అగ్రానమీ— ఫారం మేనేజిమెంటు, డెయిరీ, పౌల్ట్రీ ఫార్మింగ్ అండ్ ఫీల్డ్ ఎక్స్‌పరిమెంట్సు : 98 103 111 12.

అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ లేరు.

అగ్రికల్చరల్ ఎకనమిక్సు : 96 106 108 109.

అగ్రికల్చరల్ బాటనీ : 100 09.

అగ్రికల్చరల్ కెమిస్ట్రీ : 100 01 03 04 05 08 09 10 13 16.

మైకాలజీ అండ్ ప్లాంట్ పథాలజీ : 97 99 107 08 14 15 17.

ప్రజాస్వామ్యం వర్ధిల్లాలంటే పటిష్టమైన ప్రతిపక్షం అవసరం
దక్షిణ భారత వాణిజ్యమండలి సత్కార సభలో కామరాజు ప్రసంగం

మద్రాస్, డిసెంబర్ 15: దేశంలో బలమైన ప్రతిపక్షం ఏర్పాటుకు కాంగ్రెస్ వ్యతిరేకం గాదని, అయితే ప్రతిపక్షం సుస్థిరమైన ప్రత్యామ్నాయ ప్రభుత్వమును ఏర్పాటు చేసే స్థితిలో ఉండాలనిమాత్రం కాంగ్రెస్ కోరుకుంటున్నదని కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ కామరాజు అన్నారు.

తమని, ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలమును అభినందించుటకు దక్షిణభారత వాణిజ్య మండలి ఏర్పాటు చేసిన సమావేశములో మాట్లాడుతూ ఏకపక్ష ప్రభుత్వములో చాలా చిక్కులు వున్నాయని, మిశ్రమప్రభుత్వము ఆచరణసాధ్యముగా తోచదని చెప్పారు.

శ్రీ కామరాజు ఇంకా ఇలా చెప్పారు: "ముఖ్యమంత్రి ప్రజా స్వామ్యవాదముగూర్చి వివరముగా చెప్పారు. ప్రజాస్వామ్యం అంటే ఏకపక్ష ప్రభుత్వముగాదు. మనదేశములో గట్టి ప్రతిపక్షము లేదంటూలేదు. బలమైన ప్రతిపక్షము వుండాలనే అందరు కోరుకుంటున్నారు. పార్టీ వుండాలంటే జన సామాన్యము ఆదరము వుండాలి. వారికి కావలసిన కనీస సౌకర్యాలను కల్పించినప్పుడే ఆ ఆదరము లభిస్తుంది. ప్రజాస్వామ్యము వుండాలంటే బలమైన ప్రతిపక్షము వుండాలి. రోజులు మారాయి. తమకు ఏమి అవసరమో తెలుసుకొని ప్రజలు ఆడిగేస్థితిలో వున్నారు. సామాన్యజనము అవసరాలను తీర్చవలసిన బాధ్యత ప్రభుత్వము, పరిశ్రమలు, ధనవంతులు అందరిపైనా వుంది."

ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం మాట్లాడుతూ భువనేశ్వర్‌లో కాంగ్రెసు ప్రజాస్వామ్య సామ్యవాదంక్ష్యమును స్పష్టముగా నిర్వచించగలదని అన్నారు.

ముఖ్యమంత్రి ఇలా చెప్పారు: "శ్రీ కామరాజ కాంగ్రెసు అధ్యక్షులు అవడంతో దేశము రష్యానిము పార్టీ కోల్పోయిందింది. కామరాజు ఇప్పుడు ముఖ్యమంత్రిగారు. ప్రభుత్వములో పుండేనే కొంతమందికి విలువవుంటుంది. కాని కామరాజు విషయం అల్లాకాదు. ఆయన (కామరాజు) కాంగ్రెసు అధ్యక్షులు అవడము మనందరికీ గర్వకారణము. ప్రజాస్వామ్యం చక్కగా కొనసాగాలనేది అందరి కోరిక. భువనేశ్వర్‌లో కాంగ్రెసు మహాసభ ప్రజాస్వామ్య సోషలిజమును స్పష్టంగా నిర్వచనము చేయగలదు."

దేశము వస్తుంపిసేగాక స్వీడన్‌వలె ఎకుమతుల అభివృద్ధిమీద ఆధారపడి వుండటం మంచిదని ముఖ్యమంత్రి చెప్పారు.

ప్రారంభములో మండలిఅధ్యక్షుడు శ్రీ ఎం. సి. టి. ముత్తయ్య స్వాగతముచెప్పి శ్రీ కామరాజ, శ్రీ భక్తవత్సలంగారలు రాష్ట్రాభివృద్ధికి చేసిన కృషిని ప్రశంసించారు. ఉపాధ్యక్షుడు శ్రీ యం. వి. అరుణాచలం వందన సమర్పణ చేశారు.

వ్యోమ పరిశోధన: కృత్రిమ ఉపగ్రహాలు
మద్రాసులో స్పేస్ మొబైల్ ప్రదర్శనకు ప్రారంభం

మద్రాసు, డిసెంబరు 11 : ఉపగ్రహాలను ప్రయోగించటం ద్వారా వ్యోమ పరిశోధనకు అమెరికా సాగిస్తున్న కృషిని మద్రాసు యూనివర్సిటీ ఫిజిక్సు ప్రొఫెసరు డాక్టర్ జి. ఎన్. రామచంద్రన్ ప్రశంసించారు. నేటి ఉదయం, యూనివర్సిటీ పరీక్షా హాలులో "స్పేస్ మొబైల్" అనే సంచార అంతరిక్ష శాస్త్ర ప్రదర్శనాన్ని ప్రారంభిస్తూ ఆయన పైవిధంగా అన్నారు. అమెరికా జాతీయ వైమానిక, వ్యోమ పరిశోధన సంస్థ (నాసా) ఈ ప్రదర్శనాన్ని రూపొందించింది.

గత ఆరు సంవత్సరాలలో వ్యోమ పరిశోధనలో అమెరికా, రష్యాలు గొప్ప విజయాలను సాధించినవని చెబుతూ డాక్టర్ రామచంద్రన్, కృత్రిమ ఉపగ్రహాలను ప్రయోగించటం ద్వారా, వాతావరణ శాస్త్రం, భూగోళిక విషయాలు తదితర అంశాలలో అమూల్య సమాచారాన్ని సేకరించటంలో అమెరికా రష్యాను అధిగమించిందని చెప్పారు. అమెరికా అప్పటికి మొత్తం 200 దాకా ఉపగ్రహాలను ప్రయోగించిందని చెబుతూ, వీటి ద్వారా అమూల్య సమాచారం సేకరించబడిందన్నారు డాక్టర్ రామచంద్రన్. వచ్చే కొలది సంవత్సరాలలో అంగ్రహంలో జీవకోటి ఉన్నదీ, లేనిదీ, దేవ జీవకోటి పుట్టుకకు అనువైన వదార్థాలు ఉన్నదీ, అన్న విషయాల తెలుసుకోవడానికి సమాచారం అందవచ్చునని ఆశాభావాన్ని ఆయన వెల్లడించారు.

గత మాసం తుంబాలో ఉపరి వాతావరణ సమాచార సేకరణకు ప్రారంభించబడిన సోడియం రాకెట్టు ప్రయోగాన్ని కూడా ఈ సందర్భంలో ప్రస్తావించారు.

అమెరికా సమాచార కార్యాలయంలోని యూనివర్సిటీ కార్యక్రమాల అధికారి శ్రీ ఫ్రెస్టన్ వి. కవర్ట్ ఆహూతులకు స్వాగతం చెప్పారు.

భారత పరమాణు శక్తి సంస్థ, నాసా సమ్మతి ఆధ్వర్యాన, ఆరుమాసాల పాటు 32 నగరాలలో పర్యటిస్తున్న ఈ స్పేస్ మొబైల్‌లో ముఖ్య నాసా ఉపగ్రహాలు, వాటిని ప్రయోగించే రాకెట్లు, మనిషి అంతరిక్షంలో పయనించే మందనం నమూనాలు ఉన్నవి.

స్పేస్ మొబైల్‌తో పాటు వెడుతున్న ఉపన్యాసకులు పేర్లివి : శ్రీ ఒ. పి. ఎన్. క్లా, శ్రీ ఆర్. ఎస్. డాబ్సి, వారు ఈ ప్రదర్శనాత్మక ఉపన్యాసాలలో మొదటి దానిని నమూనాల సహాయంతో చేశారు. సూక్ష్మ ప్రయోగాల ద్వారా ఉపగ్రహయానాలు జరిగే ప్రధాన సూత్రాలను, ఇండియా అమెరికాల అంతరిక్ష కార్యక్రమాలను వివరించారు.

రేపు యూనివర్సిటీ ఎగ్జామినేషన్ హాలులో విద్యార్థుల కోసం, అధ్యాపకుల కోసం ప్రదర్శనాత్మక ఉపన్యాసాలు లయోలా కాలేజీకి, వివేకానంద కాలేజీకి, శనివారం నాడు ఎస్. ఐ. ఇ. టి. కాలేజీకి తీసుకు వెడతారు. వచ్చే సోమవారం నాడు ఈ ఉపన్యాసాలు ఇంజనీరింగు కాలేజి, ఏ. సి. కాలేజీలోను, మంగళవారం నాడు ఉమెన్స్ క్రిస్టియన్ కాలేజీ, సెయింట్ క్రిస్టొఫర్స్ కాలేజీలోను, బుధవారం నాడు లేడీ విల్లింగ్టన్ ట్రెయినింగ్ కాలేజీలోను జరుగుతాయి.

అంతరిక్ష శాస్త్రం గురించి విద్యార్థులు, అధ్యాపకులు, మరింత స్పష్టంగా గ్రహించేటందుకు ఈ స్పేస్ మొబైల్ ఉద్దేశించారు. ఇటువంటివే అమెరికాలోను, 18 విదేశాలలోను ఇదివరకే సంచారం చేశాయి.

విటమిన్లు అతిగా వాడినా ప్రమాదమే
శాస్త్రజ్ఞుల హెచ్చరిక

హాంబర్గ్, డిసెంబర్ 13: "అదేం చేయదులే" అన్న ధీమాతో పామర్య వక్తి, విటమిన్లు విపరీతంగా మ్రింగివేయాలని చూస్తాడు. అయితే వైద్యులిప్పుడు 'విటమిన్ మత్తు మందు' లాంటివని చెప్తున్నారు. విటమిన్ దాహంగలవారు, పండ్లు, కూరలు, మొదలైన ప్రకృతిసిద్ధమైన విటమిన్లనే కకుండా మార్కెట్‌లో అమ్ముడుతున్న అనేక రకరకాల మాత్రలనుగూడా మ్రింగుతున్నారు.

కృత్రిమ విటమిన్లు, ప్రకృతిసిద్ధమైన విటమిన్లస్థానాన్ని ఆక్రమించలేవని సుప్రసిద్ధ పశ్చిమజర్మనీ ఆహారపరిశోధక శాస్త్రజ్ఞుడు డా. హెచ్. హోట్జ్ పేర్కొన్నతరువాత చాలామంది నిపుణులు యిటీవల హెచ్చరిక చేస్తూవస్తున్నారు. 'ఏ' 'డి' విటమిన్లను లవన సేవనంగా మింగటాన్ని గురించి వారు ముఖ్యముగా ఆక్షేపించి చెప్తున్నారు.

'ఏ', 'డి' విటమిన్లు, శిశువులకు, చిన్న పిల్లలకు చాలా ముఖ్యం. కాబట్టి పిల్లలకు విస్తృతంగా వినియోగించే సప్లిమెంట్లలో అవి ఎక్కువగా ఉన్నాయి. చాలామంది తల్లులు, వైద్యులు చెప్పిన విధంగాకాకుండా తమ పిల్లలకు బాగా చిన్నతనంనుంచే యీ శాకాలను అలవాటుచేస్తారు. తమ పిల్లలకు కాడ్‌లివర్ ఆయిల్ త్రాగించి కృత్రిమమైన విటమిన్ 'డి' మాత్రలనునని, ప్రవాన్నిగాని మ్రింగిస్తారు. అయినా 3 డబ్బుల్లం కాలెట్లలో, ఆరు మాసాల పసిపిల్లలకు కావలసినదానికంటే ఆరు రెట్లు ఎక్కువగా విటమిన్ 'డి' ఉంది. రాబట్టి ఆరు మాసాలలోపు పిల్లలకు విటమిన్ 'డి' ను అవసరంగా యివ్వరాదని పశ్చిమజర్మనీ పోషక సంఘం సిఫారసు చేసింది.

అయినా విటమిన్లను గుప్పించటంవల్ల అనేకమంది చిన్నపిల్లలకు తీవ్ర అనారోగ్యం సంభవించింది. కొందరికి నిర్విరామంగా వాంతులయినాయి. ఇంకా కొందరికి పిల్లలకు జబ్బు ఎక్కువయింది. మరికొందరికి అసాధ్యమైన రోగాలు సంక్రమించాయి. ఎదుగుదల ఆగిపోయింది. ఈ పిల్లలు రోటీ పిల్లలకంటే మామూలుగా చిన్నవారుగా ఉండటం మాత్రమే కాకుండా సరసనం ఇరుగు పొరుగు వారికి మహాభారంగా ఉంటుంది. అలాంటివారికి 'ఏ' విటమిన్ యిచ్చుటం తక్కువ చేసినా, యిక ఎవ్వరూ చేయగలిగిందేమీ ఉండదు. ఇంకా అనేకవ్యాధులు యీ విటమిన్లు అధికంగా సేవించటంవల్లనే సంక్రమిస్తున్నాయని చాలామంది వైద్యులు భావిస్తున్నారు.

విటమిన్ 'ఏ' 'డి'లను ప్రమాదకర పరిమాణాలు సంభవించవచ్చునని అధికారులు చెబుతున్నప్పటికీ, అలాంటివాటిని 'మంచివి' అని చెప్పే ఎటువంటి ప్రకటనను విరమించుకొనేటందుకు ప్రయత్నాలు జరుగుతున్నవి.

నైరోబి, డిసెంబరు 14: పశ్చిమకెన్యాలో కెంపలా, కోరల ప్రాంతంలో నివసిస్తున్న "మా మా" తెగవారు స్వాతంత్ర్యం ప్రకటనను అంగీకరించి వారు గొర్రె ఈ స్వతంత్ర దినోత్సవాన్ని జరుపుకోవటం మామూలుగా వారు ఇందుకు ఒప్పుకున్నారు.

ఇవి చేసి సుఖపడండి

ఈక్రింది పనులు సులభంగా చేసేవిధమైన "చేతిపనులు" పుస్తకంలో ఉన్నాయి.

అత్తర్లు	లిరాలు	వంటసోడా	బాహిరాలు
పెంట్లు	కాటుకలు	రక్తశుద్ధి	ఆవిమూర్తి
హెయిర్	నబ్బులు	దంతపేస్టులు	లబోరేటరీ
హేరాయిల్సు	వార్నిషులు	మూర్తలకు	ఇస్త్రీ పెలుగులు
అగరొత్తులు	పౌడరు స్నోలు	గుడ్డలు	పాతపైల్యాకు
సిరాలు	మొటిమలు	శరీరనొప్పికు	ఇకా పాలకాలు

చేతిపనులు : రూ. 3-50. పోస్టు ఖరు ఉచితం. దేశసేవ ప్రచురణలు, ఏలూరు, ఆంధ్రకు ఉత్తరం వ్రాస్తే వి. పి. పోస్టులో మీకోసం పంపబడును.

SWASTIK

పూవు మీ అదృష్టం చెప్పగలదు

హిమాలయ కొండలలో ఏపాటి జాగుతున్నట్లు, వివాహిత మిస్మ దుర్యూలు గురించిన్ని మీరు తెలుసుకోగోరుటులాలే ఒక పుస్తకం, మీరు ఇష్టపడుగు ఒక పువ్వు పేరును, మీరు వ్రాయు చేతి, మీ దాసనులు, పోస్టుకార్డుపై పిరునామా మీకు వెంటనే వ్రాసి పంపండి. జ్యోతిష శాస్త్ర సుందర రహస్య గణితముల మూలమున మేము గుణించి మీకు నాల్గు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలో మీ యొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, వివాహములలో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, ఆకస్మిక ద్రవ్యలాభము మొదలగువాని గురించి స్పష్టముగా వ్రాసియివ్వగలము. రు. 1-25 వ.పో. లకు మాత్రమే వి.పి.గా పంపగలము. వి.పి. చార్జీలు (ప్రత్యేకం) దువ్వగుళ్ళ దేవ్ఫైనా ఉన్న శాంతివిధానం తెలుపగలము. వివరములు మాపుస్తకంలో తెలుపబడును. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

PT. DEV DUTT SHASTRI, RAJ JYOTISHI (A.P.M.)
P. B. 86, JULLUNDUR CITY.

హెన్రీ ★ ★ కార్ల్ ఆండర్సన్

ముందు ఒకజంట వెనుక హెన్రీ నడుచుకొని వెళుతున్నారు — ముగ్గురూ వస్తుప్రదర్శనశాలలో ప్రవేశించారు — "ఏవేయ్ అబ్బాయ్! మా ఆవిడ ఎక్కడికి వెళ్ళిందో చూశావా?" ఆ పెద్దమనిషి హెన్రీని అడిగాడు. — "యుద్ధంలో ఉపయోగించే గొడ్డళ్ళు చూస్తోందన్నమాట!" హెన్రీ వెంటవెడుతూ గోడమీద ఉన్న బోర్డు చూచి అతడు...

ఆంధ్రపత్రిక

సదీకాం పంపిణీపై కేంద్రానికి రాష్ట్రం లేఖ

...ఇంకా కొంచవీల్లేదని వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

... డిసెంబర్ 13: గోదావరి ... ఇబ్బందిలేని రాష్ట్ర ... కేంద్ర ప్రభుత్వానికి ఒకలేఖను ... వ్యవసాయమంత్రి శ్రీ ఏ. ... రెడ్డి నేడిక్కడ శాసనసభలో ఒక ... [illegible] ...

1963 మార్చి 23 వ తేదీన కేంద్ర మంత్రి లోక్‌సభలో చేసిన ప్రకటనలో ఆంధ్ర (మద్రాసు రాష్ట్రాల) కేటాయింపుల వాటాను రాష్ట్ర ప్రభుత్వం కొన్ని అభ్యంతరాలతో ఆమోదించినట్లు చెప్పారు. ఈ దశలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి వ్రాసినలేఖను సభముందుంచటం సాధ్యంకాదని ఆయన అన్నారు.

ఈ వివాద పరిష్కారానికి మహారాష్ట్ర ప్రభుత్వం పరిష్కారసూత్రం ప్రతిపాదించలేదా అని ప్రశ్నించగా అటువంటి ప్రతిపాదనలేవీ రాష్ట్ర ప్రభుత్వానికి అందలేదని ఆయన చెప్పారు.

మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ 1963 సెప్టెంబరు నెలాఖరు వరకు శ్రీశైలం ప్రాజెక్టు ప్రాథమిక పనులకు రు 68,8,830 లు ఖర్చాయినాయని ఆయన వెల్లడించారు.

తృతీయ ప్రణాళికలో ఇంతవరకు మొత్తం 39 వరదనివారణ పథకాలకు రు 1,09,74,713 లు ఖర్చు పెట్టినట్టు ఆయన వెల్లడించారు. వరదనివారణ పథకాలకు తృతీయ ప్రణాళికలో కేటాయించిన మొత్తం రు 152.93 లక్షలు. 1963-64 సంవత్సరానికి మైనర్ ఇరిగేషన్ పనులకు కేటాయించిన మొత్తం రు 240 లక్షలు. 1963 జూన్ నెలాఖరువరకు కర్నూలులో ఈ పనులకు రు 1,58,764 లను ఖర్చు పెట్టారని శ్రీ బలరామిరెడ్డి తెల్పారు.

1963-64 లో ఘంటసాల గ్రామంలో (కృష్ణా జిల్లా) భారతప్రభుత్వం రచించిన నమూనా పథకంప్రకారం ఒక వృత్తి వ్యవసాయ పాఠశాలను నెలకొల్పాలను కుంటున్నట్టు ఆయన తెలియజేశారు.

తృతీయ ప్రణాళికలో ఆహారధాన్యాల ఉత్పత్తికి వేనుకున్న లక్ష్యం 28.14 లక్షల టన్నులు. బియ్యానికి వేనుకున్న లక్ష్యం 15.95 లక్షల టన్నులు. 1962-63 లో సాధించిన ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించిందని కాని 1961-62 లో 0.45 లక్షల టన్నులు తగ్గిందని వ్యవసాయమంత్రి తెల్పారు.

...లో బెస్తవారి సహకారసంఘాలు 431 ఉన్నాయని అవి బెస్తలకు ఇచ్చిన ఋణాల మొత్తం రు 3.33 లక్షలని ఆయన చెప్పారు. రాష్ట్రంనుండి నిమ్మకాయల ఎగుమతికి సౌకర్యాలు కల్పించాలనే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన తెల్పారు.

బట్టల మిల్లు కార్మికులపై కాల్పులు

బొంబాయిలో సంఘటన

బొంబాయి, డిసెంబర్ 13: సమ్మె చేస్తున్న వస్త్రమిల్లుల కార్మికులలో సుమారు 2 వేలమంది నేటిరాత్రి ఉత్తర బొంబాయిలో గుమిగూడి పెద్దపెట్టున రాళ్లు రువ్వుతూ దొమ్మికి దిగినందువల్ల వారిని చెదరగొట్టడానికి పోలీసులు కాల్పులు జరిపారు.

ఈ కాల్పులవల్ల ఒక మిల్లు కార్మికునకు గాయాలు తగిలాయనీ, అతనిని వెంటనే ఆస్పత్రిలో చేర్పటంజరిగిందనీ, పోలీసులు తెలియజేశారు.

కాల్పులకు ముందుగా జరిగిన లాఠీచార్జిలో 40 మంది కార్మికులు గాయపడ్డారనికూడా పోలీసులు పేర్కొన్నారు.

కార్మికులు రువ్విన రాళ్లమూలంగా ఒక పోలీసు డిప్యూటీకమీషనర్, నలుగురు ఇతర అధికారులు, కొంతమంది పోలీసులు గాయపడ్డారు. వీరినందరినీ పోలీసు ఆస్పత్రిలో చేర్పటం జరిగింది.

ఎనిమిదిసార్లు కాల్పులు జరిపేసరికి పరిస్థితి అదుపులోకి వచ్చిందని పోలీసులు తెలియజేశారు.

ఈ అల్లర్ల సందర్భంలో 150 మందిని నిర్బంధించటం జరిగింది.

బొంబాయి మిల్లు యజమానుల సంఘం, ఐ. ఎన్. టి. యు. సి. ఆధ్వర్యంలోని రాష్ట్రీయ మిల్లు మజ్దూర్ సంఘం కుదుర్చుకున్న ఒప్పందం క్రింద తమకు చెల్లించబడిన బోనస్ మొత్తంపట్ల నిరసనగా ఈ అల్లర్లకు ముందుగా నేడు 28 వేల మంది కార్మికులు ఆకస్మికంగా సమ్మె చేయ్యటంతో నగరంలోని 16 వస్త్ర మిల్లులు మూసివేయబడ్డాయి.

డా॥ రాళ్ళపల్లి అచ్యుతరామయ్య మృతి

బందరు, డిసెంబర్ 13 : మాజీ శాసనసభ్యులు, పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు డా. రాళ్ళపల్లి అచ్యుతరామయ్య హృద్రోగంతో అస్వస్థులుగా వుంటూ నేడు చనిపోయారు. వయస్సు 57. ఏరి ఆఖరి కూతురు 11 వ తేదీన చనిపోయారు.

డాక్టరుగారికి 8 మంది కుమారులు, 2 కుమార్తెలు, భార్య ఉన్నారు.

శ్రీ మాడభూషి వెంకట కృష్ణమాచార్యులు మృతి

గుంటూరు, డిసెంబర్ 13 : ప్రముఖ ... శ్రీ మాడభూషి వెంకట కృష్ణమాచార్యులు ... [illegible] ... ఏరి వయస్సు 70. ఏరికి భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె కలరు. న్యూ. వి.

ఎస్. సి. సి. శిక్షణ

మేజర్ జనరల్ వీరేంద్రసింగ్ తనిఖీ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 12 : ఎస్. సి. సి. డైరెక్టర్—జనరల్ మేజర్ జనరల్ వీరేంద్రసింగ్ హైదరాబాదు నగరంలోని పలు ఎస్. సి. సి. శిక్షణా కేంద్రాలను తనిఖీచేశారు.

నిజాం కళాశాలలో ఎన్. సి. సి. దళాలనుద్దేశించి మాట్లాడుతూ, ఆయన దేశం యొక్క ఆశలన్నీ రేపటి నాయకులైన యువకులపైన ఉన్నాయని, ఎన్. సి. సి. దళాలు తమకు లభిస్తున్న శిక్షణను సద్వినియోగం చేయాలని కోరారు.

ఎన్. సి. సి. లో బాలికలను చేర్చుకొనగోరుతున్నామని, అయితే ఇందులో నిర్బంధమేమీ ఉండదని ఆయన తెల్పారు.

నిజాం కళాశాలనుండి ఆయన ప్రభుత్వ పాలీ టెక్నిక్‌కు వెళ్ళారు. తర్వాత స్త్రీల విశ్వవిద్యాలయ కళాశాలను సందర్శించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. శ్రీదేవి ఆయనను ఆహ్వానించారు. ఎన్. సి. సి. దళాలకు ఇవ్వబడుతున్న శిక్షణను ఆయన పరిశీలించారు.

మేజర్ జనరల్ వీరేంద్రసింగ్ వెంట ఎయిర్ కమొడర్ పి. సత్యనారాయణ్ డైరక్టర్, ఎన్. సి. సి. ఆంధ్రప్రదేశ్ లెఫ్టినెంట్ కల్నల్ డి. ఎస్. రావు, స్టేషను కమాండర్, హైదరాబాదు కూడా ఉన్నారు.

ఆయన నిన్న సాయంత్రం విమానంపై హైదరాబాదునుండి బొంబాయికి ప్రయాణమైనారు.

కైరోకు చెన్ ఇ రాక

కైరో, డిసెంబరు 14 : చైనా విదేశాంగమంత్రి మార్షల్ చెన్ ఇ ఇవాళ నైరోబి నుంచి విమానంలో ఇక్కడికి వచ్చారు. వారి వెంట 10 మందిగల ప్రతినిధివర్గం కూడా వచ్చింది. సంయుక్త అరబ్ రిపబ్లిక్ విదేశాంగశాఖ ఉపమంత్రి ఉల్ఫికర్‌సబ్రీ, చైనా క్యూబా రాయబారి కార్యాలయాల ఉద్యోగులు విమానాశ్రయంలో చెన్‌ఇకి స్వాగతంచెప్పారు.

జోర్డాన్ రాజు

బొంబాయి, డిశంబర్ 14: జోర్డాన్‌రాజు శ్రీ హుస్సేన్ నేడు ఇచ్చటికి హైదరాబాదు నుంచి 11-40 కి చేరుకున్నారు.

వీడ్కోలు

హైదరాబాద్, డిసెంబర్ 14: జోర్డాన్ రాజు శ్రీ హుస్సేన్ నేడు ప్రత్యేక విమానములో బయలుదేరి బొంబాయి వెళ్ళారు. ముఖ్యమంత్రి, రాష్ట్ర గవర్నరు వారికి విమానాశ్రయంలో వీడ్కోలు చెప్పారు.

శ్రీమతి విజయలక్ష్మి

లండన్, డిశంబర్ 13: శ్రీమతి విజయలక్ష్మి పండిట్ నేటి ఉదయం న్యూయార్కు నుంచి ఇచ్చటికి వచ్చారు.

న్యూఢిల్లీ, డిశంబర్ 13: ఆగ్రావద్ద యమునమీద వంతెనకు ప్రధానమంత్రి డిశంబర్ 15 న శంకుస్థాపన చేస్తారు.

ఉత్తర నైజీరియా ప్రధాని అహ్మద్‌బెల్లా గౌరవార్థం, మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం శుక్రవారం రాత్రి రాజాజీహాలులో విందు ఏర్పాటుచేశారు. గవర్నర్ విష్ణురాంమేథీ, ముఖ్యమంత్రి భక్తవత్సలం నైజీరియా ప్రధానికి స్వాగతం చెబుతున్న దృశ్యం.

అస్సాం సరిహద్దులో-5 రోజులుగా పాక్ కాల్పులు

ఇంతవరకూ కచార్ జిల్లాలో ముగ్గురికి గాయాలు : రాష్ట్రప్రభుత్వ ప్రతినిధి వివరణ

షిల్లాంగ్, డిసెంబరు 13: అస్సాం-తూర్పు పాకిస్తాన్ సరిహద్దు పొడవునా రెండు రంగాలలోనూ తూర్పు పాకిస్తానీ సాయుధ దళాలు ఇంకా కాల్పులు జరుపుతునే ఉన్నాయని నేటి రాత్రి ఇక్కడకు అధికార రీత్యా అందిన వార్తలు తెల్పుతున్నాయి.

ఖాసీ-జైంతియా పర్వత సరిహద్దు ప్రాంతంలో లోథ చెర్రావద్ద నేటికి ఐదు రోజులుగానూ, కచార్‌జిల్లాలోని దుమబారీ ప్రాంతంలో నేటికి నాలుగు రోజులుగానూ పాకిస్తానీలు కాల్పులు జరుపుతున్నారు.

పాకిస్తానీ కాల్పులమూలంగా కచార్ జిల్లాలోని కార్ఖానా పుట్టీ తేయాకుతోటవద్ద ఇంతవరకూ ఇద్దరు కార్మికులు, ఒక సరిహద్దు రక్షకుడు గాయపడ్డారని అస్సాం ప్రభుత్వ ప్రతినిధిఒకరు చెప్పారు.

లోథచెర్రా ప్రాంతంలో సమష్టిగా అంగీకరించిన సరిహద్దుకు అరమైలు ఈవల భారత భూభాగంలో పాకిస్తానీ సాయుధదళాలు ఇంకా తిష్టవేసుకుని కూర్చున్నాయని కూడా ఆయన తెల్పారు.

ఈ రెండు రంగాలలోనూ కాల్పులు విరమించి, చర్చలద్వారా సమస్యను పరిష్కరించుకునేందుకు బ్రిగేడియర్ స్థాయిలో సమావేశం జరగాలని అస్సాం ప్రభుత్వం సూచించింది.

ఇందుకు ప్రతిగా పాకిస్తానీ అధికారులు టమాబిల్‌వద్ద (ఖాసీ-జైంతియా కొండలలో చిట్టచివర భారతీయ సస్త్రీకేంద్రం) సెక్టర్ కమాండర్ స్థాయిలో సమావేశం జరగాలని సూచించారు. అస్సాం ప్రభుత్వం ఈ సూచనను తిరస్కరించింది.

ప్యాసింజరుతో గూడ్సు ఢీ: ఒకరిమృతి

8 మందికి గాయాలు

మద్రాసు, డిసెంబరు 14: విల్లుపురం—కాట్పాడి సెక్షన్‌లో వేం నందల్—టండరాయ్ స్టేషన్ల మధ్య ఈ తెల్లవారుజామున 4-45 గంటలకు ఒక గూడ్సురైలులోకొంత భాగం ఒక ప్యాసింజరు బండీతో ఢీకొన్నందువల్ల ఒక ప్రయాణికుడు మరణించాడు; ఎనిమిదిమంది గాయపడ్డారు.

ఈ ప్రమాదం మూలంగా సరాసరి రాకపోకలకు అంతరాయం కలిగింది. మధ్యాహ్నానికి ఇబ్బంది తొలగిపోవచ్చునని ఆశిస్తున్నారు.

విల్లుపురం అసిస్టెంట్ మెడికల్ ఆఫీసరు, తిరువణ్ణామలై రైల్వే అసిస్టెంట్ సర్జన్ ప్రమాదం సంభవించినచోటకు బయలుదేరి వెళ్ళారు.

గ్రామీణ నీటి సరఫరా పథకాలు

అదనంగా రు 67 లక్షలు ఏర్పాటు

హైదరాబాద్, డిసెంబరు 13 : ఈ సంవత్సరము సెప్టెంబరు ఆఖరు వరకు గ్రామీణ నీటిసరఫరా పథకాలకు రు. 74,13,500 లు విడుదల చేసినట్లు ఇదిగాక, ఈ సంవత్సరం మరో రు. 67 లక్షలు లభింపజేయనున్నట్లు ప్రణాళికలు, పంచాయతీ రాజ్య మంత్రి డా. చెన్నారెడ్డి నేడు శాసనసభలో చెప్పారు. ఈ రు. 74.13 లక్షం మొత్తమును రాష్ట్రంలో 20 జిల్లాలకు కేటాయించబడినట్లు ఒక ప్రశ్నకు ఇచ్చిన లిఖిత సమాధానములో తెలియజేశారు.

సైనికులకు సహకార గృహవసతులు

రక్షణశాఖ పథకం

న్యూఢిల్లీ, డిసెం 13: భారత త్రివిధ సైన్యాల్లో పనిచేస్తున్న వారికి, మాజీ సైనికులకు సహకార పద్ధతులలో గృహవసతులను కల్పించే పథకాన్ని రక్షణశాఖవారు ప్రారంభం చేశారు.

దాదాపు 60 కేంద్రాలలో 'ఇట్టిగృహవసతులను కల్పించాలని ఈ శాఖవారు అనుకుంటున్నారు. ఇందులో ప్రస్తుతం 17 కేంద్రాలలో ఈగృహనిర్మాణాలకు అవసరమైన స్థలాలను సేకరిస్తున్నారు.

ఈ స్థలాలను సైన్యాలలో ఇప్పుడు పనిచేస్తున్న వారికేకాక, మాజీ సైనికులకు, కీర్తిశేషులైన మాజీ సైనికుల భార్యలకుగూడా కేటాయిస్తారు. ఈ గృహాలను లభించేశాల పద్ధతిలో 100-200 ఎకరాల వైశాల్యంగల ప్రాంతంలో స్వయంసమృద్ధమైన విధంగా నిర్మిస్తారు.

రక్షణశ్రీగృహాలను నిర్మాణ పథకాలలో కొన్నికొన్ని స్థలాలను సైనికులకు, మాజీ సైనికులకు కేటాయించమనిసిందిగా కోరుతూ రక్షణమంత్రి శ్రీ చవాన్ ... రాష్ట్రీయుల ముఖ్యమంత్రులకు వ్రాశారు.

ఆస్తి, అప్పుల పంపిణీ ఒప్పందాలు

పరిషత్‌లో ముఖ్యమంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 13 : ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు శాసనపరిషత్‌లో శ్రీ ఎస్. రామకృష్ణయ్య ప్రశ్నకు సమాధానము ఇస్తూ, ఆంధ్రరాష్ట్రము ఏర్పడిన తరువాత నూతన మద్రాస్ రాష్ట్ర ఆస్తి అప్పులు గూర్చి మద్రాస్, ఆంధ్ర రాష్ట్రములు మధ్య అన్ని అంశాలపై ఒప్పందము కుదిరిందనీ, ఆ ఒప్పందాలు అమలు జరుగుతున్నాయనీ చెప్పారు.

కొన్ని వద్దులు మినహా ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మైసూరుల మధ్య పూర్వపు హైదరాబాదు రాష్ట్ర ఆస్తి అప్పుల పంపిణీ పూర్తి అయిందని ముఖ్యమంత్రి అన్నారు.

"తుంగభద్ర ప్రాజెక్టు ... హైదరాబాద్ ... [illegible] ... ఆస్తి అప్పులకు సంబంధించిన సిరంటి 9 అంశాలు భారత ప్రభుత్వమునకు నివేదించబడ్డాయి. 21 అంశాలవిషయమై మహారాష్ట్ర, మైసూరు ప్రభుత్వాలతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నాయి. తేలకుండా ఉన్న సమస్యలను పరిష్కరించుకోవటానికి ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మైసూరు ... అంతరరాష్ట్ర సమావేశములు ఏర్పాట్లు జరుగుతున్నాయి'' అని ముఖ్యమంత్రి చెప్పారు.

ఆంధ్రచే 2 వికెట్లకు 114 పరుగులు

కేరళతో పోటీ

కొల్లెక్కరి, డిసెంబరు 14 : నేడిక్కడ ప్రారంభమైన ఆంధ్ర కేరళ రంజీట్రోఫీ దక్షిణమండలం క్రికెట్‌పోటీలో ఆంధ్ర లంచ్ వేళకు 2 వికెట్లకు 114 పరుగులు గావించింది.

రామప్రసాద్ (66) ఎమ్. శ్యామ్ (27) బ్యాట్‌చేస్తున్నారు.

హోంగార్డులుగా చేరిన ప్రభుత్వోద్యోగులు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 12: హోంగార్డులలో చేరి ఏటేటా ఒక ప్రత్యేకప్రాంతంలో ... శిక్షణ పొందుతున్న ప్రభుత్వోద్యోగులకు సాధారణంగా శిక్షణ ... [illegible] ... ఆంధ్రప్రదేశ్ ... శాఖాధిపతులకు ఆదేశాలు జారీచేసింది.

శాసనసభలో దోమల బాధ

బెంగుళూర్ డిశంబర్ 13: సభలో దోమలబాధ మిక్కుటంగా వున్నదని మైసూరు శాసనసభలో సభ్యులు నేడు ఫిర్యాదుచేశారు.

ప్రతిరోజు సభ సమావేశం కావటానికి మూడు గంటలుముందు డి. డి. టి. చల్లించవలసినదిగా తాను ఆదేశించి వున్నట్లు సభాపతి శ్రీ వైకుంఠ బలిగ చెప్పారు. దాని ఫలితం ఏ విధంగా వుండేదీ చూద్దామన్నారు.

తుంగభద్ర ఆయకట్టు

2 లక్షల ఎకరాలు సాగు

గుల్బర్గా (మైసూర్ రాష్ట్రం), డిసెంబర్ 14:

ఈ సంవత్సరం సెప్టెంబర్ ఆరంభం వరకు తుంగభద్ర ప్రాజెక్టు ఆయకట్టు ప్రాంతం తాలూకు రెండు లక్షల ఎకరాలపైగా సాగుక్రిందికి తీసుకొనిరావటంలో తుంగభద్ర ప్రాజెక్టు పాలకమండలి సఫలమైంది. ఆ ప్రాంతంలోని రైతులు ఎంతో ప్రోత్సాహకరంగా కృషిచేసి చిన్ననీటి పారుదల ప్రక్రియలను వినియోగించటంవల్లనే ముఖ్యంగా యీ పని సాధ్యమైంది. వీరు సుమారు నాలుగువేల ఎకరాలలో ప్రత్తి, వరి, మిరపకాయలు, మొదలైన పంటలు పండించారు. పంటగూడా బాగా పండింది.

ఎడమగట్టు పెద్ద కాలువకింద దాదాపు ఆరు లక్షల ఎకరాలు ఆయకట్టుగల తుంగభద్ర ప్రాజెక్టు, నిర్మాణం పూర్తి అయినప్పుడు, సుమారు మూడులక్షల ఎకరాలు యీ సంవత్సరం సాగు క్రిందికి రాగలదని ఆశిస్తున్నారు. మొత్తం 127 మైళ్ళ నిడివిగల యీ పెద్దకాలువలో సుమారు 80 మైళ్ళవరకు అప్పుడే నీరు వదలిపెట్టటం జరిగింది.

సిద్ధంగావున్న వేలకొలది ఎకరాలను సాగు కిందికి తీసుకొని రావటానికి నీలుగా రైతుల సహకారక్షేత్రాలు ఏర్పాటు చేయటం, వ్యవసాయాన్ని యాంత్రికం చేయటం, మొదలైన చర్యలు తీసుకోవలసి వుంటుందని గుల్బర్గా డివిజనల్ కమీషనర్ శ్రీ ఎం. ఎస్. స్వామినాథన్ చెప్పారు.

ఎలీనార్ రూజ్వెల్టు తపాలా బిళ్ళలు

జాన్సన్‌కు బహూకరణ

వాషింగ్టన్, డిసెంబరు 11 : స్వర్గీయ ఎలీనార్ రూజ్వెల్టు మానవస్వత్వాల రంగంలో జరిపిన కృషిని అభినందించే నిమిత్తం భారత ప్రభుత్వం విడుదలచేసిన తపాలాబిళ్ల తాలూకు అయిదు షీట్లను అమెరికాలోని భారత రాయబారి బి. కె. నెహ్రూ మంగళవారం నాడు ప్రెసిడెంట్ జాన్సన్‌కు బహూకరించారు.

అమెరికాలో జరిగే మానవ స్వత్వాల దినోత్సవ కార్యక్రమంలో ఈ పోస్టు బిళ్లల బహూకరణ ఒక భాగం. ఈ ఉత్సవాన్ని ఘనంగా జరుపవలసిందిగా శ్రీ జాన్సన్ ఒక ప్రకటనలో అమెరికన్లకు విజ్ఞప్తి చేశారు.

కొరియా, ఘానా రాయబారులు కూడా ఎలీనార్ రూజ్వెల్టు స్మారక తపాలా బిళ్ళలను ప్రెసిడెంట్ జాన్సన్‌కు సమర్పించారు. అమెరికా మాజీ ప్రెసిడెంట్ స్వర్గీయ ఫ్రాంక్లిన్ డిలానో రూజ్వెల్టు సతి అగు స్వర్గీయ ఎలీనార్ రూజ్వెల్టు మానవ స్వత్వాల రక్షణకు సమితిలోనూ, అమెరికాలోనూ, కొనసాగించిన గొప్ప కృషిని హర్షిస్తూ, అమెరికా ప్రభుత్వం ఈ సంవత్సరం ఒక తపాలా బిళ్లను విడుదల చేసింది.

భారత దేశం విడుదల చేసిన తపాలా బిళ్లపై శ్రీమతి రూజ్వెల్టు బొమ్మ ఉన్నది. ఆ బొమ్మ క్రింద ఇట్లా వ్రాయబడింది : "ఎలీనార్ రూజ్వెల్టు : మానవ స్వత్వాల ప్రకటన పదిహేనవ వార్షికోత్సవం 10, డిసెంబరు 1963.''

గ్రామాభ్యుదయంలో యువకుల ఉత్సాహం

అమెరికా రాయబారి బౌల్స్ హితవు

న్యూఢిల్లీ, డిసెంబర్ 13 :

"చాలా తరచుగా ఆర్థికశాస్త్రవేత్తలు, టెక్నీషియనులు అలక్ష్యం చేసే మురికిగ్రామాలలో జరిగే పనులమీదనే చాలావరకు ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాల ఆర్థిక రాజకీయ చరిత్రల రూపురేఖలు ఆధారపడుతాయి'' అని అమెరికా రాయబారి చెస్టర్ బౌల్స్ మొన్న సాయంకాలం ఢిల్లీ ఆర్థిక కళాశాలలో ఉపన్యసిస్తూ చెప్పారు. ఆయన ఢిల్లీ విశ్వవిద్యాలయంలో చేయవలసిన నాలుగు ఉపన్యాసాలలో ఇది రెండవది.

నేటి ఉపన్యాసానికి శీర్షిక : "గ్రామాభ్యుదయానికి శక్తులు.'' నిన్న రాయబారి బౌల్స్ "జాతీయ నిర్మాణానికి అయిదు ముఖ్యావసరాలు''. అనే విషయం మీద ఉపన్యసించారు.

గత సంగతులు గురించి చెబుతూ ఆసియా ఆఫ్రికాలలో వేలకొలది సంవత్సరాల పూర్వమే వ్యవసాయదారుని ప్రాధాన్యాన్ని గ్రహించినప్పటికీ రాజులు, విదేశ పరిపాలకులు వారిని ఏ విధంగా అలక్ష్యం చేశారో ఆయన పేర్కొన్నారు. ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరం నూతన నాయకులు ప్రధానంగా పరిశ్రమల అభివృద్ధి గురించి శ్రద్ధ వహించారనీ, పాశ్చాత్య దేశాల అభివృద్ధికి అదే చక్కని ఉదాహరణగా భావించారనీ రాయబారి బౌల్స్ చెప్పారు.

"వర్ధమాన దేశాల ప్రజలలో నూటికి 80 వంతుల మంది గ్రామాలలో నివసిస్తున్నారు. గ్రామాలలో ఆర్థికాభివృద్ధి జరుగుతున్నట్టు గ్రామీణులకు స్పష్టంగా నిదర్శనాలు కనిపిస్తే తప్ప వారు ప్రభుత్వంతో తాదాత్మ్యం పొందజాలరనే సంగతిని ఇటీవలి సంవత్సరాలలో మాత్రమే రాజకీయ నాయకులు గ్రహించ నారంభించారు.'' అన్నారు శ్రీ బౌల్స్.

ఆయన "అనేక దేశాలలో ఉన్న పరిశ్రమల్లో వ్యవసాయం ఒక్కటే'' అని నొక్కి వక్కాణించారు. "జాతీయాదాయం సమంజసమైన రేటు ప్రకారం వృద్ధి అవుతూండాలంటే వ్యవసాయాన్ని పూర్తిగా అభివృద్ధి చేయాలి. దూరదృష్టి గల వారు పారిశ్రామికాభివృద్ధికి మొదట ప్రధానంగా జరగవలసింది గ్రామాభ్యుదయమని గ్రహిస్తారు.''

గ్రామాభివృద్ధి శీఘ్రగతిని జరిగించడమనేది మహా కష్ట సాధ్యమైన కార్యమని శ్రీ బౌల్స్ అంగీకరించి, ఖచ్చితంగా జరపవలసినవీ, జరప వీలైనవీ అయిన కొన్ని నిర్దిష్ట చర్యలను ఉదాహరించారు. "ఎలాగంటే, గ్రామీణులకు సునిశిత జ్ఞానం గలవారు బోధచేసి, గ్రామ వికాస కార్యక్రమాన్ని అమలు జరిపి, సత్ఫలితాలను గ్రామస్థుల కళ్లకు చూపించినట్లయితే కర్షకుల శక్తి సామర్థ్యాలు ఇనుమడిస్తాయి. రైతులు ఫలప్రదంగా బాధ్యతాయుత ప్రభుత్వ కార్యకలాపాలలో పాల్గొనేటట్టు చేస్తే వారి అంతస్సు క్రమంగా పెరుగుతుంది.

గ్రామాభ్యుదయానికి ఇతరులు చేస్తున్న కృషి గురించి పేర్కొని, చైనాలో కమ్యూనిస్టులు విఫలమయారనీ, రష్యాలో రైతులు వెనకబడి ఉన్నారనీ చెప్పి ఇలా అన్నారు : "నగరాలలోని కార్మికుల యెడల ప్రధాన శ్రద్ధ వహించాలని మార్క్సు చెప్పడం వలన కమ్యూనిస్టులు అలా చేశారు. కర్షకుడు కూడా తక్కువ స్థితిలో ఉన్న కార్మికుడేనని మార్క్సు భావించాడు.''

"సోవియట్ యూనియనులోనూ, కమ్యూనిస్టు చైనాలోనూ వ్యవసాయం వేర్వేరు మార్గాలలో విఫలమైనప్పటికీ, వాటికి మూల కారణాలు ఒకటే. ఆర్థికాభివృద్ధి, సాంఘికాభివృద్ధి ఒకేకాలంలో జరగాలనే సంగతిని ఆ రెండు దేశాలు అలక్ష్యం చేశాయి. ప్రజలకు ఉత్సాహం కలిగించడానికి బదులు అనికొల్లలుగా ఉన్న కంట్రోళ్ళ మీద ఆధారపడ్డాయి. తత్ఫలితంగా రైతుల శక్త్యుత్సాహాలు చచ్చిపోయాయి. ఎంత కష్టపడి పనిచేసినా వారి పరిస్థితి నిజంగా బాగుపడే ఆశ కనిపించలేదు.''

పిమ్మట శ్రీ బౌల్స్ వ్యవసాయంలో అమెరికా విజయ కారణాలను వివరించారు. రైతుకు అమెరికా ప్రభుత్వం ఏ విధంగా సహాయ పడుతున్నదో చెప్పారు. ఈ విషయంలో ప్రభుత్వం వహించవలసిన పాత్రను నిర్దేశిస్తూ 1862 లో అమెరికా శాసనం చేసిందనీ, దాని ప్రకారం సేద్యం చేసుకొనే రైతు లందరికీ ఉచితంగా భూమి లిచ్చారనీ, వ్యవసాయంలో పరిశోధనలు చేసే కళాశాలలు వెలసినవనీ, వ్యవసాయ ప్రచారకులు బయలుదేరారనీ, వ్యవసాయ శాస్త్రాలలో శిక్షణ ఇవ్వనారంభించారనీ శ్రీ బౌల్స్ చెప్పారు. ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరం పంటల అభివృద్ధికి ప్రభుత్వం ధాన్యాల ధరలు నిలబెట్టి, పంటల భీమా పథకం అమలు జరిపిన దన్నారు.

అన్నిటికంటే ముఖ్యమైన విషయమేమిటంటే, అమెరికన్ కర్షకులలో అత్యధికులు తమకు సొంత భూము లున్నాయనే సంతోషంతో పని చేస్తారు అన్నారు శ్రీ బౌల్స్.

"ఆసియాలోకెల్లా వ్యవసాయార్థిక రంగంలో జపాను మొట్టమొదట సంప్రదాయాలను విడనాడి, ఆధునిక ఆర్థిక అభివృద్ధికై రైతులకు అత్యంత ప్రోత్సాహం కలిగించింది,'' అని శ్రీ బౌల్స్ చెప్పి, జపాను భూ సంస్కరణలను వివరించారు. "ఈ బహుముఖ అభివృద్ధి కృషి ఫలితంగా సామాన్య జపాన్ వ్యవసాయ క్షేత్రంలో ఎకరా ఒకటికి బియ్యం గోధుమలు చాలా హెచ్చుగా పండుతున్నాయి. వాటిని అత్యధికంగా పండిస్తున్న దేశాలలో అదొకటి,'' అన్నారాయన. జపాను కర్షకులకు కలుగుతున్న రాజకీయ, ఆర్థిక, సాంఘిక ప్రయోజనాలను విపులీకరించారు.

జపాను గ్రామాభ్యుదయ కృషి ఫలితంగా జరిగిన ఒక ఉప ప్రయోజన మేమిటంటే గ్రామాలలో అనేక చిన్న చిన్న లాభసాటి పరిశ్రమలు బయలు దేరిన వన్నారాయన.

శ్రీ బౌల్స్ ఇంకా ఇలా చెప్పారు : "నాకు ప్రగాఢ విశ్వాసం ఉన్న సూత్రాన్ని వివరిస్తూ ఈ ఉపన్యాసం ప్రారంభించాను. అది : ప్రజల శక్త్యుత్సాహాలను విశృంఖలం చేసినప్పుడే గ్రామాభ్యుదయకృషి విజయవంత మౌతుంది.

"ఇండియా తన గ్రామీణ సమస్యలను పరిష్కరించుకోడానికి అప్పుడే తగినంత హెచ్చుగా నాంది ప్రస్తావన జరిగింది. పంచాయతీ రాజ్యాలను చక్కగా సంఘటితపరచి, బలపరచినట్లయితే గ్రామాభ్యుదయం విలక్షణంగా జరుగుతుంది. పంచాయతీ రాజ్యాల ముఖ్య లక్ష్యాలలో ఆరోగ్యం, విద్య, రోడ్లు, కమ్యూనికేషన్ల సౌకర్యాలు వృద్ధి చేయాలనేవి కూడా ఉన్నాయి.

పంటల అభివృద్ధిని ముఖ్యంగా దృష్టిలో పెట్టుకోవాలి. రైతులు పంటల అభివృద్ధి అతి ప్రధానమైనదని భావిస్తారు గాని, అన్ని రంగాలు సమంగా అభివృద్ధి కావాలని నా అభిమతం. రైతులకు సొంతభూమి ఉండడం కూడా చాలా ముఖ్యం. ప్రభుత్వం ఈ లక్ష్య సాధనకు ఇంకా తీవ్రంగా ప్రయత్నించాలి.''

ఉపన్యాసం ముగిస్తూ శ్రీ బౌల్స్ ఇలా అన్నారు : "రైతులకు అప్పులు పుట్టడానికి ఇంకా ఉత్తమ పరిస్థితులు కల్పించాలి; గ్రామాలలో కూడా పరిశ్రమలు నెలకొల్పాలి. రైతులకు సరకులు ఇంకా హెచ్చుగా లభించేటట్టు మార్కెటింగు సౌకర్యాలు కలిగించాలి. గ్రామీణులకు లఘుపరిశ్రమలను నెలకొల్పుకొనే సామర్థ్యాలు కలిగించాలి.''

టెలివిజన్ వాడకం

సత్యనారాయణ సిన్హా హెచ్చరిక

న్యూఢిల్లీ, డిశంబర్ 14: టెలివిజన్ వాడకం విషయంలో భారతదేశం తొందరపడరాదని, తొందరపాటులో ప్రమాదం వున్నదని ఆయన కేంద్ర సమాచారమంత్రి శ్రీ సత్యనారాయణ్ సిన్హా నేడు ఇచ్చట ఏ. ఐ. ఆర్ స్టేషన్ డైరెక్టర్ల సమావేశంలో హెచ్చరించారు.

ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు తగిన ఆర్థికస్తోమతు వుండాలని, అటువంటి స్తోమతు లేకుండా ఇందుకు పూనుకున్న దేశాలు కొన్ని భారతప్రభుత్వం ఈ విధానాన్ని హర్షిస్తున్నాయని గూడా ఆయన ఈ సందర్భంలో తెలియజేశారు.

భక్తి గీతాలకు సంబంధించిన రేడియో కార్యక్రమాలను శ్రీ సిన్హా మెచ్చుకున్నారు.

ఇళ్లదగ్గర ఇంటర్వ్యూలు శాఖాధిపతులకు ప్రభుత్వం ఆదేశం

హైదరాబాద్, డిసెంబరు 12: ఇళ్లదగ్గర శాసనసభ్యులను, పనిమీద వచ్చేవారిని కలుసుకోవడము ప్రభుత్వ ఉద్యోగులకు వాంఛనీయంగాదని ముఖ్యమంత్రి శ్రీ నీలంసంజీవరెడ్డి నేడు ప్రశ్నోత్తరాల సమయంలో శాసనసభలో చెప్పారు.

ప్రభుత్వముతో పనిమీద వచ్చేవారిని ఇళ్ల దగ్గర కలుసుకోకూడదంటూ సచివాలయం ఉద్యోగులకు శాఖాధిపతులకు పుత్తర్వులు ఇచ్చినట్లు ముఖ్యమంత్రి శ్రీ సి. రాజగోపాల నాయుడుకు సమాధానము ఇచ్చారు. ఈ నియమము శాసనసభ్యులకు, పార్లమెంటు సభ్యులకుకూడా వర్తిస్తాయన్నారు.

దురాచారములను అరికట్టుటకు ఈ నిషేధము ఏర్పాటు చేయబడిందని కమిషన్ ఏజంట్లను, వ్యాపారస్తులకు ఇళ్లదగ్గర కలుసుకోవడము వాంఛనీయంగాదని ముఖ్యమంత్రి అన్నారు.



చెరుకు ఉత్పత్తిదార్లకు చెల్లింపులు

అంచనాలసంఘం సిఫార్సు

హైదరాబాద్, డిసెంబరు 12: చెరుకు ఉత్పత్తిదార్లు సరఫరాచేసే చెరుకుకు ప్రతిఫలమును వెంటనే చెల్లించాలని ఫ్యాక్టరీ యాజమాన్యములకు ఉత్తర్వులు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ శాసనసభ అంచనాలసంఘం సిఫార్సుచేశారు. ఈ చెల్లింపులు చెరుకు సరఫరాచేసిన వారంరోజులలోనా జరిగితే మంచిదనికూడా సూచించారు.

సహకార చక్కెర ఫ్యాక్టరీలకు సంబంధించిన అంచనాలసంఘంవారి నివేదికను, అధ్యక్షుడు శ్రీ తానేటి వీరరాఘవులు నేడు శాసనసభకు సమర్పించారు.

సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అధ్యక్షస్థానములో వున్నారు.

అంచనాలసంఘం మొత్తంమీద 27 సిఫార్సులు చేశారు. అందులో ముఖ్యమైనవి కొన్ని ఇలా వున్నాయి:

“సహకార చక్కెర ఫ్యాక్టరీలకు ఐ.ఏ.ఎస్. ఉద్యోగులను జనరల్ మేనేజర్లుగా నియమించాలి. పెట్టుబడి దామాషాలో డైరెక్టర్ల బోర్డుకు ప్రభుత్వ ప్రతినిధులు వుండాలి; వాటాధనమును పూర్తిగా వసూలుచేసేవరకు రైతులకు ఇవ్వకూడదు. సహకార చక్కెర ఫ్యాక్టరీల భవనాలకు ఒక నమూనాను నిర్ణయించాలి. ఫ్యాక్టరీ జోన్‌లను పునర్నిర్ణయించాలి; ఫ్యాక్టరీలకు తగినంత చెరుకు సరఫరా అయ్యేట్లు చూడాలి. చెరుకుపిప్పిలో అట్టపేపర్ ఫ్యాక్టరీల ఏర్పాటును ప్రోత్సహించాలి; కనీసము ఉత్పత్తి ప్రారంభమైన రెండవ సంవత్సరమునుండి వేతనమండలి సిఫార్సులు అమలు జరిగేట్లు చూడాలి. సహకార చక్కెర ఫ్యాక్టరీల ఫెడరేషన్ స్థాపనకు పూనుకొని ఏర్పాటు చేసేట్లు చూడాలి.”

విశాఖ జిల్లాలో వరద దెబ్బ

రెవిన్యూమంత్రి వివరణ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 13: విశాఖపట్నం జిల్లాలో యెలమంచిలి, అనకాపల్లి, చోడవరం, శృంగవరపు కోట, నర్సీపట్నం, భీమునిపట్నం తాలూకాలు ఇటీవలవచ్చిన వరదలవల్ల దెబ్బ తిన్నాయని, అందుమూలంగా 31988 ఎకరాల భూమి దెబ్బతిన్నదని రెవిన్యూమంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి తెలియజేశారు.

వరద బాధితులకు ప్రభుత్వం చేసిన సహాయాన్నిగురించికూడా ఆయన వివరించారు.

రెమిషను, ఇవ్వడం, శిస్తు వసూళ్ళు ఆపడం, అప్పులు మంజూరు చేయడం, రోడ్లు, చెరువులు బాగుచేయడం మొదలైన అంశాలను గురించి కలెక్టర్లు ప్రతిపాదనలు పంపారని, వరద నివారణకు శాశ్వతకృషినిగూర్చి గూడా ప్రతిపాదనలు వున్నాయని, వీటిని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని, సాధ్యమైనంత త్వరలో తగు ఉత్తర్వులు వెలువడం జరుగుతుందనిగూడా ఆయన చెప్పారు.



శ్రీమతి ఇందిరాగాంధి, ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఈనెల 6-వ తేదీన నాగార్జునసాగర్ సందర్శించిన సందర్భంలో ఆంధ్ర సిస్టర్స్ (కుమారి మారుతి, విజయ, మీనాక్షి) నృత్యప్రదర్శన ఇచ్చారు.

అధికోత్పత్తిసాధనకు శాయశక్తులా కృషి

కేంద్ర వ్యవసాయమంత్రి హామీ

న్యూఢిల్లీ, డిసెంబరు 13: వ్యవసాయోత్పత్తిని అధికంచెయ్యడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాయశక్తులా పాటుపడుతున్నాయని కేంద్రవ్యవసాయశాఖ సహాయమంత్రి డా. రామ్ సుభాగ్‌సింగ్ ఈ వేళ లోక్‌సభకు హామీ ఇచ్చారు.

వ్యవసాయరంగంలో వైఫల్యం కలుగడానికి కారణాలు ఏమిటో తెలుసుకునే నిమిత్తం పార్లమెంటు సభ్యులు, వ్యవసాయనిపుణులు, అభ్యుదయరైతులు కల ఒక సంఘాన్ని నియమించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఒక ప్రైవేట్ సభ్యుడు ప్రతిపాదించిన తీర్మానంపై జరిగిన చర్చకు సమాధానంగా మంత్రి హామీ ఇచ్చారు.

గతకొన్ని సంవత్సరాలలో ఈ సమస్యను చాలా సంఘాలు సమగ్రంగా పరిశీలించాయని, వ్యవసాయోత్పత్తిని అభివృద్ధిపరచడానికి ఆమోదించబడిన పథకాలను సక్రమంగా అమలుపరచటంలో అన్నదేశంలో ఈనాటి సమస్య గాని, వైఫల్యం గాని కారణాలు కనపడుతుంటాయని డా. సింగ్ వివరించారు.

మంత్రి హామీఇచ్చినమీదట శ్రీ పి. వెంకటసుబ్బయ్య (కాంగ్రెసు—ఆంధ్ర) తమ తీర్మానాన్ని ఉపసంహరించుకున్నారు. అయితే కేంద్ర, రాష్ట్రస్థాయిలలో వ్యవసాయశాఖలను పునర్వ్యవస్థీకరించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

మంత్రి తమ ప్రత్యుత్తరంలో ఇంకా ఇలా అన్నారు. “వ్యవసాయరంగంలో జరిగిన పరిశోధన ఫలితాలను రైతులకు అందజేసేందుకు భారత వ్యవసాయ పరిశోధనామండలి, తదితర సంస్థలు ప్రయత్నిస్తున్నాయి. పెట్టుబడి పెట్టగల స్తోమతు రైతులకు లేకపోవటం, చిన్నచిన్న కమతాలు అధికోత్పత్తి సాధనకు అడ్డుతగులుతున్నాయి. రాష్ట్రంలోని వివిధ స్థాయిలలో వ్యవసాయోత్పత్తి పథకాలతో అభ్యుదయ రైతులకు సంబంధం కల్పించవలసిందిగా రాష్ట్రప్రభుత్వాలకు కేంద్రం ఇదివరకే సలహా ఇచ్చింది. ఉన్నతాధికారులతో వ్యవసాయోత్పత్తి మండలిని ఏర్పాటు చెయ్యాలంటూ ఫాయిదు అభివృద్ధి మండలి చేసిన నిర్ణయం అధికోత్పత్తి లక్ష్యసాధనకు ఒక ముఖ్యమైన చర్య.”

శాసనసభ్యుల పరస్పరారోపణ

సభాపతిచే రెండు విరామ తీర్మానాల నిరాకరణ

హైదరాబాద్, డిసెంబరు 13: శ్రీ సుల్తాన్ సలాహుద్దీన్ ఒవైసీ (మజ్లిస్) శ్రీ యం. యం. హాషీం (కాంగ్రెసు) ఒకరి నొకరు నిందించినట్లు, శాసనసభలోని ఉపన్యాసాలకు బెదిరించినట్లు నోటీసు ఇచ్చిన విరామ తీర్మానాలను ఆంధ్రప్రదేశ్ శాసన సభలో నేడు సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నిరాకరించారు.

అంతఃకలహము మాని, రాజధానిలోని ముస్లిముల ఉద్ధరణకు కృషి చేయవలసిందిగా సభ్యు లిద్దరికీ సభాపతి సలహా ఇచ్చారు. కుల, మత, విభేదాలను రెచ్చగొట్టవద్దని సభ్యులను కోరారు.

విక్రయం పన్నునుండి పుస్తకాలు మినహాయింపు

హైదరాబాద్, డిసెంబర్ 13: పుస్తకాల విక్రయము లన్నింటిని విక్రయం పన్నునుండి మినహాయించే విషయాన్ని ప్రభుత్వము పరిశీలిస్తున్నట్లు నేడు శాసనపరిషత్‌లో ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు.

అనుబంధ పద్దుల తాలూకు ధన స్వీకరణ బిల్లు తృతీయపఠనములో మాట్లాడుతూ ఆర్థికమంత్రి ఈ విషయాన్ని తెలియజేశారు. సభవారు బిల్లును ఆమోదించారు.

మద్రాసు రాష్ట్రంలో ధాన్య సేకరణ

26 వ తేదీన మిల్లు యజమానుల సమావేశం

మద్రాసు, డిసెంబర్ 13: 1964 సంవత్సరానికి సంబంధించిన ధాన్య సేకరణ విధానాన్నిగూర్చి చర్చించటానికి డిసెంబరు 26 వ తేదీన మిల్లు యజమానుల తాలూకు ప్రతినిధులు సమావేశం కావాలని మద్రాసు ప్రభుత్వం కోరింది.

నరసరి ఉత్పత్తిదార్లనుండి ధాన్యం సేకరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్న సూచనలు గోచరిస్తున్నాయి. అయితే ఇందులో నిర్బంధమేమీ ఉండదు. ఉత్పత్తిదార్ల వద్దనుండి ధాన్యాన్ని సేకరించి ప్రభుత్వానికి అప్పగించటానికి కొంతమంది మిల్లు యజమానులను ప్రభుత్వ ప్రతినిధులుగా ఉపయోగించే ప్రతిపాదనకూడా ఉన్నది.

చెక్‌పోస్టు ఎటువంటి ఇబ్బందులులేకుండా నెల్లూరుజిల్లా మీదుగా లారీలలో ఆహార ధాన్యాలు రవాణా కావటానికి అనుమతించవలసిందిగా రాష్ట్రప్రభుత్వం కేంద్రం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

నెల్లూరుబియ్యం ధర పెరుగుదల తాత్కాలికమేనని, జనవరిమధ్యలో కొత్తపంట రాగానే ధర యథాస్థాయికి దిగుతుందని ఆశిస్తున్నారు.

చిల్లరకొట్టు చిట్టెమ్మ నాటక ప్రదర్శన

గుంటూరు, డిసెంబర్ 14: శ్రీ నటరాజ నాట్యకళాసమితి ఆధ్వర్యాన ఇటీవల సభ్యులు 'చిల్లరకొట్టు చిట్టెమ్మ' నాటకం ప్రదర్శించారు. శ్రీ గుంటి గోపాలం అధ్యక్షత వహించారు. ప్రారంభంలో కే. శే. శ్రీ రాజారావుకు జోహారు లర్పించారు.

విషాహారం తిని 7 గురి పిల్లల మృతి

శివకాశిలో దుర్ఘటన

మధురై, డిసెంబరు 14: శివకాశీ పురపాలక ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన ఏడుగురు పిల్లలు నిన్న మధ్యాహ్నం మరణించారు. ఏదో విషమిశ్రితాహారం తిన్నట్లు అనుమానించబడుతోంది.

12 మంది పిల్లలు పాలుపోసి మధ్యాహ్నం భోజనంచేసిన తరువాత వారికి విరేచనాలు డోకులు ప్రారంభమయ్యాయని తెలుస్తోంది. వెంటనే వారిని ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చగా ఏడుగురు పిల్లలు మరణించారు.

నిన్న మధ్యాహ్నం వారికి వడ్డించిన భోజన పదార్థాలను రసాయనిక పరీక్షామిత్తం గిండీకి పంపారు.

ఈలోగా శివకాశీ పురపాలక సంఘాధికారులు పట్టణంలోనూ, పరిసర ప్రాంతాలలోనూ పాఠశాలలో మధ్యాహ్నం భోజనంపెట్టే ఏర్పాటును తాత్కాలికంగా రద్దుచేశారు.

త్రిచూర్‌లో ఇద్దరు పిల్లల మృతి

త్రిచూర్, డిసెంబర్ 14: ఈ సమీపంలో ఒల్లూరు గ్రామంలో విషం కలిసిన ఆహారం తిన్నందున నిన్న ఇద్దరు పిల్లలు చనిపోయారు; నలుగురు స్త్రీలు సహా 9 మందిని ఆస్పత్రిలో చేర్చారు. వారిలో ఒక పిల్ల పరిస్థితి ప్రమాదకరంగా ఉంది.

ఎండు కొబ్బరితో తయారు చేసిన వంటకం ఏదో తినగానే కుటుంబంలోని వారంతా విషాహారంతిన్న లక్షణాలు కన్పించాయి.

ఉత్తర సరిహద్దుల్లో చైనా సన్నాహాలు

రక్షణమంత్రి వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 12: ఉత్తర సరిహద్దుల్లో తన స్థావరాలను చైనా బలపరుచుకుంటున్నట్లు ఇటీవలి వార్తలవల్ల తెలియవస్తున్నదని, చైనా ఈ ప్రమాదాన్ని ఎదుర్కొడానికి భారత్ సంసిద్ధంగా వున్నదని రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు రక్షణ మంత్రిత్వశాఖ తాలూకు పార్లమెంటు సంప్రదింపుసంఘంలో మాట్లాడుతూ తెలియజేశారు.

ఈ సరిహద్దుల్లో చైనావారు తమ పరిస్థితిని బలపరుచుకోడానికి కొత్త రోడ్లు వేస్తున్నారని, విమానాశ్రయాలు నిర్మిస్తున్నారని, గిడ్డంగులు కడుతున్నారని, శాశ్వత నిర్మాణాలు కొనసాగిస్తున్నారని గూడా రక్షణమంత్రి ఈ సంఘంలో తెలియజేశారు.

అత్యవసరపరిస్థితి ఏర్పడినదగ్గరనుంచి చాలారకాల చిన్నరకం ఆయుధాలన్నీ దేశంలో ఉత్పత్తి చేయబడుతున్నాయని, కొత్తరకమైన ఉత్పత్తి మార్గాలను వెయ్యడంలో భారతీయులైన ఇంజనీర్లు, సాంకేతికులు చాలా గట్టిగా పనిచేశారనిగూడా ఆయన తెలియజేశారు.

వరిసాన లక్ష్యసంవత్సరం మొదటి [illegible] ఫ్యాక్టరీలలో ఉత్పత్తి 60 కోట్ల రూపాయల [illegible] దిగా వున్నట్లు గూడా రక్షణమంత్రి ఈ సంఘంలో వెల్లడి చేశారు.

గోవా ప్రత్యేక ప్రతిపత్తి ప్రస్తుతం మారదు

ప్రజలకిచ్చిన హామీని మన్నించి తీరాలని ప్రధాని స్పష్టీకరణ

జైపూర్, డిసెంబరు 14:

గోవాను పొరుగురాష్ట్రంలో దేనితోనైనా విలీనం చేయటం ప్రస్తుతం వాంఛనీయంకాదని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేడిక్కడ ప్రకటించారు. గోవా విలీనీకరణ యిప్పుడిప్పుడే జరుగరాదన్నారు.

ఎన్నికలలో వి పక్షానికి మెజారిటీ లభించి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసినా అది అంతముఖ్యమైన విషయంకాదని, అయితే ఆ ప్రదేశం కొంతకాలంపాటు, ప్రత్యేక ప్రతిపత్తి కలిగి వుండాలని ప్రజలకిచ్చిన హామీని మన్నించవలసివుంటుందని ఈ సాయంత్రం యిక్కడ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ ప్రధాని వివరించారు.

గోవా ఎన్నికఫలితం తనకు ఆశ్చర్యాన్ని బాధను కలిగించిందని ఆయన తెలిపారు. అయితే ఆ ఫలితాలను దేశంలోని ఏ ప్రాంతానికి అన్వయించే వీల్లేదన్నారు.

“మేము ఎంత తప్పించా అనుకున్నా ఒక్కడ ఎన్నికలు కుమత ప్రాతిపదికపైనే జరిగాయి. జనాభాలో 40 శాతం దాకావున్న రోమన్ కాథొలిక్కులు ఒకపక్షానికి ఓటు చేయగా హిందువులు అవతలిపక్షాన ఓటు చేశారు. ఈ ఉభయవర్గాలమధ్య సయోధ్యకు యత్నిస్తున్న కారణంగా కాంగ్రెస్ విఫలమై పోయింది.

“ఎన్నికఫలితాలు క్లిష్ట సమస్యలను తెచ్చిపెట్టినమాట నిజమే. కాని గోవా, కొంతకాలంపాటు ప్రత్యేకంగానే వుండాలని నేను భావిస్తున్నాను. ఈ సమస్యను పరిష్కరించటానికి మనము మరికొంత కాలంపాటు ఆగాలి. క్రమంగా నిర్దుష్టమైన ఏదో ఒక లంకం స్వయంగా పొడసూపుతుంది.” అని శ్రీ నెహ్రూ చెప్పారు.

“ఈ లోగా, విలీనీకరణను ప్రతిఘటిస్తూ దానినిగురించి భయపడుతున్నవారిని ఒప్పించి, శాంతపరచి వారిమనస్సులను త్రిప్పివేయాలి” అన్నారు.

గోవా విలీనీకరణ కోర్కెను ప్రస్తావించి, విమోచనకు ముందునుంచి అది వుండనేవున్నదని తరువాత గట్టిగా వత్తిడిచేయటం జరుగుతున్నదని ప్రధానమంత్రి తెలిపారు.

అయితే యీ సమస్యను పరిష్కరించే ముందు అక్కడిపరిస్థితులు సమస్థితికి రావటం అవసరమన్నారు. ఈ అంశాన్ని గురించిన భాగోగులను ప్రజలు జాగ్రత్తగా ఆలోచించి అప్పుడు ఒక నిర్ణయానికి రావలసివుంటుందని ఆయన సూచించారు.

తన స్వంతవ్యవహారాలలో, పూర్తి స్వేచ్ఛను అనుభవిస్తూ స్వంత శాసనసభను కలిగివుండేటట్లు, గోవాను కేంద్ర పాలిత ప్రాంతాన్ని చేయటం జరిగిందని శ్రీ నెహ్రూ వివరించారు. పాండిచ్చేరి, మణిపూర్‌లాంటి యితర కేంద్ర పాలిత ప్రాంతాల మాదిరికేంద్రంనుంచి ప్రత్యేక గ్రాంట్లు పొందటానికి గోవాకు అవకాశం వుందన్నారు.

For Lasting Remembera
CARAVAN
ADVERTISING GIFTS
PEN STANDS • PEN HOLDERS • PENS & BALL PENS
PRESENTATION SETS &
OTHER STATIONERY NOVELTIES



GIFTS TO SUIT ALL POCKETS
Free EMBOSSING OR SCREEN PRINTING ACCORDING TO YOUR REQUIREMENTS.
WANTED EXPERIENCED AGENTS ON COMMISSION BASIS.
MOTIRAM HARKRISHINLAL
223, CUTLERY BAZAR, BOMBAY-3.
PHONE: 323551.

అన్ని పెద్ద దుకాణాలలో లభించును:
నిర్మింపువారు: ఫేన్సీ కార్పొరేషన్ లిమిటెడ్, 16, అపోలో స్ట్రీట్, బొంబాయి-1.
టోకో వ్యాపారులు: ఎంబ్రాయిడరీ మార్ట్, ఎమ్. జె. మార్కెట్, బొంబాయి-2.

వర్జీనియా పొగాకు గిరాకీ తగ్గుదల

క్రిమిసంహారక మందుల వినియోగం ఫలితం

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, డిసెంబరు 12: ఇండియన్ టొబాకో అసోసియేషన్ (గుంటూరు) వారు గత రెండు రోజులుగ సమావేశమై విదేశములలోను మనదేశములో కూడ సిగరెట్ ఫ్యాక్టరీల వారును పొడుము రూపములో నున్న క్రిమి సంహారక మందులు వాడిన పొగాకును కొనుటకు నిరాకరించిన కారణలను విచారించి అందుకు తగు చర్యలు తీసుకొను విషయమై ఆలోచించారు. అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ వై. కె. ఎన్. ప్రకాశరావుగారు సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఈ సమస్య గత రెండు మూడు సంవత్సరములుగ పొగాకు ఉత్పత్తిదారులను, వ్యాపారస్తులను కంపర పరుస్తున్నదని అందువల్ల ఇటీవల తాము ఇంగ్లండు మొదలగు విదేశములు పర్యటన చేసినపుడు ఈ సమస్య విషయమై కూలంకషంగా అచ్చటి నిపుణులతో చర్చించుటయే కాక అచ్చటి లాబరేటరీలలో పొగాకునకు పరీక్ష లన్నియు చేయించమని నిజంగా ఈ పొగాకు వాడటం వలన ఆరోగ్యం చెడిపోగలదని తేలిందని అందువల్ల సిగరెట్టు ఫ్యాక్టరీలవారు ఈ పొగాకును కొనరని నిర్ధారణ అయిందన్నారు. అయితే కొన్ని మోతాదులు ద్రవరూపమైన క్రిమి సంహారక మందులను వాడవలసిన అవసరాన్ని కూడ తెలియజేశారు. పొడుము రూపములో మందు వాడినఆ మందు ఆకు మీద నిలిచి ఉండి ఆకును మాడ్చివేయునని, వానివలన ఇతర పొలాలకు కూడ వ్యాపించి అట్టి పొడుమువాడని పొగాకు కూడ వ్యాపించగలదని ఇది ప్రజల ఆరోగ్యానికి భంగకరమని తెలిపియున్నారు.

పలువురు సభ్యులు తమ అభిప్రాయములు తెల్పిన తరువాత సంఘం తరపున రైతులలో పెద్ద పెట్టున తీవ్రమైన ప్రచారం చేయాలని రైతులకు పొడుము కాకుండా ద్రవరూపమైన మందులనే మందుల కంపెనీ యజమానులు సరఫరా చేసేట్లు ప్రచారం చేయాలని నిశ్చయించారు.

దక్షిణాదిని ఉక్కు కర్మాగారం

వచ్చే ఫిబ్రవరిలో నిపుణుల నివేదిక

న్యూఢిల్లీ, డిసెంబరు 13: దక్షిణ భారతంలో ఉక్కు కర్మాగారం స్థాపనను గురించిన నిపుణుల నివేదిక వచ్చే ఫిబ్రవరిలో అందవచ్చని ఉక్కు, గనులు, భారీ ఇంజనీరింగు శాఖ ఉపమంత్రి శ్రీ పి. సి. సేథీ నేడు లోక్‌సభకు తెలియజేశారు.

ఆ నివేదిక అంది, దానిపై నిర్ణయాలు జరిగిన అనంతరమే ఆ కర్మాగారానికి సంబంధించిన ప్రారంభ కార్యకలాపాలు మొదలుపెట్టడానికి వీలు కల్గుతుందని గూడా ఆయన అన్నారు.

ఈ కర్మాగారం నిర్మాణానికి ఇంకా స్థల నిర్ణయం అంటూ జరగలేదని శ్రీ సుబ్రహ్మణ్యం తెలియజేశారు.

ముగ్గురితోనే గోవా మంత్రివర్గం

బొంబాయి, డిసెంబరు 13: మహారాష్ట్రవాది గోమంతక్ అధ్యక్షుడు శ్రీ దయానంద బండోద్కర్ [illegible] పార్టీ ఎం. పి. శ్రీ నాథ్ పాయ్, ప్రజాసోషలిస్టు పార్టీ [illegible] మధు దండవతే నేడు ఇక్కడ కలుసుకొని గోవాలో మంత్రివర్గ నిర్మాణం విషయం చర్చించారు.

బండోద్కర్‌తో సమావేశం అనంతరం నాథ్‌పాయ్ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, గోవా మంత్రివర్గం [illegible] రేపు సమావేశమవుతుంది.

విశాఖపట్నం-బైలదిల్లా ఉక్కు యంత్రాగారం

త్వరలో ప్రభుత్వానికి నివేదిక: కేంద్రమంత్రి సుబ్రహ్మణ్యం వెల్లడి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 14: విశాఖపట్నం-బైలదిల్లా ఉక్కు, నాగార్జునసాగర్ మధ్య రెండు ఉక్కుయంత్రాగారాలు నాలుగవ పంచవర్ష ప్రణాళికలో స్థాపించబడగలవని ఉక్కు, భారీ ఇంజనీరింగు, శాఖామంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు ప్రకటించారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆవరణలో ప్రభుత్వసంస్థలపై జరిగేగోష్ఠిని ప్రారంభించడానికి శ్రీ సుబ్రహ్మణ్యం ఈ ఉదయం వచ్చారు. [illegible] విశాఖపట్నం-బైలదిల్లా ఉక్కు [illegible] త్వరలో ప్రభుత్వానికి అందగలదని చెప్పారు. ఈరెండూ ఎక్కడ నెలకొల్పేదీ ఇంకా ఖచ్చితంగా నిర్ణయంకాలేదన్నారు. కొత్తగూడెం ఎరువుల కర్మాగారానికి సంప్రతింపులు సాగుతున్నవని వెల్లడించారు. ప్రాగా పరికరాల కర్మాగారం వ్యవహారాలను సరిదిద్ది సంస్థను సక్రమస్థితిలో వుంచేందుకు తగుచర్యలను గురించి ఆలోచిస్తున్నామన్నారు. షిప్‌యార్డు అభివృద్ధి చెందినందున హైదరాబాదులో ఒక కర్మాగారాన్ని నెలకొల్పి కొన్నిరకాల పరికరాలను తయారుచేసుకోవడానికి హిందూస్తాన్ యంత్రపరికరాల సంస్థకు అనుమతినిచ్చినట్లు తెలిపారు. 1965 ఆఖరు హిందూస్తాన్ కేబిల్ ఫ్యాక్టరీ [illegible] నిర్మాణం పని మొదలెట్టిన 18 నెలలలో ఉత్పత్తి ప్రారంభం కావచ్చునని చెప్పారు.

పనుచిగుళ్ల బాధలు, దంతక్షయం సఫల
సిద్ధంగా నిరోధించ బడినవి
ఫోర్‌హాన్స్ టూత్‌పేస్టు వల్లనే
అయాచితమైన యోగ్యతా పత్రములవల్ల ఋజువైనది*
* ఈ యోగ్యతా పత్రములను జ్యాఫ్రే మేన్నర్స్ అండ్ కం., లి. వారి ఏ ఆఫీసులోనైనా చూడవచ్చును.

సంపూర్ణ సమ్మేళనం కోసం
ఫోర్‌హాన్స్ ద్విపుణ చర్యగల టూత్ బ్రష్ వాడండి
• మీ పనుచిగుళ్లను మెల్లగా తోమే టూత్ బ్రష్ ఇది ఒక్కటే.
• మీ పళ్లను శుభ్రపరచును కూడా.
T. 32-TEL

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Acting Editor: P. SriRamulu. Phone: Madras 22244 & 21747. Hyderabad: 42703.